ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
5-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 156 పేజీలు: 12 వెల: 6.50


**బీహార్‌లో కుప్పకూలిన మరో వంతెన**

**ప్రధాని మోడీ రష్యా పర్యటన ఖరారు**

5లో

# ఎపిని ఆదుకోండి



గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిఎం చంద్రబాబు

## న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కోరిన సిఎం చంద్రబాబు

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించండి

## పోలవరం, అమరావతి నిర్మాణాలకు సహకరించండి

## కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, ఇంకా పలువురిని కలుసుకొన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** తీవ్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు.రాష్ట్ర రాజధాని పునర్ నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటికి పరిస్థితులకు అనుగుణంగా నిధులు కేటాయించడం ద్వారా సహకరించాలని అభ్యర్థించారు.ఈ నెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో తమ రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులు కేటాయించాలని కోరారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం చంద్రబాబు గురువారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.ఆయనను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించి, సత్కరించారు. జ్ఞాపికను అందించారు. రాష్ట్రానికి చెందిన వివిధ అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు.గత ప్రభుత్వం అయిదేళ్ల పాలన కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని వివరించారు. గత ప్రభుత్వ >>2



ముంబయిలో గురువారం సాయంత్రం జనసముద్రంగా మారిన అరేబియా సముద్ర తీరం

## ముంబయి తీరంలో జనసముద్రం

### టీమిండియాకు స్వాగతం పలకడానికి వెల్లువెత్తిన అభిమానులు

**ముంబయి,జులై 4:** టి20 ప్రపంచకప్‌ను సాధించి భారత్‌కు చేరుకున్న టీమిండియాకు ముంబయి వాసులు ఘనస్వాగతం పలికారు. ఒకపక్క అరేబియా సముద్ర తీరం, మరోపక్క జనసముద్రంగా మారింది. ఒక్క ఇంచ్ కూడా వాహనాలు ముందుకు కదలలేనంతగా జాంపాక్ట్ అయిపోయింది. బార్బొడోస్‌నుంచి ఎయిర్‌ఇండియా ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్న రోహిత్‌సేన అక్కడినుంచి ప్రధానినివాసానికివెళ్లి కప్పుతో ఆయన్ను కలిసింది. ప్రధానిమోడీ మొత్తం టీమ్ సభ్యులందరినీ పేరు >>2



గురువారం సాయంత్రం విక్టరీ ర్యాలీలో ఆనందోత్సాహాలతో కప్పును ప్రదర్శిస్తున్న కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ

## భళా! టి.20 టీమ్

### వాంఖడేలో రోహిత్ సేనకు ఘనసత్కారం

### రూ. 125 కోట్ల నజరానా అందించిన బిసిసిఐ చీఫ్ రోజర్ బిన్నీ

**ముంబయి, జులై 4:** ప్రపంచకప్ విజేతగా భారత్‌కు చేరుకున్న టీమిండియాకు అడుగడుగునా భారత్ అభిమానులు నీరాజనం పలికారు. విక్టరీ పేరేడ్‌గా నామకరణంచేసిన ఈపెరేడ్ ఆద్యంత ఇతర వాహనాలు కాదుకదా చిన్న సైకిలు కూడా దూరలేనంతగా క్రిక్కిరిసిన అభిమానులు ఈ యాత్రకు హాజరయి తమ అభిమాన క్రికెటర్లను చూడగలిగారు. అక్కడినుంచి వాంఖడే స్టేడియంకు చేరు >>2

# డ్రగ్స్ విక్రయదారులపై కొరడా

## మంత్రుల సబ్ కమిటీ తొలి సమావేశంలో తాజా పరిస్థితిపై సమీక్ష

## యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ నియమించడానికి నిర్ణయం

## త్వరలో ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్: రాష్ట్ర హోంమంత్రి అనిత

**విజయవాడ, జులై4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గంజాయి,మాదక ద్రవ్యాల రవాణా, విక్రయదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. యువతరంపై తీవ్ర విషప్రభావం చూపుతున్న మాదక ద్రవ్యాల నియంత్రణ విషయంలో తీవ్రస్థాయిలో స్పందించాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. రాష్ట్రంలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణ ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ తొలి సమావేశం గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది.రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఏర్పాటైన ఈ మంత్రివర్గ ఉప సంఘంలో రాష్ట్ర మానవ వరుల అభివృద్ధి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర గనులు,భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలపై ఈ సబ్ కమిటీ తొలి సమావేశంలో చర్చించింది. అనంతరం నాల్గవ భవనంలో మీడియా సమావేశం నిర్వహించి సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు అనిత మరో మంత్రి సంధ్యారాణి కలసి వెల్లడించారు.

సిఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో ఎపిని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి నిశ్చయించారని తెలిపారు. అందుకు అనుగుణంగా నిర్ణీత ప్రణాళికప్రకారం కృషి చేయవలసిన బాధ్యత మనపై ఉంది అని అన్నారు. యువత మాదక ద్రవ్యాల బానిసైతే వారి భవిష్యత్తుకు, కుటుంబాలకు కూడా తీరని నష్టం జరుగుతుందని చెప్పారు. కావున గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించేందుకు యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్‌ను నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అనిత పేర్కొన్నారు. త్వరలోనే ఒక ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంజాయి పంటను నాశనం చేయడానికి గత రెండు సంవత్సరాలుగా సెబ్‌కు ఎటువంటి అనుమతి ప్రభుత్వం ఇవ్వలేదని హోం మంత్రి అనిత చెప్పారు. గంజాయి సాగుకు పెట్టుబడి పెట్టే రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మత్తు పదార్థాలను అలవాటును నియంత్రించే డి-అడిక్షన్ కేంద్రాలు పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు గంజాయి వినియోగం



వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ఈ కేసుల్లో ఖైదీలుగా శిక్షలు అనుభవిస్తున్నవారిలో అత్యధికం మైనర్లే ఉండటం బాధాకరమని హోంమంత్రి అనితఅన్నారు. గంజాయి సాగుకు పెట్టుబడులు ఎవరు పెడుతున్నారు. డి పాల్ట్ బెయిల్ మీద బయటకు వచ్చిన వారు ఎవరనే దానిపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముందుగా వంద రోజులలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు కృషి చేస్తామని, >>2

# విజయవాడ-అవనిగడ్డ కరకట్టపై దస్త్రాల దహనం

## విచారణకు ప్రభుత్వం ఆదేశం

## ఘటనపై డి.సిఎం పవన్ తీవ్ర ఆగ్రహం

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నుంచి అవనిగడ్డకు వెళ్లే కృష్ణా నది కరకట్టపై కొన్ని దస్త్రాలను తగులబెట్టిన అంశంలో పూర్తిస్థాయి విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. రాత్రివేళ రహస్యంగా ప్రభుత్వ వాహనంలో వచ్చి కరకట్టపై బస్తాలను దించి తగులబెట్టడాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కాగితాలతో పాటు కంప్యూటర్ హార్డు డిస్కులు, గుర్తింపు కార్డులు కూడా ఉండడాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.బుధవారం రాత్రి 9గంటల సమయంలో ఎపి 16 ఈ ఎఫ్ 2596 గల ఇన్నోవా కారులో కొందరు వ్యక్తులు కరకట్ట పైకి వచ్చారు. ఈ వాహనంపై ప్రభుత్వ వాహనం అనే స్టిక్కర్ ఉంది. వీరు పెనమలూరు మండలం పెదపులిపాక సమీపంలోని శ్రీనగర్ కాలనీ వద్ద కారు నిలిపి, అందులో ఉన్న బస్తాల్లోని దస్త్రాలని కరకట్టపై తగలబెట్టడం మొదలుపెట్టారు. అటుగా వెళ్తున్న ఓ తెలుగుదేశంపార్టీ కార్యకర్త దీన్ని గమనించారు. దస్త్రాలపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి మాజీ ఛైర్మన్ సమీర్‌శర్మ చిత్రాలు ఉండటంతో ఆయన వెంటనే పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, టిడిపి నేతలకు సమాచారం అందించారు. పిసిబి దస్త్రాల దహనంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. దహనం చేసిన దస్త్రాల వివరాలు తక్షణమే అందించాలని ఆదేశించారు. దస్త్రాల దహనం వెనుక ఎవరెవరు ఉన్నారని పవన్ అధికారులను ఆరా తీసినట్టు సమాచారం. బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలకు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు సమాచారం.వారిచ్చిన సమాచారాన్ని అనుసరించి ప్రభుత్వం కొందరికి నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం.

# బకాయిలు ఇచ్చే బాధ్యత మాదే

## ధాన్యం బకాయిల చెల్లింపునకు వెయ్యి కోట్లు విడుదల: మంత్రి నాదెండ్ల



గురువారం మీడియాతో మంత్రి నాదెండ్ల

**విజయవాడ, జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులనుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లించాల్సిన బకాయిలను ఇచ్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుందని ఎపి పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు.గత అయిదేళ్ల పాలనలో రైతులు ఎంతో ఆవేదనకు గురయ్యారన్నారు.ఆర్థిక ఇబ్బందులను చవి చూసారన్నారు. గురువారం మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల దగ్గర కొనుగోలు చేసిన ఆహార ధాన్యాలకు కూడా బకాయిలు పెట్టేసారన్నారు. రూ.36,300 కోట్లు అప్పులుపాలు చేసారన్నారు.రూ.1659 కోట్లు >>2

## వైఎస్సార్సీ కార్యాలయాల కూల్చివేతలపై హైకోర్టు

# మధ్యంతర ఉత్తర్వులు

**విజయవాడ, జులై4, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విజయవాడ శివారుల్లోని తాడేపల్లి వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో సహా ఆ పార్టీకి చెందిన పలు కార్యాలయాల కూల్చివేతల అంశంలో దాఖలైన పిటిషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. కూల్చివేతల్లో చట్టనిబంధనలు పాటించాలని ఆదేశించింది. ప్రతిదశలో వైకాంగ్రెస్ పార్టీ తరపున వాదనలు వినిపించేందుకు అవకాశమివ్వాలని పేర్కొంది.

ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఉన్న సందర్భంలో కూల్చివేతలపై ఆలోచన చేయాలని సూచించింది. తమ పార్టీ కార్యాల యాలు కూల్చివేస్తున్నారంటూ పలువురు వైకాంగ్రెస్ పార్టీ నేతలు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చిన తరు వాత కుడా కొందరు అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ భవనాలు కూలుస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ నేతలు న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లగా, అలా చేసే తీవ్రంగానే పరిగణిస్తామని న్యాయస్థానం వ్యాఖ్యానించినట్లు సమాచారం. ప్రభుత్వం నోటీసులు లేకుండా ఎక్కడా కూల్చి వేతలు జరుపలేదని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు వివరించినట్లు సమాచారం.

## గత ప్రభుత్వ హయాంలో

# మునిపల్ శాఖ నిర్వీర్యం



గురువారం పురపాలక శాఖపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నారాయణ

### తణుకు టిడిఆర్ బాండ్లలో అక్రమాలపై విచారణ: మంత్రి పి. నారాయణ

**విజయవాడ, జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపాలిటీ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పి.నారాయణ ఆరోపించారు.గత అయిదేళ్లలో పురపాలకరంగం చాలా కుంటుపడిందన్నారు.ప్రజారోగ్యం.మంచినీటి సరఫరాలపై ఆ ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. పురపాలక రంగంలో మొత్తంగా మార్పులు తీసుకుని వచ్చి,ఒక గాడిలో పెట్టాల్సి ఉందన్నారు.ఏ మున్సిపాలిటీలో చూసినా అన్ని అవకతవకలు, అవినీతి చర్యలు స్పష్టంగా కన్పిస్తున్నాయన్నారు.

గత ప్రభుత్వం ఆర్థిక విధానాల నిర్వహణ సరిగా చేయకుండా మున్సిపాలిటీలకు అందాల్సి నిధులను దారి మళ్లించిందని మంత్రి నారాయణ గురువారం పురపాలకసంస్థలపై సమీక్షను నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ బ్యాంక్ నుంచి రూ.5300 కోట్లు తీసుకుని వచ్చామన్నారు.ఆ మొత్తం ఫిబ్రవరి 2019లో మంజురైందన్నారు.గత నెల 30తో గడువు ముగియగా తెచ్చిన నిధుల్లో రూ.240 కోట్లుమాత్రమే గత ప్రభుత్వం >>2



# జార్ఖండ్ సిఎంగా మళ్లీ హేమంత్ సోరెన్

## రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్

**రాంచి, జులై 4:** జార్ఖండ్ రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా హేమంత్‌సోరెన్ ప్రమాణ స్వీకారం చేసారు. ఐదునెలలు ముఖ్యమంత్రిగా కొనసాగిన చంపైసోరెన్ ముందురోజు తన రాజీనామాను గవర్నర్‌కు అందచేయడంతో గవర్నర్ రాధాకృష్ణన్ హేమంత్‌సోరెన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. దీనితో రాజ్‌భవన్‌లో గురువారం సాయంత్రం ఐదుగంటలకు హేమంత్‌సోరెన్‌చేత గవర్నర్ ప్రమాణ స్వీకారంచేయించారు. ప్రమాణ స్వీకారంచేసిన వెంటనే తన తండ్రి జార్కండ్ ముక్తిమోర్చా వ్యవస్థాపకులు మాజీ సిఎం శిబుసోరెన్‌వద్దకు వెళ్లి ఆశీస్సులు అందుకుని భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు బాబా ఆశీస్సులు అందుకున్నట్లు ప్రకటించారు.

ఐదునెలల క్రితమే హేమంత్‌సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్టుచేస్తారని తెలియగానే ముందుగా రాజీనామాచేసారు. జార్ఖండ్‌లోని సంకీర్ణకూటమి నేతల అభిప్రాయాలతో జెఎంఎం కీలకనేత చంపై సోరెన్‌ను శాసన >>2

## పోక్సో కేసు కింద వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే

# సుధాకర్ అరెస్టు

### బాలికపై రేప్, బెదరించినట్లు ఆరోపణలు

**కర్నూలు, జూలై 4, ప్రభాతవార్త :** వైసిపి పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యుడు సుధాకర్‌ను ఫోక్సో కేసులో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ నేతలపై ఉన్న కేసులలో పోలీసులు చర్యలు తీసుకోవడం ప్రారంభించిన నేపథ్యంలో సుధాకర్ అరెస్టు కూడా హాట్ టాపిక్‌గా మారింది. గతంలో జరిగిన ఈ వ్యవహారాన్ని సుధాకర్ పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేసి నష్టపరిహారంతో పరిష్కరించుకున్నట్లు సమాచారం. అదే వ్యవహారంలో బాధితురాలితో ఫిర్యాదు చేయించి సుధాకరును అరెస్ట్ చేశారని చర్చజరుగుతోంది. ఏదిఏమైనా రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉంటూ మైనర్ బాలిక పట్ల అంత క్రూరంగా వ్యవహరించడం తప్పని, అతనికి కఠిన శిక్ష వేయాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి,

కర్నూలు జిల్లాలోని ఎస్సీ రిజర్వుడ్ నియోజక వర్గం కోడుమూరు నుంచి 2019 ఎన్నికలలో జరదొడ్డి సుధాకర్ వైఎస్సార్సీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. డెంటల్ డాక్టర్‌గా ఉన్న సుధాకర్‌కు వైఎస్‌ఆర్సిపి తీర్థం అందడంతో రాజకీయాల్లోకి వచ్చాడు. అప్పటి జగన్ గాలిలో ఆయన శాసన సభ్యుడయ్యాడు. శాసనసభ్యుడిగా ఉన్న తరుణంలో విపరీతమైన అభియోగాలు రేగడంతో, తాజా ఎన్నికలలో ఆయనకు వైయస్సార్సీపి పార్టీ సీటు ఇవ్వలేదు. దీంతో రాజకీయాల్లో తటస్థంగా ఉంటున్నాడు. తాజా కేసు విషయాల్లోకొస్తే ... ఆయన ఇంట్లో పని చేస్తున్న మైనర్ బాలికను 2019వ సంవత్సరం నుండి రేప్ >>2



గురువారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీని కలిసిన సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు

# ముంబయి తీరంలో జనసముద్రం

>> పేరునా పలకరించి కరచాలనంచేసి అందరినీ అభినందించారు. ప్రధానిమోడీతో అల్పాహారం పూర్తిచేసుకున్న టీమిండియా తిరిగి ముంబయికి ప్రత్యేక విమానంలో చేరుకుంది. విస్తారా ప్రత్యేక విమానం ముంబయి ఛత్రపతిశివాజీ ఎయిర్‌పోర్టుకు కొద్ది ఆలశ్యంగా చేరుకుంది. ఎయిర్‌పోర్టులోనే విమానం ల్యాండ్ అయిన వెంటనే టీమిండియాకు వాటర్‌క్యానన్‌తో గౌరవ వందనం జరిగింది. మరో పక్క పైనుంచి ఒకమోస్తరు వర్షం కూడా పడుతున్నది. అయినా కూడా ఎయిర్‌పోర్టులో టీమ్ భారత్‌కు స్వాగతం పలికేందుకు వేలాదిగా అభిమానులు ఎయిర్‌పోర్టువద్దకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టువద్ద సిద్ధంచేసిన ప్రత్యేక బస్సులో కిలోమీటరు పొడవునా జరిగిన ర్యాలీలో ఓపెన్‌టాప్ బస్సులో ప్రపంచకప్పుతో అభిమానులందరికీ అభివాదంచేస్తూ రోహిత్‌సేన వాంఖడే స్టేడియంకు వెళ్లింది. కేవలం టీమిండియా విక్టరీపేరేడ్‌కోసమే ప్రత్యేక బస్సును తయారుచేసారు. బస్సు చుట్టూ టి20 ప్రపంచకప్‌తో ఉన్న భారత్‌టీమ్ స్టిక్కర్లతో నింపివేసారు. అదే బస్సు పైభాగంలో టీమిండియా సభ్యులు మొత్తం కప్పుతో నిలుచుని ఉండేవిధంగా ఏర్పాట్లుచేసారు. ఓపక్క వర్షం కురుస్తున్నా కూడా అభిమానులు క్రికెట్‌టీమ్‌ను చూసేందుకు ఎగబడి మరీ వచ్చారు. మెరైన్‌డ్రైవ్‌నుంచి వాంఖడే స్టేడియం వరకూ కిలోమీటరు పొడవునా రోడ్డుమొత్తం జనంతో నిండిపోయింది. రోడ్డుపై ఉన్న కార్లు ఒక్క అంగుళం కూడా ముందుకు కదిలేపరిస్థితి లేకుండా అభిమానులతో నిండిపో యింది. నారిమన్ పాయింట్‌నుంచి చర్చిగేట్ వరకూ మొత్తం ఈ రోడ్డు అభిమానులతోనే నిండిపోయింది ఇక వాంఖడే స్టేడియం మొత్తం టీమిండియా బృందానికి పెద్ద పెట్టున నినాదాలతో స్వాగతం పలికింది.

# భళా! టి.20 టీమ్

>> కున్న రోహిత్‌సేనకు స్టేడియం నిర్వాహకులు, బిసిసిఐ పాలకవర్గం ఘనస్వాగతం పలికింది. జట్టులోని కెప్టెన్ వైస్‌కెప్టెన్లతోపాటు ప్రతి ఒక్కరినీ బిసిసిఐ సన్మానించింది. అంతేకాకుండా టి20-2024 ప్రపంచకప్‌ను సాధించినందుకుగాను బిసిసిఐ ప్రకటించిన రూ.125 కోట్ల నజరానాను కూడా క్రికెటర్లకు వాంఖడే స్టేడియంలోనే అందించింది. ఈ సందర్భంగా టీమ్ కెప్టెన్ రోహిత్‌శర్మ మాట్లాడుతూ ఈ విజయం ఒక్క క్రికెట్‌టీమ్‌ది కాదని, మొత్తం 140 కోట్ల భారత ప్రజలదని కప్పును పైకి ఎత్తిచూపిస్తూ పేర్కొన్నారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, రాహుల్‌ద్రవిడ్, పేసర్‌బుమ్రాలు ట్రోఫీ విజయంలో కీలకమైన హార్ధిక్‌పాండ్యాను అభినందించారు. తర్వాత బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జైషా, ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లాలు ముందుగాప్రకటించిన 125 కోట్ల ప్రైజ్‌మనీ చెక్‌ను టీమిండియా క్రికెటర్లకు అందించారు. ఆ తర్వాత రోహిత్‌సేన వాంఖడే స్టేడియం అంతా కలియదిరుగుతూ మార్కర్‌పెన్నుతో సంతకాలుచేసిన బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపించారు.

ముందుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసిన క్రికెట్ టీమ్ ఆ తర్వాత విస్తారా విమానంలో ముంబయికి చేరుకుంది.

ఎయిర్‌పోర్టునుంచి మైరైన్‌డ్రైవ్ పరేడ్ అనంతరం వాంఖడే స్టేడియంకు చేరింది. ఈసందర్భంగా రూపొందించిన ప్రత్యేక బస్సు క్రికెట్‌ఫ్యాన్స్‌ను ఎంతో ఆకట్టుకుంది. కిలోమీటరుకుపైగా నడిచిన ఈయాత్రలో కప్పునుచేతబట్టుకుని కోహ్లీ, పాండ్యా, రోహిత్‌లు ఫ్యాన్స్‌కుచూపిస్తూ అభివాదాలు చేయడం విశేషం.

# ఎపిని ఆదుకోండి

>> విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానికి తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణాల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో భారీ నష్టం జరిగిందని తెలిపారు. మీ చేతులతో ఈ నగరానికి మీరు శంకుస్థాపన చేసారు. యమునానది నుంచి నీరు, పార్లమెంటు ప్రాంగణం నుంచి మట్టిని తీసుకుని వచ్చి మీరు అందజేసారు. ఆ మట్టిగుట్ట తప్ప ఇక్కడ నిర్మించిన భవనాలన్నింటిని అయిదేళ్లుగా శిథిలావస్థకు చేర్చేందుకు ప్రయత్నించారు. ఎందుకు ఈ నగరాన్ని ఇలా చేసారనే దానికి జవాబు చెప్పలేని స్థితి అప్పటి ప్రభుత్వానిదన్నారు. ఈ నగరాన్ని తిరిగి నిర్మించుకోవాలన్నారు. ఇందుకు మీ సహకారం అందించాలని ప్రధాని నరేంద్రమోడీకి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రంవాల్ దెబ్బతింటే కనీసం రెండేళ్ల వరకు గుర్తించలేదు. రూ.వేల కోట్లు నష్టం తీసుకుని వచ్చారు. ఇప్పుడు ఇక్కడ మీ చొరవతో విదేశీ నిపుణులు పరిశీలన చేస్తున్నారు. డయాఫ్రంవాల్ కొత్తది నిర్మించాలంటున్నారు, ప్రాజెక్ట్ త్వరితగతిన తిరిగి నిర్మాణం జరుపుకోవడానికి, ఇప్పటికి ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వం వలన కలిగిన నష్టం ఇతర అంశాల విషయంలో ఒక అంచనాకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశలో మీ సహకారం ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా ప్రాజెక్టు నిర్మాణానికి, నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు నిధులు కేటాయింపు చేయాలని ప్రధానిని సిఎం చంద్రబాబు కోరినట్లు సమాచారం. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా మీరు ఆదుకోవాలి, అందుకు అనుగుణంగా మాకు నిధులు కేటాయించండని ప్రధానిని సిఎం చంద్రబాబు కోరారు.

రాష్ట్రానికి ఆర్థిక సాయంతో సహా, రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. రాష్ట్ర పునర్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని ప్రధానితో భేటీలో చంద్రబాబు కోరారు. గత ప్రభుత్వం ఒక రకమైన ఉన్మాదంతో రాష్ట్రాన్ని నష్టాలుపాలు చేసిందన్నారు. ఆ విధ్వంసంతో రాష్ట్రం పలుఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయంపై ప్రధాన మంత్రికి చంద్రబాబు సమగ్ర సమాచార నివేదికను అందించారు. ఇక్కట్లను ఎదుర్కొంటున్న తమ రాష్ట్రానికి కేంద్రమే అండగా ఉండాలన్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మ త్తులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్ళు, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేసారు. రాష్ట్రంలో ఆయా రంగాల పరిస్థితులపై ప్రజలకు శ్వేత పత్రాల ద్వారా వివరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, భోగాపురం ఎయిర్‌పోర్టు ఇతరంశాలపైన ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర సహకారం ఉంటే ఒక నిర్దిష్ట కాలవ్యవధిలోనే రాష్ట్రానికి తిరిగి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు.

చంద్రబాబు విజ్ఞప్తులపై ప్రధాని నరేంద్రమోడీ సానుకూలరీతిలో స్పందించారని సమాచారం. కచ్చితంగా ఆంధ్ర ప్రదేశ్‌కు అండగాఉంటామని ఆయన చంద్ర బాబుతో వ్యాఖ్యానించారంటున్నారు. ప్రధానితో సమావేశానికి ముందుకు కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్‌ను చంద్రబాబు కలుసుకున్నారు. కేంద్ర రహదారులు, భవనాల శాఖామంత్రి నితిన్ గడ్కారీని చంద్రబాబు కలుసుకున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో రహదారుల నిర్మాణ పనుల పూర్తి సహకరించాలని, జాతీయ రహదారుల అనుసంధానానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసారు, అమరావతి-అనంతపురం హైవేపై ఆయన నితిన్ గడ్కారికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర వాణిజ్య అవసరాలను ఆయనకు వివరించారు. కేంద్ర మంత్రులు కె, రామ్మోహన్‌నాయుడు, పెమ్మ సాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మచ రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బిసి జనార్ధన్‌రెడ్డితో పాటు పలువురు టిడిపి, బిజెపి, జనసేన ఎంపిలు చంద్రబాబు వెంటఉన్నారు. చంద్రబాబు నాయుడు శివరాజ్‌చౌహాన్ పలువురు కేంద్రమంత్రులను కలుసుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# జార్ఖండ్ సిఎంగా మళ్లీ హేమంత్ సోరెన్

>> సభా పక్ష నేతగా ఎంపికచేయడం ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరిగాయి. ఆతర్వాత ఏర్పడిన రాజకీయ పరిణామాల్లో గండీ శాసనసభా నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో సోరెన్ సతీమణి కల్పనాసోరెన్ విజయం సాధించారు. ఒకదశలో కల్పనాసోరెన్ జార్ఖండ్ ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం జోరుగా సాగింది. ఈలోపు ఇడి దాఖలు చేసిన భూకుంభకోణంకేసులో మనీలాండరింగ్ జరిగిందనే అభియోగాల్లో హేమంత్ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు ఎక్కడా లేవని చెపుతూ బెయిల్ మంజూరుచేయడంతో కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య హేమంత్‌సోరెన్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు.

ప్రమాణస్వీకారానికి ముందు హేమంత్ తన సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టు చేస్తూ అధికారఅహంకారంతో తనను అణిచివేసే కుట్రలు చేసారని, ఇపుడు జార్ఖండ్‌ప్రజల అభిమతం తెలిసిందని జైజార్ఖండ్, జైహింద్ అంటూ పోస్టు పెట్టారు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందిస్తున్న సిఎం చంద్రబాబు

# కేంద్ర హోంమంత్రిని కలిసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 4, ప్రభాత వార్త ప్రతినిధి:** కేంద్రహోంమంత్రి అమిత్‌షాను ఢిల్లీలో సిఎం చంద్రబాబు గురువారం కలుసుకున్నారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీతో సహా వివిధ శాఖలకు చెందిన కేంద్రమంత్రులను కలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన హోం మంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు. రాష్ట్ర సమస్యలపై సిఎం చంద్రబాబు అమిత్‌షాకు వివరించారు. కేంద్రం నుంచి పూర్తి స్థాయి సహకారం రాష్ట్రానికి అందే విధంగా సహకారం కావాలని అభ్యర్థించారు. సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా అమిత్‌షాను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసారు.

# మునిపల్ శాఖ నిర్వీర్యం

>> ఖర్చు పెట్టిందన్నారు. అందులో సగం ఖర్చు చేసినా ఈ రాష్ట్రంలో మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉండేవన్నారు. ఆ ప్రాజెక్ట్ గడువు పెంచమని లేఖ రాసామన్నారు. అమృత్-1, అమృత్-2 మంచినీటి ప్రాజెక్టుల నిధులు కుడా వినియోగించలేదన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్‌లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.500కోట్లు పైగా వస్తే మ్యాచింగ్ చేయలేదన్నారు. బిల్లులు సరిగా అప్‌లోడ్ చేయక రూ.1150కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. 9 లక్షల టిడ్కో ఇళ్లను అభివృద్ధి చేస్తే వైకాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదన్నారు. తణుకు టిడిఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయన్నారు. వాటిని కొనుగోలు చేసిన వారంతా ప్రస్తుతం ఇబ్బంది పడుతున్నారని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు, కడప లే అవుట్లు అనుమతుల్లో ఎక్కువగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. వాటిపై కమిటీలు వేసామన్నారు. నివేదికల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. తణుకు టిడిఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయన్నారు, రూ.36కోట్లు చెల్లించాల్సిన చోట రూ.700కోట్లుకుపైగా పంపిణీ జరిగినట్లు నివేదిక వచ్చిందన్నారు. దానిపై పూర్తిగా చర్చించిన తరువాత వివరాలు వెల్లడిస్తామన్నారు. ఆ బాండ్లు తీసుకున్న వారి తప్పులేదు. అమ్మిన వారిదే తప్పు అన్నారు.

# బాధ్యత మాదే

>> రైతులకు బకాయిలు పడ్డారన్నారు. అయితే ఈ బకాయిల విషయంలో కంగారు పడవద్దు, రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యానికి బాధ్యత మాదన్నారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు రైతుల బకాయిల చెల్లింపు విషయంలో సానుకూలరీతిలో స్పందించారన్నారు. రైతుల బకాయిలు తీర్చడానికి రూ.1000కోట్లు మంజూరు చేసారని వెల్లడించారు. ఆహార భద్రత కూడా తమ బాధ్యత అన్నారు. బియ్యం, నిత్యావసర సరుకులు తూకంలో తేడా వచ్చినా, పక్కదారి పట్టించినా ఉపేక్షించేది లేదన్నారు. మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి కుటుంబం చేసిన అవినీతి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిందన్నారు. ద్వారంపూడి కుటుంబంపై చర్యలుంటాయన్నారు. రైతుల పొట్టకొట్టిన వారిపైన చర్యలు ఉంటాయన్నారు. కాకినాడ పోర్టును అక్రమాలకకు అడ్డాగా మార్చారన్నారు. అక్కడ రూ.159కోట్లు విలువ చేసే 35404 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేసామన్నారు. బియ్యం అక్రమరవాణా విషయంలో అధికారులు పూర్తి స్థాయిలో నిఘా పెట్టాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య తె.4.27
ఆరుద్ర తె.4.06
వర్జ్యం మ.12.22-1.59
దు.ము.ఉ.8.24-9.17,
2) మ.12.46-1.39
రాహుకాలం - ఉ.10.30-12.00 వరకు

# డ్రగ్స్ విక్రయదారులపై కొరడా

>> గంజాయి సాగుపై సమాచారం ఇచ్చిన వారికి ప్రభుత్వం తరపున తగిన బహుమతులు కూడా అందించనున్నట్టు మంత్రి అనిత పేర్కొన్నారు. "నిర్మూలన దీర్ఘకాల ప్రక్రియ-నియంత్రణ అత్యంత అవసరం" అని గిరిజన సంక్షేమ మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూముల్లో గంజాయి సాగు, వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గిరిజనులకు అర్థం అయ్యేలా అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన ఆ భూముల్లో కాఫీ, అల్లం, చింతపండు, పసుపు వంటి పంటలను మాత్రమే సాగు చేయాలని మంత్రి సంధ్యారాణి అన్నారు. ప్రలోభాలకు గురైన గిరిజనులు గంజాయి సాగు చేయడానికి గత ప్రభుత్వం ఐటీడీఏలను నిర్వీర్యం చేయడం కూడా ఒక కారణమని మంత్రి పేర్కొన్నారు. గిరిజనులు వారి పిల్లలను మంచి పౌరులుగా తయారు చేసేందుకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కావున తల్లి దండ్రులు పిల్లలకు మంచి విద్యా బుద్ధులు నేర్పించాలని గిరిజన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పిల్లలు గంజాయి బారినపడి ఉంటే ఎటువంటి భయం లేకుండా సంబంధిత అధికారులకు తెలియజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి, తగు సహాయాన్ని అందించడం జరుగుతుందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ ద్వారక తిరుమల రావు సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ పాల్గొన్నారు.

**పిన్నెల్లిని చూడటానికి జగన్ రూ.25లక్షలు ఖర్చు చేసారు**

మాచర్లలో ఇవిఎంలు పగులగొట్టి జైలు కెళ్లిన మాచర్ల మాజీ ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడానికి రూ.25లక్షలు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఖర్చు చేసారన్నారు. పిన్నెల్లిని పరామర్శించడానికి ఆయన హెలికాప్టర్‌లో వెళ్లారన్నారు. నిజానికి పిన్నెల్లిని కలిసేందుకు జైలులో ములాఖత్‌లు అయిపోయాయన్నారు. మానవతా దృక్పథంతో జగన్‌కు అనుమతిని ఇచ్చామన్నారు. అనుమతి ఇచ్చేపరిస్థితి లేదని తెలిసి కుడా జగన్ అక్కడ వెళ్లి ఘర్షణ వాతావరణం సృష్టించడానికి ప్రయత్నం చేసినట్లు తెలిసిందన్నారు. ఆయన జైలు నుంచి బయటకు వచ్చాక ఆయన ఏదేదో మాట్లాడి వెళ్లిపోయారన్నారు. ఇక్కడ ములాఖత్ అంశంపై విచారణ చేస్తామన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అరెస్టు

>> చేస్తూ, లైంగికంగా వేధిస్తూ, విషయం బయటకు తెలిస్తే తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరిస్తూ ఉన్నట్లు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ ఫిర్యాదుదారు 19 సంవత్సరాల వయసు కలిగి ఉంది. అయితే 2019 నుంచి జరిగిన వ్యవహారం కావడంతో మైనర్ బాలికపై అత్యాచారం మేరకు పోలీసులు సెక్షన్లు నమోదు చేశారు. కర్నూలు నగరంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని స్వర్ణలోక్ అపార్ట్‌మెంట్లో నివాసం ఉన్న డాక్టర్ సుధాకర్ ఇంట్లో... అక్కడికి సమీపంలోని సంకల్బాగ్ ప్రాంతంలో నివాసమున్న బాధితురాలు 2019 వ సంవత్సరం నుండి ఇంటి పని చేసేందుకు సుధాకర్ ఇంటికి వెళ్లేది. సుధాకర్ భార్య, ఇతర కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో... సుధాకర్ బాలికకు పోర్న్ వీడియోలు చూపించేవాడు. తర్వాత ఆ వీడియోలలో చేసే విధంగా తనను చేసేవాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు సంబంధిత కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ బాషా కేసు నమోదు చేశాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు ఐపిసి సెక్షన్లు 376(2)ఎన్, 376(3), 506, 6 రెడ్ విత్ 5(1) పోక్సో యాక్ట్ 2012 మేరకు అభియోగాలు నమోదు చేశాడు.

ఈ విషయంలో బాధితురాలు సుధాకర్ ఇంట్లో సెల్ఫోన్ కెమెరాను ఆన్ చేసి కనిపించకుండా పెట్టి సుధాకర్ వేధించే దృశ్యాలను రికార్డ్ చేసి పెట్టింది. ఆ వీడియోల ఆధారంగా ప్రస్తుతం కేసు నమోదు చేశారు. కేసు మేరకు సుధాకర్‌ను బుధవారం టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సుధాకర్ అరెస్టు పట్ల ఆయన సానుభూతి పరులు ఇది ఒక కుట్ర అని మాట్లాడుతుండగా... మహిళా సంఘాలు మాత్రం రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఒక మైనర్ బాలిక విషయంలో అంత క్రూరంగా వ్యవహరించడం క్షమించరాని నేరమంటున్నారు. అతనికి కఠిన శిక్షలు పడేలా కోర్టులు న్యాయస్థానాలు వ్యవహరించాలని కోరుతున్నారు. ఏది ఏమైనా వైయస్సార్సీ నుంచి మరో మాజీ ఎమ్మెల్యే కటకటాల పాలు కావడం గమనార్హం.

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం:** వివాదాలకు, కోప తాపాలకు దూరంగా వుండండి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** రుణాలు కొంత వరకు తీరుస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**సింహం :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. గృహ నిర్మాణ యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలిగి ప్రశాంతత పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** రుణ బాధలు తొలుగుతాయి. పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. ప్రయాణాలు లభిస్తాయి.

**మీనం :** చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 04/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:04/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NB 676625
2nd Prize Rs.1000000/- 699651
3rd Prize Rs.7000/- 50619
4th Prize Rs.3500/-
02365 03981 06267 07217 11085
17674 37503 48818 49917 79068
5th Prize Rs.200/-
0454 1883 3860 4004 4896
5418 6487 7073 7909 8510
6th Prize Rs.100/-
0466 0608 1205 1686 2578
4123 5204 8843 9639 9881
7th Prize Rs.50/-
061 192 281 304 499
582 632 735 880 928
8st Prize Rs.100000/- 676625
9st Prize Rs. 50000/- 76625
10st Prize Rs. 30000/- 6625
11st Prize Rs. 1000/- 625
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SC 869765
2nd Prize Rs.1000000/- 229504
3rd Prize Rs.7000/- 41102
4th Prize Rs.3500/-
04472 11576 13085 21124 39692
41527 44485 60844 77521 80262
5th Prize Rs.200/-
2888 3620 4847 4899 5166
5979 7304 8385 8816 9113
6th Prize Rs.100/-
0741 0755 3432 4197 4298
4787 5152 5472 7536 8183
7th Prize Rs.50/-
069 199 297 326 408
580 627 736 873 937
8st Prize Rs.100000/- 869765
9st Prize Rs. 50000/- 69765
10st Prize Rs. 30000/- 9765
11st Prize Rs. 1000/- 765
12st Prize Rs. 100/- 65
13st Prize Rs. 10/- 5

DrawDate on:04/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- LE 189343
2nd Prize Rs.1000000/- 857922
3rd Prize Rs.7000/- 72033
4th Prize Rs.3500/-
00704 11811 30468 32667 36145
50405 58576 60451 66260 75231
5th Prize Rs.200/-
0041 0325 0695 1602 2571
2879 6635 9040 9151 9192
6th Prize Rs.100/-
0113 1172 1823 4211 4694
4933 5014 7360 9210 9218
7th Prize Rs.50/-
001 140 224 364 494
596 662 724 825 901
8st Prize Rs.100000/- 189343
9st Prize Rs. 50000/- 89343
10st Prize Rs. 30000/- 9343
11st Prize Rs. 1000/- 343
12st Prize Rs. 100/- 43
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- RD 458525
2nd Prize Rs.1000000/- 739793
3rd Prize Rs.7000/- 10103
4th Prize Rs.3500/-
08507 28421 31151 48166 51078
74987 78002 82009 94732 97678
5th Prize Rs.200/-
0235 1756 3486 5931 6440
6556 8423 8566 8693 9555
6th Prize Rs.100/-
0088 0766 2771 2912 3272
4671 4722 5161 6221 9250
7th Prize Rs.50/-
014 173 282 330 451
508 600 788 822 948
8st Prize Rs.100000/- 458525
9st Prize Rs. 50000/- 58525
10st Prize Rs. 30000/- 8525
11st Prize Rs. 1000/- 525
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

DrawDate on:04/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- EB 157693
2nd Prize Rs.1000000/- 816804
3rd Prize Rs.7000/- 53337
4th Prize Rs.3500/-
02991 06161 13509 18348 41778
51640 51877 52648 55330 78560
5th Prize Rs.200/-
1280 1371 3162 3326 4190
5906 6213 6219 7425 8592
6th Prize Rs.100/-
2465 3443 3459 4246 4363
4727 6736 8896 9365 9813
7th Prize Rs.50/-
044 169 299 372 430
527 680 772 882 951
8st Prize Rs.100000/- 157693
9st Prize Rs. 50000/- 57693
10st Prize Rs. 30000/- 7693
11st Prize Rs. 1000/- 693
12st Prize Rs. 100/- 93
13st Prize Rs. 10/- 3

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- JL 560834
2nd Prize Rs.1000000/- 359555
3rd Prize Rs.7000/- 59354
4th Prize Rs.3500/-
08804 50714 53144 68502 70906
73953 80035 81356 85723 98434
5th Prize Rs.200/-
0747 2353 4105 4366 4466
4559 4855 6030 7415 8094
6th Prize Rs.100/-
0067 0851 3794 3905 6301
7521 7529 7728 8484 9741
7th Prize Rs.50/-
011 154 242 396 454
571 611 748 828 965
8st Prize Rs.100000/- 560834
9st Prize Rs. 50000/- 60834
10st Prize Rs. 30000/- 0834
11st Prize Rs. 1000/- 834
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:04/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 813721
2nd Prize Rs.7000/- 15050
3rd Prize Rs.3500/-
19479 31072 32221 58768 60695
63204 67514 93842 94632 98020
4th Prize Rs.200/-
1121 1856 4070 4927 7975
7978 8040 8555 8842 9911
5th Prize Rs.100/-
0509 0799 0848 1016 2025
3739 4645 5226 8351 9568
6th Prize Rs.50/-
058 105 295 356 478
586 619 733 817 961

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 147625
2nd Prize Rs.7000/- 48601
3rd Prize Rs.3500/-
01227 03095 15413 15782 16645
20625 64260 82571 96449 98321
4th Prize Rs.200/-
0733 2319 3234 3331 3516
6183 7277 8693 9381 9524
5th Prize Rs.100/-
1520 2721 3992 4096 6238
6791 7034 7661 8199 9554
6th Prize Rs.50/-
050 139 297 377 444
544 653 778 887 908

DrawDate on:04/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 737646
2nd Prize Rs.7000/- 26137
3rd Prize Rs.3500/-
28156 29915 48874 50118 52095
65728 77518 82691 97679 98237
4th Prize Rs.200/-
0052 1445 1740 3106 5551
5723 6911 7123 7437 9384
5th Prize Rs.100/-
2287 2696 3586 3651 5636
5938 6003 6401 7812 9233
6th Prize Rs.50/-
058 198 257 307 485
596 685 711 850 979

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 185359
2nd Prize Rs.7000/- 68737
3rd Prize Rs.3500/-
16193 26036 44104 54425 59218
59864 62299 76530 80024 87555
4th Prize Rs.200/-
1273 2133 4053 4925 6987
7182 7509 7811 8410 8963
5th Prize Rs.100/-
1363 1888 2122 3280 4196
5746 6437 8669 9768 9906
6th Prize Rs.50/-
060 139 209 355 426
570 635 780 823 930

DrawDate on:04/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 436887
2nd Prize Rs.7000/- 82610
3rd Prize Rs.3500/-
14327 14849 25418 25755 36319
47781 58521 69564 71974 93243
4th Prize Rs.200/-
2520 2600 3539 5117 5168
6367 7325 7338 7757 9156
5th Prize Rs.100/-
0433 1647 2802 2901 3124
3308 6326 7331 8159 8932
6th Prize Rs.50/-
007 183 257 324 438
549 638 793 877 948

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 135193
2nd Prize Rs.7000/- 46733
3rd Prize Rs.3500/-
13182 24208 35806 46319 57951
68374 79131 79325 81252 92462
4th Prize Rs.200/-
0434 0737 1067 1885 3398
4823 6601 7637 8095 9574
5th Prize Rs.100/-
0004 0669 1102 1486 1755
2294 5485 8639 9194 9876
6th Prize Rs.50/-
051 129 297 385 426
568 688 706 890 973

# రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ల పునః ప్రారంభానికి టెండర్లు

**రాజంపేట అర్బన్, జూలై 04, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పురపాలక కేంద్రాలలో గతంలో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్లను తిరిగి పున: ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పురపాలక శాఖ గురువారం ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను ఆహ్వానించింది. పేదలకు రాయితీతో ఆహారం అందించడంతో పాటు వాటిని పర్యవేక్షిం చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక సాఫ్ట్‌వేర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అందులో భాగంగానే పర్య వేక్షించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక వ్యవస్థను ప్రత్యేకంగా సిద్ధం చేస్తుంది. దీనికి కూడ టెండర్లు పిలిచింది. వీటిని మూడు ప్యాకేజీలుగా విభజించింది. పేదలకు ఆహారం అందించడం అలాగే వాటిని రాష్ట్ర వ్యాప్తంగా పర్యవేక్షిం చేందుకు కంప్యూటర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అధికారికంగా అమల్లో ఉంటుంది. గుత్తేదారులు టెండర్ ధరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకునేం దుకు అవకాశం కల్పించింది.



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళిని అర్పిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రులు, ఎంపిలు

# అల్లూరి సీతారామరాజుకు సిఎం చంద్రబాబు ఘన నివాళి

**విజయవాడ, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగువారి పౌరుషాగ్ని జ్వాల, ఎటువంటి శక్తులనైనా ఎదురించే తెగింపు తనానికి అల్లూరి సీతారామరాజు నిదర్శనమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్లాఘించారు. సామాజిక మాధ్యమం" ఎక్స్"లో ఆయన భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహోజ్వల శక్తిగా వెలుగొందిన అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘన నివాళిని అర్పిస్తున్నానన్నారు. గిరిజన, తాడిత, పీడిత ప్రజలను స్వతంత్ర్య సంగ్రామానికి సమాయత్తం చేసిన ఆ మహా నీయుడి స్ఫూర్తితో మనం పురోగమించాల్సిన అవసరం ఇప్పటికి ఉంది. సమసమాజ స్థాపనకు అల్లూరి సీతారామరాజు చూపిన బాట మనకు ఆదర్శ ప్రాయం అన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు తమ పార్టీకి చెందిన ఎంపీలు, కేంద్ర మంత్రులతో కలిసి అక్కడి కార్యా లయంలో నిర్వహించిన అల్లూరి సీతారామ రాజు జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు. సీతా రామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి పేరు వింటనే ఓ జాగృత భావన, స్ఫూర్తిదాయక ఆలోచన కలుగుతాయన్నారు. ప్రతి ఒక్కరు అల్లూరి పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవా లన్నారు. అంతటి త్యాగమూర్తులు ఎందరి బలిదానాలతో ఏర్పడిన భారత ప్రజాస్వామిక వ్యవస్థను అందరు పరిరక్షించుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మనం నిర్మాణా త్మకంగా ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, అందరికి కనీస వసతులు కల్పిద్దామన్నారు. కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటులో తెలుగుదేశం పక్షం నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పలువురు పార్లమెంటు సభ్యులు

**అల్లూరికి మాజీ సీఎం జగన్ నివాళి**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజుకు ఏపీ మాజీ సీఎం జగన్ నివాళిని అర్పించారు. ఆయన త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా చేసిన పోస్టింగ్‌లో జగన్ అల్లూరి త్యాగాలు చిరస్మర ణీయమన్నారు. ఆయన దేశం కోసం చేసిన త్యాగం ఎన్నటికి మరువలేనిదన్నారు. విప్లవ యోధుడు తెలుగు జాతికి గర్వకారణమన్నారు.

# తిరుమల సమాచారం

## 16న ఆణివార ఆస్థానం

### - 8న విఐపి బ్రేక్ సిఫార్సులు తీసుకోరు
### - 9న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం



**తిరుమల, జులై 4 ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు అనాథరక్షకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 16వతేదీ ఆణివార ఆస్థానం జరగనుండటంతో 9వతేదీ మంగళవారం ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు. రానున్న మంగళవారం ఉదయం 5గంటల నుంచి 9గంటల వరకు పరమపవిత్రంగా, ఒక యజ్ఞంలా నిర్వ హిస్తారు. ఆలయంలోపల ఆనందనిలయం నుంచి బంగారువాకిలి, వెండివాకిలి, మహా ద్వారం వరకు ఆలయంలోపల ఉప ఆల యాలు, ఆలయ ప్రాంగణం పూజాసామాగ్రి తదితర వస్తువులను సుగంధద్రవ్యాలు నామ కోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర వాటితో కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. ఏడాదిలో నాలుగుదఫాలుగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి ముందు మంగళవారాలు ఆలయ శుద్ధి జరుగుతుంది. 16న ఆణివార ఆస్థానం వేడుకలు ఆలయంలో బంగారు వాకిలిలో నిర్వహిస్తారు. 9వతేదీ అష్టదళ పాద పద్మారాధన సేవరద్దుచేశారు.

## ప్రజలకు పారదర్శకపాలన అందిస్తా

### - శ్రీవారి ఆలయంలో తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుమల, జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత జిల్లాలో పనిచేసే అవకాశం కలగడం ఆనందంగా ఉందని, ప్రభుత్వం అమలుచేస్తున్న పథకా లను, సంక్షేమాన్ని ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తానని తిరుపతి జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలి పారు. ప్రజలకు, అధికారులకు ఎప్పు డూ అందుబాటులో ఉంటానన్నారు. వినూత్న రీతిలో పాలన సాగించి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ప్రభుత్వం అమలుచేసే ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించేలా అదికారులతో సమన్వయంగా పనిచేస్తానన్నారు. తిరుపతి జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన డాక్టర్ వెంకటేశ్వర్ గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల పుణ్యక్షేత్రం

తిరుపతి యాత్రా స్థలంలో మరింత బాధ్యతగా పనిచేస్తానన్నారు.

# నడకదారి భక్తులకు మరింత సాంకేతిక భద్రత

## - అదనపు డిజిటల్ ట్రాఫ్ కెమెరాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం అటవీ ప్రాంతం....సప్తగిరులు విస్తరించిన తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తుల భద్రతే ప్రథమ ధ్యేయంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధునిక సాంకేతికత వినియోగం దిశగా కార్యాచరణ అమలుచేస్తోంది. తిరుమలకు ప్రధాన నడకమార్గాలైన తిరుపతి అలిపిరి కాలినడక మార్గంతో బాటు శ్రీనివాసమంగాపురం శ్రీవారిమెట్టు కాలినడక మార్గాలు దట్టమైన అటవీప్రాంతం మధ్యలో ఉన్నాయి. అనాదికాలం నుండి కూడా ఈ నడకమార్గాల్లోనే ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు గోవింద నామస్మరణలతో కొండకు చేరుకుంటున్నారు. గత దశాబ్ధకాలంగా నడక మార్గాలు, అనుబంధంగా ఉన్న ఘాట్‌రోడ్ల ప్రాంతాల్లో తరచూ చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు సంచరిస్తూ భక్తులకు ప్రమాదం తలపెడుతున్నాయి. గతంలో పలువురు నడకభక్తులపై చిరుతలుదాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సందర్భాలు కోకొల్లలు. గత ఏడాది అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం మార్గం మెట్లనుండి ఏడవమైలు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఉన్న నడకదారిలో చిరుతపులి దాడిచేసి ఏకంగా నెల్లూరుకు చెందిన లక్షిత అనే ఆరేళ్ళ బాలికను దారుణంగా చంపితినింది. కర్నూలుజిల్లాకు చెందిన కౌశిక్ అనే బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనలు తెలిసిందే. ఈ ఘటనలతో అప్పట్లోనే టిటిడి అధికారులు కలతచెందారు. దీంతో నడక మార్గాల్లో భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. రిజర్వు ఫారెసు ప్రాంతంలో కాలినడక మార్గాల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణమే శరణ్యమని నివేదిక తయారుచేశారు. అయితే దీనికంటే ముందే కాలినడకన వస్తున్న వేలాదిమంది భక్తులు, చిన్న పిల్లలు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుకునిర్ణయించారు. తాజాగా టిటిడి నూతన ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె. శ్యామలరావు నడకదారి భక్తుల భద్రతపై దృష్టి సారించారు. కాలినడక మార్గాలు ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలో తరచూ చిరుతలు, ఎలుగుబంట్లు ,ఏనుగులు గుంపు సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం 300 పైగా సిసి కెమెరాలను శేషాచలంఅటవీ ప్రాం తంలో నడకమార్గాలకు సమీపంలో ఏర్పాటుచేసి గమనిస్తున్నారు.



మళ్ళీ ఘాట్‌లో చిరుతపులి సంచారం, ఏనుగుల గుంపు సంచరించడంతో శాశ్వతంగా కాలినడక భక్తులకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. తిరుపతి అలిపిరి నుండి తిరుమలకు కాలినడక మార్గం సుమారు 9కిలోమీటర్లు, శ్రీవారిమెట్టుమార్గం 2.5కిలో మీటర్లు. పూర్తిగా దట్టమైన అటవీప్రాంతంలోనే ఉంది. 24గంటలూ కాలినడక మార్గాల్లో పర్య వేక్షణ అవసరమని టిటిడి, అటవీ, పోలీసు, విజిలెన్స్ వర్గాలు నిర్ణయించాయి. ఈ దశలో ఎంతో భక్తితో, విశ్వాసంతో తమ మొక్కుబడుల్లో భాగంగా ప్రతిరోజూ కాలినడక మార్గాల్లో 25వేలమంది వరకు భక్తులు వస్తుండగా ప్రత్యేక పర్వదినాలు, వారాంతపు రోజుల్లో ఈ సంఖ్య 35వేలకు చేరుకుంటోంది. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని తిరుమలకు వచ్చే కాలినడక భక్తుల భద్రత కోసం శేషాచలంలో డిజిటల్ కెమెరా ట్రాప్‌లు, వన్యమృగాల మానిటరింగ్ విభాగం, కంట్రోల్‌రూమ్ ఏర్పాటు దిశగా కార్యాచరణ రూపొందించారు. గతంలోనే 3.50కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఇటీవల టిటిడి బోర్డులో ఆమోదం తెలిపారు.



# రైల్వే వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగారాలలో 5వేలకుపైగా టెక్నీషియన్ పోస్టులు ఖాళీ

**గుంతకల్లు రైల్వే, జులై 4 ప్రభాతవార్త** రైల్వే మంత్రిత్వ శాఖలో దేశ వ్యాప్తంగా ఉన్న వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగారాలలో మొత్తం ఐదువేలకుపైగా టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రైల్వేబోర్డు అధికార వర్గాల ద్వారా తెలిసింది. సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలోని ఆరు వర్క్‌షాపులలో మొత్తం 628 టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉండగా, నాసిక్‌లోని రైల్వే ట్రాక్ మిషన్ వర్క్‌షాపులో 28, తూర్పు తీర రైల్వే జోన్‌లోని మంచేశ్వర్ క్యారేజ్ వర్క్‌షాపులో 25, ఈస్ట్రన్ రైల్వేలోని మూడు వర్క్‌షాపులలో 418, ఉత్తర పశ్చిమ రైల్వే జోన్‌లోని మూడు వర్క్‌షాపులలో 396, ఈశాన్య రైల్వేలో 99, ఈశాన్య సరిహద్దు రైల్వేలలో ఐదు వర్క్‌షాపులలో 156, నార్దన్ రైల్వేలోని మూడు వర్క్‌షాపులలో 104, దక్షిణ మధ్య రైల్వే జోన్‌లలోని ఐదు వర్క్‌షాపులలో 221, ఆగ్నేయ మధ్య రైల్వే జోన్‌లోని రెండు వర్క్‌షాపులలో 72, ఆగ్నేయ రైల్వేజోన్‌లోని ఖరగ్ పూర్ వర్క్‌షాపులో 193, నైరుతి రైల్వే జోన్‌లోని రెండు వర్క్‌షాపులలో 250, సదరన్ రైల్వేలోని వర్క్‌షాపులలో 1158, వెస్ట్ సెంట్రల్ రైల్వేలోని రెండు వర్క్‌షాపులలో 82, పశ్చిమ రైల్వే లోని ఏడు వర్క్‌షాపులలో 276 కలిపి మొత్తం 4,078 టెక్నీషియన్ పోస్టులతోపాటు బెంగుళూరులోని రైల్ వీల్ ఫ్యాక్టరీలో 04, చెన్నైలోని ఐసిఎఫ్‌లో 736, రాయబరేలిలోని ఎంసిఎఫ్‌లో 118, పాటియాలలోని డిఎం డబ్ల్యూలో 433, కపుర్తలలోని ఆర్‌సిఎఫ్‌లో 57 చొప్పున మొత్తం 1,348 ఖాళీగా ఉన్న టెక్నీషియన్ పోస్టులు కలిపి మొత్తం మీద దేశ వ్యాప్తంగా ఉన్న వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగారాలతో కలిపి 5,426 టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాల సమాచారం.

# మహంకాళి అమ్మవారిని దర్శించిన మంత్రి నారా లోకేష్

## - మంగళగిరి నియోజకవర్గంలో పర్యటన

**మంగళగిరి, జూలై 4, ప్రభాతవార్త :** దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు గ్రామంలో శ్రీ మహంకాళీ అమ్మవారినిక ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ మహంకాళీ అమ్మవారికి సారే సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం మహంకాళీ అమ్మవారికి నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాన్ని పరిశీలించి, పనులు జరుగుతున్న తీరు గురించి ధర్మకర్తలను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధజిల్లాల నుంచి శ్రీ మహంకాళీ అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్దఎత్తున ప్రజలు వస్తున్ననేపథ్యంలో ఆలయాభివృద్ధి పై ప్రత్యేకదృష్టి పెట్టాలని లోకేష్ నిర్ణయించు కున్నారు. భక్తుల సౌకర్యం కోసం మెరుగైన రోడ్లు, పార్కింగ్ సౌకర్యం, పరిశుభ్రత ఇతర సౌకర్యాలు ఏర్పాటుచేసి దేవాలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత చుట్టుపక్కల గ్రామాల నుండి తనని కలవడానికి వచ్చిన ప్రజలను కలసి వారి నుంచి వినతులు స్వీకరించారు. అందర్ని ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగారు.

# లైంగిక వేధింపుల నిరోధానికి కమిటీలు

## కలెక్టర్ కె.వెట్రి సెల్వి

**ప్రభాతవార, జులై4:** పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధానికి ప్రతీ కార్యాలయంలోనూ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం మహిళలపై లైంగిక వేధింపులు నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై మహిళా శిశు సంక్షేమశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రయంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లా డుతూ కార్యాలయాలలో పనిచేసే మహిళలు ఇంటివద్ద బయలుదేరిన దగ్గర నుండి కార్యాలయం చేరుకొని విధులు నిర్వర్తించి అనంతరం ఇంటికి వెళ్ళే వరకు ఎన్నో విధాలుగా వేధింపులకు గురవు తున్నారన్నారు. మహిళల హక్కుల పరిరక్షణలో భాగంగా పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించడానికి 2013వ సంవత్సరంలో ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. చట్టం అమలులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ మహిళలపై లైంగిక వేధింపులు నిరోధక కమిటీలు నలుగురు సభ్యులతో ఏర్పాటుచేయాలని వారిలో కనీసం ఇద్దరు మహిళలను కూడా సభ్యులుగా నియమిం చాలన్నారు. కార్యాలయాలలో మహి ళలపై లైంగిక వేధింపులు జరిగే వారిపై తీవ్రమైన చర్యలుంటాయన్నారు. పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నివారణ చట్టంపై మహిళలకు స్పష్టమైన అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ చట్టం అమలుకు సంబంధించి చట్టం పరిధిలోకి వచ్చే అంశాలు, ఫిర్యాదు ఎవరికీ ఏ విధంగా చేయాలి, బాధ్యత మహిళల నుండి ఫిర్యాదు తీసుకోవడం, ఫిర్యాదుపై తదుపరి చర్యలు, ఫిర్యాదుపై విచారణకు కమిటీని ఏర్పాటేచేసి విచారణ అనంతరం వేధింపులు చేసిన వ్యక్తిపై తీసుకోవలసిన చర్యలపై నివేధిక అందిం చడం ఫిర్యాదు దారులలో ఆత్మస్థైర్యం కలిగించడం తదితర చర్యలపై కమిటీ సభ్యు లకు, ఉగ్యోగులకు అవగాహన కలిగిం చాలన్నారు. బాధిత మహిళలకు న్యాయం జరిగేలా సంబంధిత కమి టీలు





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పనిచేయాలన్నారు. కార్యాలయాలలో పనిచేసే మహిళలు ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వర్తించే వాతా వరణాన్ని కార్యాలయంలో కలిగించేందుకు కమిటీలు కృషి చేయాలన్నారు. అదనపు ఎస్పీ స్వరూపరాణి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధిం పులపై వేధింపులపై భారతీయ శిక్షాస్మృతిలో చట్టాలను వివరించారు. ఈ సందర్భంగా సదరు చట్టం అమలుపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ముద్రించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. పోస్టర్‌ను ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలోనూ ప్రదర్శనకు ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, ఆర్డీఓ ఎస్ఎస్‌కె. ఖాజావలి, డిఆర్‌డిఏ పీడీ ఆర్. విజయరాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి. ప్రకాశరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారి నాగరాణి, ఐసిడిఎస్ పీడీ పద్మావతి, జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, డిఐఓ డా. నాగేశ్వర రావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకట కృష్ణ, నగరపాలక సంస్థ వైద్యాధికారి డా. మాలతీపాల్గొన్నారు.

# నేటి నుంచి గుంతకల్లు-రాయచూర్ డెమో రైలు వేళల మార్పు

**గుంతకల్లు రైల్వే, జులై 04 ప్రభాతవార్త:** అనంతపురం, కర్నూలు జిల్లాల మీదుగా కర్ణాటకలోని రాయచూర్‌ల మధ్య ప్రతిరోజు తిరిగే డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసు వేళలను శుక్రవారం (నేటి) నుంచి సవరించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతిరోజు సాయంత్రం 6:50 గంటలకు గుంతకల్లు నుంచి బయల్దేరే నెంబర్07799 డెమోప్రత్యేక పాసింజర్ రైలు మొలగవల్లి 07:19/20, నగరూర్ 07:34/35, ఆధోని 07:43/45, కుప్పగల్లు 07:59/8:00, కోసిగి 08:14/15, మంత్రాలయ రోడ్డు 08:28/30, హనుమాన్ పుర 08:36/37, మట్‌మారి 08:49/50, మ్రి చెట్బాల్ 8:59/09:00, రాయ్‌చూర్‌కు రాత్రి 9:50 గంటలకు చేరుకుంటుంది.

## స్వామివారి చెంత ఇఒగా పనిచేసే భాగ్యం కలగలేదు

### - తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు శ్రీనివాసరాజు



**తిరుమల, జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** దేవుడిపట్ల భక్తివిశ్వాసాలు... భక్తులకుతనవంతూగాసంతృప్తికర సేవలందించిన అనుభవం ఉందని, మరోసారి పుణ్యక్షేత్రం తిరుమలలో టిటిడిలో ఇఒగా పనిచేసే అవకాశం వస్తుందని భావించానని తెలంగాణా ప్రభుత్వ సలహాదారుడు కెఎస్ శ్రీనివాసరాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే స్వామివారి చెంత ఇఒగా పనిచేసే అవకాశం రాకపోవడం తనకు ఆ భాగ్యం లేకపోవడమే కారణంగా భావిస్తున్నానన్నారు. శ్రీవారి భక్తుల పట్ల ప్రేమానురాగాలతో సేవ లందించినపుడే స్వామివారికి కూడా తాము కృతజ్ఞులుగా ఉంటామన్నారు. భక్తుల్లోనే భగవంతుని చూడాలన్నారు. ఆత్మసంతృప్తితో సేవలందించినవారమవుతామన్నారు. తాను కొందరి వాడిగా కొందరు అపోహలు కల్పిస్తున్నారని, అది తప్పు అని తాను అందరివాడిననే ప్రజలు కూడా నమ్ముతారన్నారు. అపోహలు ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. తెలంగాణా ప్రభుత్వసలహాదారుడుగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి కెఎస్ శ్రీనివాసరాజు కుటుంబంతో కలసి గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

### - తిరుమలలో ప్రముఖులు





**తిరుమల, జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణా ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌బాబు, శ్రీజడైరీ అడిషన్ సెక్రటరీ వర్షజోషి సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పోలవరం ప్రాజెక్టును ఎటిఎంలా వాడుకున్న ప్రభుత్వాలు!

## - డబుల్ డయాఫ్రమ్ వాల్ నిర్మించకపోతే భవిష్యత్తులో ప్రమాదం: మాజీ ఎంపి జివి హార్షకుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 4, ప్రభాతవార్త :** పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి, ప్రపంచంలో అతిపెద్ద లోతైన పోలవరం ప్రాజెక్టును ప్రభుత్వంలోని పెద్దలు ఏటిఎంలా వాడుకున్నారని మాజీ ఎంపి జివి హార్షకుమార్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజీ ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో అన్ని ప్రాజెక్టులు రాతి పొరలపై నిర్మించారని తెలిపారు. 1964లోనే నాగార్జున సాగర్ డ్యాం నిర్మించి విజయం సాధించామని తెలిపారు. డ్యాములు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నిర్విరామంగా నిర్మించిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా రాష్ట్రాలకు కుడి ఎడమ కాలువల ద్వారా లక్షలాది ఎకరాలకు నీరు అందిస్తుందని



తెలిపారు. గోదావరి నదిపై ధవళేశ్వరంలో ప్రాజెక్టు నిర్మించి అనంతరం ఆనకట్ట (బ్యారేజ్) కట్టారని తెలిపారు. ఈ ఆనకట్ట ద్వారా తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు త్రాగు సాగునీరు అందించడంతో పాటు విశాఖ జిల్లాకు మద్రాస్ రాష్ట్రానికి నీళ్ల అందిస్తున్నారని తెలిపారు. 1990లో వడ్డీ వీరభద్రరావు పోలవరం ప్రాజెక్టు కట్టాలని ఉద్యమం చేశారని తెలిపారు. 2004లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పోలవరం ప్రాజెక్టుకు అంకు రార్పణం చేశారని అన్నారు. 2005లో ఆయన ప్రాజెక్టును కాంట్రాక్టర్లకు ముందుగా నగదు చెల్లించి పనులు మొదలుపెట్టే కార్యక్రమం చేప ట్టారని తెలిపారు. 2014లో రాష్ట్రం విడిపో వడంతో కాలువల నిర్మాణ సంస్థలకు అప్పగిం చారని తెలిపారు. ప్రాజెక్టు ఇసుక పొరలపై నిర్మాణం చేపట్టారని తెలిపారు. 30 క్యూ సెక్కుల నీరు నెలలు చేసే సామర్థ్యంతో అంచనా వేస్తే దానిని 50 లక్షల క్యూసెక్కుల నీరు నిలువ శేష సామర్థ్యంతో నిర్మాణం చేపట్టారని అన్నారు. ఇంత కష్టతరమైన డ్యామ్ నిర్మాణానికి డబుల్ డయాఫ్రమ్ వాల్ నిర్మించాలి ఖర్చు మిగుల్చుకోవడం కోసం ఒక్కటే డయాఫ్రమ్ వాల్ నిర్మించారని ఇప్పుడు కొట్టుకుపోయిందన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బికాం జనరల్ కోర్సు తొలగింపు

**విజయవాడ, జూలై4, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బీకాం జనరల్ కోర్సు ఇక విద్యార్ధులకు అందుబాటులో ఉండదు. సీఏ చదువుకోవాలనే వారికి ఒక రకంగా ఈ నిర్ణయం నిరాశే., ప్రభుత్వ కళాశాలలో ఈ డిగ్రీ కోర్సును ఉన్నత విద్యాశాఖ నిలిపివేసింది. అంటే ఒకప్పటి బికాం కోర్సు ఉండదు. అయితే బీకాం కంప్యూటర్స్ అందుబాటులో ఉంటుంది, ఈ కోర్సును బికాంలో నిర్వహించేలా ఉన్నత విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. స్వయంప్రతిపత్తి కళాశాలల్లో రెండు కోర్సులు నిర్వహిస్తుండగా ఇతర కళాశాలల్లో బీకాం కంప్యూటర్ కోర్సు ఒక్కటే అమలు చేయాలని ఆదేశించింది. ప్రవేశాలు తక్కువగా ఉంటున్నందున ఒక్క కోర్సు మాత్రమే నిర్వహించాలని పేర్కొంది. రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు 169 ఉండగా స్వయంప్రతిపత్తి కళాశాలలు 21 ఉన్నాయి. సీఏ చేయాలనుకున్న వారు బీకాం జనరల్‌లోనే ప్రవేశాలు పొందుతారని, కొత్తగా ఈ కోర్సులో వచ్చిన మార్పుల కారణంగా జీఎస్టీ, ఈ-ఫైలింగ్ వంటి అంశాలపై పాఠ్యాంశాలు ఉన్నాయని ఆధ్యాపకులు పేర్కొంటున్నారు.

# హైకోర్టులో జిపి, ఎజిపిల నియామకం

**విజయవాడ, జూలై 4, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తరపున హైకోర్టులో వాదనలు వినిపించేందుకు ఆరుగురు ప్రభుత్వ న్యాయవా దులు, 14 మంది సహాయ ప్రభుత్వ న్యాయవా దులు నియమితులయ్యారు. వీరి నియామకా నికి సంబంధించి న్యాయశాఖ కార్య దర్శి వి. సునీత బుధవారం వేర్వేరుగా జీఓలు జారీ చేశారు. జీపీలుగా నియమితులైన వా రిలో న్యాయవా దులు గుజ్జర్లపూడి రాజు, జె. దిలీప్‌కుమార్, నాగూరు నాగరాజు, యెలిశెట్టి సోమరాజు, కేఎం కృష్ణారెడ్డి, పొన్నూరు వెంకట సాయి కృష్ణ ఉన్నా రు. జి. ప్రశాంఐ కజు లూరి ప్రియాంక లక్ష్మి, పొట్లూరి సుదీ ప్తి పెనుమాక అజ య్‌బాబు, సీవని సతీష్‌కుమార్, చిన్నా ల ప్రవీణ్, ఎస్. శరత్ కుమార్, గడికోట దివ్యతేజ, ఎ సాయి రోహిత్, నియ మితు ల య్యారు.

VMRDA
**విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ**

**పత్రికా ప్రకటన**

**11021/47/2024 (2482400), తేది. 03-07-2024**

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీ రవి ప్రసాద్ తాళ్లూరు, విజయనగరం జిల్లా, భోగాపురం మండలం, పోలిపల్లి గ్రామం నందలి సర్వే సంఖ్య 347/17P & 348/3P ఎకరములు 1.7851 సెంట్లు గల భూమిని లేఔట్ నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి. నెం.1167/0028/LP/VMRDA/2024 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

వార్త

స్వార్థం కోసం జీవించే వ్యక్తి, తన మరణం ద్వారా ప్రపంచానికి లాభాన్ని చేకూరుస్తాడు.

-టెర్టుల్లియన్


# మంచం పట్టిన గిరిజనం!

గిరిజన సంక్షేమం,అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని, యేటా దేశవ్యాప్తంగా వేలాది కోట్లు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి.వైద్య సదుపాయాల మాట అటుంచి కడుపు నిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులకు కంటిచూపు మందగించి క్రమేణా అంధులుగా మారుతున్నారనే వార్తలు చూసి ఆవేదన చెందని ప్రజాస్వామ్యవాదులు ఉండరు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాది మంది బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో అంధులుగా మారుతున్నారనే సమాచారం ఆందోళన కలిగిస్తున్నది. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటిమానవుడు చేస్తున్న దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడం లేదనేది పాలక పెద్దలకు తెలియందికాదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా వారికోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు (ఐటిడిఎ)లు ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ వేలాది గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఎర్రబస్సు ఎక్కనివారే కాదు కనీసం ఈనాటి వరకు చూడనివారు ఎందరో ఉన్నారు. గిరిజన అభ్యుదయం, సంక్షేమం అంటూ వేదికలెక్కి ఎన్నిఉపన్యాసాలిచ్చినా, ఓట్లకోసం పాకులాడుతున్నారే తప్ప వాస్తవంగా గిరిజనులకు కనీస సదుపాయం కల్పించడంలో చిత్తశుద్ధి చూపలేకపోతున్నారు. మిగిలిన వాటి మాట ఎలాఉన్నా వైద్యం విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని చెప్పొచ్చు. ఎండాకాలం పోయి వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో పాతనీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల మలేరియా, డెంగ్యూ, వంటి వ్యాధులు విజృంభించడం వందలాది మంది అసువులు బాయడం యేటా సర్వసాధారణమైంది. అంతేకాదు ఎప్పటికప్పుడు రకరకాల కొత్త జబ్బులు కూడా గిరిజన గ్రామాలపై దాడి చేస్తున్నాయి. మొన్న ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా రక్కసి కూడా గిరిజన ప్రాంతాల్లో తన ప్రతాపాన్ని చూపింది. ఈ యేడాది కూడా రకరకాల విషజ్వరాలతో గిరిజన ప్రాంతాలు విలవిల్లాడుతున్నాయి. గిరిజనులు ఎన్ని ఇక్కట్లుపడుతున్నా రాజకీయాల అవసరాల కోసమే తపన పడుతున్నారు తప్ప త్రికరణశుద్ధిగా వారి అభ్యున్నతికి ప్రయత్నాలు చేయడం లేదనేది అందరికీ తెలిసిందే. ప్రతిపక్షంలోఉన్న నాయకులు గిరిజన ప్రాంతాలకు వెళ్లి వారిని కలుసుకొని పరామర్శించడం, అలాగే అధికారంలో ఉన్నవారు అంతగా పట్టించుకోవడం పరిపాటిగా మారిపోయింది. గతంలో గిరిజన ప్రాంతాల్లో ప్రజ్వరిల్లిన విషజ్వరాలకు బలైన గిరిపుత్రుల గురించి మీడియా ఎన్నోసార్లు ఎలుగెత్తిచాటాయి. అవన్నీ అభూత కల్పనలేనని మీడియాపైనే ఆనాటి పాలకులు విమర్శలు గుప్పించారు.అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్ననేతలు చేసిన హడావుడి అంతాఇంతా కాదు. తాము అధికారంలోకి వచ్చి గిరిజన ప్రాంతాల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని హామీలిచ్చారు. అధికారంలోకి రాగానే పాతనేతలు పాతపాటలే పాడుతున్నారు. ఇతర విషయాలు ఎలా వున్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలు నిర్లక్ష్యం చేయడం ఏ మాత్రం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయంలోప్రత్యేక శ్రద్ధ వహించి కనీసం వారికి కేటాయించిన నిధులువారికే అందేలా చూడడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారు. గతంలో గిరిజనులకు కేటాయించిన నిధులు గిరిజనేతరులకు తరలిస్తున్నారనే ఆరోపణలు రావడం, అందులో కొంతమేరకు నిజం ఉండడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1970లో సాంఘిక సంక్షేమశాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీమ్‌రావ్‌ను తొలి సంక్షేమశాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలనపడి ఉన్న హేమండార్ఫ్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు. అందులో భాగంగానే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు ఏర్పాటు చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏల ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించడం ప్రారంభించారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను పెద్దఎత్తున నియమించారు. కానీ వారిని అక్కడికి పంపడంలో నేటికీ అంతగా సఫలీకృతంకాలేకపోతున్నారు.దీనికితోడు సరఫరా అవుతున్న మందుల్లో అధికశాతం నాసిరకం ఉండడంతో రోగాలు తగ్గక నమ్మకం సన్నగిల్లి గిరిజనులు నాటువైద్యంవైపు మొగ్గుచూపుతున్నారు. ఇప్పటికీ పసర్లతో వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకోవడమే కాదు కొన్నిసార్లు ప్రాణాలకు కూడా ముప్పు తెచ్చుకుంటున్నారు. దేశవ్యాప్తంగా కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. 2011 లెక్కల ప్రకారం దేశంలో పదకొండు కోట్ల మంది గిరిజనులున్నారు.గిరిజన ప్రాంతాల్లో మలేరియా నియంత్రణ, పోషకాహారలోపం, శిశుమరణాలు, మానసిక ఆరోగ్యసమస్యలు, కుటుంబ నియంత్రణ వ్యసనాలు, ఆరోగ్యంపై అవగాహన పెంపు వంటివాటిపై అభయబంగ్ కమిటీ చేసిన సిఫారసులను అమలుకు ఇప్పటికైనా పాలకులు దృష్టిపెట్టాలి.



లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.

రామకృష్ణ పరమహంస



మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మన కున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించు కోరాదు.

ఫిలిప్ మాసింగర్

## ప్రజావాక్కు



### విషాదానికి బాధ్యులెవరు?

యూపిలో జరిగిన తొక్కిసలాటలో 120మందికిపైగా అమాయక ప్రజలు మృతి చెందడం విచారకరం. దీనికి బాధ్యత ఎవరిది?అటువంటి సభలకు అనుమతి ఇచ్చింది ఎవరు? ఆ సదరు బాబా జరిగిన ఘోరానికి బాధ్యత వహిస్తారా?పోయిన ప్రాణాలను తిరిగిఇవ్వగలరా? ప్రజల విశ్వాసాలపై నమ్మకాలపై ఉన్న ప్రేమ వారి ప్రాణాలపై లేదా? వారికి కనీస సదుపాయాలు లేకుండా ఇష్టానుసారంగా, వేలాదిమంది భక్తులను ఎలా రప్పించారు. ఇకనైనాఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలి. ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలి. సభలకు తగిన వసతులు కల్పించి ఆపై ప్రవచనాలు చెప్పాలి. ఇటువంటి దురదృష్ట సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### మత్స్యరాశులకు ముప్పు

సముద్రవ్యర్థాలు మత్స్యరాశులకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు, బోటు ఆపరేటర్లు తమ వెంట తీసుకెళ్లే ప్లాస్టిక్ వ్యర్థాలు, తెగిన వలలను సముద్రజలాల్లోనే పడేస్తున్నారు. నీటిపై తేలియాడేపాలిథిన్ సంచులు,ప్లాస్టిక్ సీసాలు,వలలు ముక్కలు సముద్ర జీవులకు శాపంగా మారుతున్నాయి. తెగిన వలల్లో చిక్కుకొని తాబేళ్లు,పీతలు, చేపలువంటి జీవరాశులు మృత్యువాతపడుతున్నాయి. సముద్ర వ్యర్థాల కారణంగా మత్స్య సంపద ఐదుశాతం మేర తగ్గే అవకాశం ఉంది. సముద్ర తీర ప్రాంతానికి కొట్టుక పర్యాటకులు సముద్ర కాలుష్య నివారణకు బాధ్యతగా వ్యవహరించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆగిపోయిన పింఛన్ల మాటేమిటి?

ఆంధ్రప్రదేశ్‌లో ఏడువేల పింఛను ఇవ్వడం అపూర్వం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున చేయలేదు. ప్రభుత్వంఅర్హులైన అందరికీ పింఛన్అందిస్తోంది. బాగానే ఉంది. మరి పింఛన్ అర్హత ఉండి గతంలో కొన్ని నెలల పాటు తీసుకోకపోయిన వారిపింఛన్ ఆగిపోయింది. అటువంటి వారికి ఏ నిబంధన లేకుండా పునరుద్ధరించాలి. చాలామంది అనారోగ్యంతో, లేకపోతే ఊర్లో ఉండకపోవడంతో వారి పింఛన్లు బ్లాక్ అయ్యాయి. పింఛన్ ఐడి ఉన్న వాళ్లను అర్హులుగా చేయాలి.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

### కొత్త చట్టాలతో న్యాయం జరిగేనా?

కొత్త చట్టాలతో న్యాయం జరిగేనా అనేది మంచి అనుమానం రేకెత్తించింది. బ్రిటిష్‌కాలం నాటిచట్టాలు మార్చి స్వదేశీ చట్టాలతో కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పు తెచ్చింది. ఇవి ఎంతవరకు ప్రజలకు న్యాయం చేస్తాయో ముందు ముందు తెలుస్తుంది. కానీ వైద్య వృత్తిలో ఉన్న వైద్యులకు మాత్రం ఆ చట్టంమెడమీద కత్తిలాగ ఉంది. సమాజంలో జరిగే నేర హత్యలకు, డాక్టర్ చికిత్ససమయంలో జరిగిన మరణాలకు ఎలాంటి బేధం ఈ కొత్త చట్టంలో లేదు. అది కూడా హత్యలాగ చట్టం చూస్తుంది. కానీ శిక్ష వేరు. ఏ వైద్యుడు అయినా రోగి రోగాన్ని నయం చేయడానికి ప్రయత్నించి ప్రాణం నిలబెడతాడు. ఈ సేవలోఎంతప్రయత్నం చేసినప్పటికీ అనుకోకుండా వివిధ కారణాలవల్ల మరణం సంభవిస్తే అది హత్య ఎలావుతుంది?ఒకవేళ ఏదైనా నిర్లక్ష్యం ఫిర్యాదు ఉంటే ఒక నిపుణుల కమిటీ ఏర్పరచి వారి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవచ్చు. కానీ హత్యగా పరిగణించవద్దు. కానీ ఈ విషయం కొత్త చట్టంలో లేదు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరివీధి, నల్గొండ

### ధరలు తగ్గించాలి

నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు.ఒకపక్క ఇంటిఅద్దెలు,మరోపక్క పిల్లల చదువులు, ఇంకోపక్క అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు.ఇక గ్రామాల్లో ఉపాధి లేక నగరాలకు వలసొచ్చిన వేతనజీవులు అధికధరలతో పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గతంలో రేషన్ దుకాణాల్లో కొన్నిసరుకులు అందచేసే వారు కాగా,గత కొన్ని నెలలుగా కేవలం బియ్యంమాత్రమే ఇస్తున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర సరుకుల ధరలను తగ్గించేందుకు కృషి చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అవగాహన కల్పించాలి

మనిషి ఎవరైనా జీవిత కాలంలో కలిగితే ధనం లేక సేవను దానంచేయగలరు.లేదామరణాంతరం దేహంలోఏదైనా భాగం, లేదా పూర్తి దేహం దానం చేయడం ఒక అపూర్వ త్యాగం. ప్రమాదాల్లో అవయవాలు దెబ్బతిన్నవారికి వేరొకరి అవయవం ద్వారా జీవించడం వైద్యుల ప్రతిభ, దానంచేసిన వ్యక్తి గొప్పతనం.సరైన సమయంలో దొరక్క ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. రోగి బంధువులకు అవగాహన కలిగించడం, అవసరాన్ని ప్రజల్లో చైతన్యం కలిగించడం సామాజిక బాధ్యత.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ముఖ్యమంత్రుల సమావేశం శుభసూచకమే

**భద్రాచలం టీన్ గార్బేజ్ వేయడానికి కూడా స్థలం లేని విధంగా ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న మండలాలు తీసుకున్నారని అందువల్ల ఆ సమస్య ఈ ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కరింపబడాలని వారి బిఆర్ఎస్ పార్టీ తరపున కోరారు. ఎప్పుడో పదేళ్ల కిందట కేంద్రం పరిష్కరించిన సమస్య (ఏడు మండలాలు కలపడం పోలవరం ప్రాజెక్టుతో ముడిపడి ఉంది) ఇప్పుడు ఏ విధంగా తిరగదోడటం జరుగుతుందో అంతుచిక్కటం లేదు. ఏది ఏమైనప్పటికిని ఇరు పక్షాల ముఖ్యమంత్రులు చర్చలద్వారా అప్పులు, ఆస్తుల పంపకాలతోబాటు జలాల పంపిణీని ఒక కొలిక్కితెస్తే రెండు రాష్ట్రాలకు మంచి జరిగినట్లవుతుంది. ఏ విధంగా ఇద్దరు నాయకులు ఈ విషయంలో ముందడుగు వేస్తారో వేచి చూడక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

చాలా రోజుల తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జులై 6వ తారీఖున కలవడానికి నిర్ణయించుకోవడం తెలుగు ప్రజలకు మంచి పరిణామంగా భావించక తప్పదు. రెండు తెలుగు రాష్ట్రాలు భౌతికంగా విడిపోయినా మానసికంగా తెలుగువారు కలిసి ఉన్నట్లే లెక్క. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజకీయంగా ఒకప్పుడు బాగా కలిసివున్న వారే! ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు వారిద్దరిదీ గురుశిష్య సంబంధం అని చాలా మంది ప్రస్తావిస్తున్నా, రాజకీయంగా తెలుగుదేశం పార్టీ నుంచి రేవంత్‌రెడ్డి విడిపోయిన తర్వాత తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని తెలంగాణలో సంపాదించుకున్నారు. చంద్రబాబుకు దీటుగా ముఖ్యమంత్రి స్థానంలోకి తెలంగాణలో ఎదిగిన రేవంత్‌రెడ్డి నిర్దిష్టమైన ప్రణాళికతో ముఖ్యమంత్రిని కావాలనే ఏకైక లక్ష్యంతో అలుపెరుగని వీరుడిగా ఆ స్థానాన్ని దక్కించుకోగలిగారు. ఇప్పుడిప్పుడే ఢక్కామొక్కీలను చవిచూస్తున్న యువ నాయకుడు ఎందరో పెద్ద పెద్ద నాయకులకు పుట్టినిల్లు అయిన కాంగ్రెస్‌లో ప్రవేశించి అతి తక్కువ సమయంలోనే గుర్తింపు తెచ్చుకొని, సీనియర్ నాయకులు అసూయపడే విధంగా ముఖ్యమంత్రి స్థానాన్ని పొందటం అద్భుతం అని చెప్పుకోకతప్పదు. ముఖ్యమంత్రిగా పట్టువిడుపులతో పాటు వినయం, స్నేహం, రాజకీయ చతురత అవసరమొస్తే వెరపులేని తెంపరితనం ప్రదర్శిస్తున్న రేవంత్‌రెడ్డి తెలంగాణా కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఎదురులేని నాయకుడిగానే స్థానం సంపాదించుకున్న మాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిది సుదీర్ఘ రాజకీయ జీవితం. ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు జయాపజయాలు, విజయాలతోపాటు అవమానాలు ఎదుర్కొన్న అసాధారణ రాజకీయ నాయకుడు చంద్రబాబు. రాజకీయంగా 'ఫినిష్' అనుకున్నప్పుడే 'ఫినిక్స్'లా అందరూ ఆశ్చర్యపడే రీతిలో లేవగలిగే నిజమైన రాజకీయ దురంధరుడు! చంద్రబాబు తెలంగాణలో రేవంత్‌రెడ్డి ఉన్నప్పుడే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి కావటం శుభపరిణామంగా తెలుగువారి అభ్యున్నతిని కోరేవారు భావిస్తున్నారు. జులై ఆరున వారిద్దరూ కలిసినప్పుడు చర్చకు వచ్చే విషయాలు చాలా ఉన్నాయి. చాలా సంవత్సరాలు అంటే విడిపోయిన తర్వాత పదేళ్ల నుంచి కొరుకుడు పడని, పరిష్కరించబడని సమస్యలుగానే ఉన్నాయి.మొదటిది ఆస్తులు-అప్పుల పంపకం.విడిపోయినప్పుడు కుటుంబ సభ్యుల మధ్య వచ్చే సమస్యలాంటిదే రాష్ట్రాలు విడిపోయినప్పుడు ఈ సమస్య వచ్చిపడింది. షెడ్యూల్ తొమ్మిది, పదిలో సంస్థల పంపకం ముఖ్య సమస్యగా మారింది. షెడ్యూల్ తొమ్మిది కింద 91, షెడ్యూల్ పది కింద 142 సంస్థలను పంచుకోవాలి. (ఎ.పి రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం) ఇవికాక 12 మరికొన్ని సంస్థ



లు ఈ యాక్ట్‌లో పేర్కొనబడనవి కూడా ఉన్నాయి పంపకాలకు సుమారు 1.42 లక్షల కోట్లు విలువైన సంస్థలుగా ఎపి ప్రభుత్వం విలువకట్టింది. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇది కేవలం 'నోషనల్ విలువ మాత్రమే' అసలైన విలువ తక్కువని చెబుతున్నది. ఈ సందర్భంగా వేసిన షీలాబేడీ కమిటీ 91 సంస్థలలో 89 సంస్థల పంపకాల విషయంలో కొన్ని ప్రతిపాదనలు సమర్పించింది. కానీ వాటి విషయంలో రెండు రాష్ట్రాలూ ఒక నిర్ణయానికి రాలేకపోయినాయి. ఎపి ప్రభుత్వం ఆమె సూచనలను తు.చ తప్పకుండా ఒప్పుకోవాలని చెబుతుంటే రీఆర్గనైజేషన్ యాక్ట్‌కు విరుద్ధంగా ఆ సూచనలు ఉన్నాయని అందుకు ఒప్పుకోము అని తెలంగాణా ప్రభుత్వం చెబుతున్నది. పవర్ బకాయిల విషయంలో కూడా రెండు ప్రభుత్వాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. ఎవరు ఎంత చెల్లించాలన్న విషయంలో మల్లగుల్లాలు పడుతూనే ఉన్నాయి. కేంద్రహోంమంత్రిత్వ శాఖ ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం 6,740 కోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించింది. కృష్ణా, గోదావరి నదుల జలాలను పంచుకోవటంలో కొంత భేదాభిప్రాయాలున్నా, ఇరుపక్షాలు కొన్ని విషయాల్లో ఈ సందర్భంగా ఒడంబడికలు తమంతట తామే చేసుకున్నాయి. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ బైఫర్కేషన్ విషయంలో కేంద్ర హోం మినిస్ట్రీ సమస్యను పరిష్కరించగలిగింది. 12.5 లక్షల ఉద్యోగస్తులను పంచుకోవడం, కమల్‌నాథన్ కమిటీ సూచనల మేరకు జరిగింది. కొద్దిమంది ఉద్యోగస్తుల పంపకం మాత్రమే మిగిలి ఉంది. ఇద్దరు ముఖ్యమంత్రుల మీటింగ్ మంచి వాతావరణంలో జరిగే అవకాశం ఉన్నప్పటికినీ, వారు కలవబోయే ముందు పూర్వ తెలంగాణ మంత్రి హరీష్‌రావు ఒక ప్రధాన విషయాన్ని వారి ముందుఉంచారు. ఏడు మండలాలు, లోయర్ సీలేరు, విభజన చేసినప్పుడు కలిపినవి తిరిగి రేవంత్‌రెడ్డి వెనక్కి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. ఏడు మండలాలు (తెలంగాణకు చెందినవి) 460 ఎమ్‌డబ్ల్యు లోయర్ సీలేరు హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు మే 29, 2014లో ఆర్డినెన్సు ద్వారా ఎపిలో కలపటం జరిగింది. అప్పట్లోనే సియం ఎల్కే చంద్రశేఖర్‌రావు గట్టిగా ఈ చర్యను వ్యతిరేకించారని, తెలంగాణకు నష్టం జరిగే రీతిలో ఆర్డినెన్సు తేవటం వల్ల మే30 నాడే తెలంగాణ బంద్‌కు పిలుపు ఇచ్చి తమ వ్యతిరేకతను వెల్లడించారని హరీష్‌రావు పత్రికలవారికి చెప్పటం జరిగింది. ఎన్‌డియే కూటమిలో టిడిపి భాగస్వామి కాబట్టి ఎపి ముఖ్యమంత్రి ఆవిధంగా కేంద్రాన్ని ఒప్పించి తెలంగాణకు మేలు చేకూర్చాలని కూడా ఆయనమీడియా సమక్షంలో కోరారు. భద్రాచలం టీన్ గార్బేజ్ వేయడానికి కూడా స్థలం లేని విధంగా ఆ చుట్టుపక్కల గ్రామాలు ఉన్న మండలాలు తీసుకున్నారని అందువల్ల ఆ సమస్య ఈ ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కరింపబడాలని వారి బిఆర్ఎస్ పార్టీ తరపున కోరారు. ఎప్పుడో పదేళ్ల కిందట కేంద్రం పరిష్కరించిన సమస్య (ఏడు మండలాలు కలపడం పోలవరం ప్రాజెక్టుతో ముడిపడి ఉంది) ఇప్పుడు ఏ విధంగా తిరగదోడటం జరుగుతుందో అంతుచిక్కటం లేదు. ఏది ఏమైనప్పటికిని ఇరు పక్షాల ముఖ్యమంత్రులు చర్చలద్వారా అప్పులు, ఆస్తుల పంపకాలతోబాటు జలాల పంపిణీని ఒక కొలిక్కి తెస్తే రెండు రాష్ట్రాలకు మంచి జరిగినట్లవుతుంది. ఏ విధంగా ఇద్దరు నాయకులు ఈ విషయంలో ముందడుగు వేస్తారో వేచి చూడక తప్పదు. ●

# సూడాన్‌లో కరవుకు బాధ్యులెవరు?

డి.జె.మోహనరావు

తిననడానికి తిండి దొరకక చెట్ల ఆకులను తింటున్న మనుషులు. సూడాన్ దేశంలో ప్రస్తుతం వాస్తవ పరిస్థితికి నిదర్శనం. దీనికి కారణం ఇద్దరు వ్యక్తుల మధ్య ఆధిపత్యపోరు. వీరిలో ఒకరు సూడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్‌ఫత్తా బుర్హాన్ కాగా, మరొకరు ర్యాపిడ్‌సపోర్ట్ ఫోర్స్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్యపోరు ఏప్రిల్ 2023లో పెద్దఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరవు కోరల్లో చిక్కడానికి కారణమయింది. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత పద్నాలుగు నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతోపాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్,ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరవు తాండవిస్తుంది. వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డుస్థాయిలో పెరిగింది. ఊహాతీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్రస్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజు లక్షలాది నప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి. ఆహార మార్కెట్లు ఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలుశక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలు పండించగల ప్రజల సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది. దక్షిణ సూడాన్‌లో అవసరాలుఎక్కువగా ఉన్నాయి.ప్రజల ఆదాయాలపై ప్రభావంచూపింది. సూడాన్ 'బ్రెడ్ బాస్కెట్', అల్‌జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడం వలన ఐదులక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. గత సంవత్సరంలో చాద్‌కు వచ్చిన ఆరు లక్షలతో కలుపుకొని చాలా మంది ప్రజలు సూడాన్ నుండి పొరుగు దేశాలకు పారిపోయారు. ఇప్పుడు సూడాన్ పొరుగు దేశాలు పెరుగుతున్న శరణార్థుల సంక్షోభం, సరిహద్దుల్లో సంఘర్షణల ప్రమాదం రెండింటినీ ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచంలో ఏయే దేశాలలో మానవతా సంక్షోభాలు ఎక్కువగా ఎదుర్కొనే అవకాశాల్ని విశ్లేషించే అంతర్జాతీయ రెస్క్యూ కమిటీ ఎమర్జెన్సీ వాచ్ లిస్టులో సూడాన్ మొదటి స్థానంలో ఉంది.సూడాన్లో పెరుగుతున్న సంఘర్షణ, సామూహిక స్థానభ్రంశం, ఆర్థిక సంక్షోభం, ఆరోగ్యసంరక్షణ సేవల పతనం కారణంగా సూడాన్ అగ్రస్థానంలో నిలవడానికి కారణాలుగా ఉన్నాయి. సూడాన్ సంఘర్షణకు ముందే దీర్ఘకాలిక రాజకీయ అస్థిరత, ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా 1.58 కోట్ల మందికి మానవతాసహాయం అవసరమైంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్యసూడాన్ జనాభాలో (2.50 కోట్ల) సగానికిపైగా అవసరంలో ఉన్నారు. ఏప్రిల్ 2023నుండి జరిగిన క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమఇళ్లను వదిలిపారిపోయేలా చేసింది. జూన్ 2024 నాటికి స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య దాదాపు 1.2 కోట్లకు చేరుకుంది. సంఘర్షణ చెలరేగడానికి ముందే విపరీతమైన వాతావరణ షాక్‌లు, సామాజిక,రాజకీయ అశాంతి, పేదరికం, ఆకలి, పెరుగుతున్న ఆహార ధరల కారణంగా సూడాన్ ఇప్పటికే మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ క్లాసిఫికేషన్ గణాంకాల ప్రకారం సూడాన్‌లో 1.64 కోట్ల మంది పిల్లలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. వీరిసంఖ్య గత ఆరు నెలల్లో రెట్టింపు అయింది. దాదాపు 75 శాతం మంది పిల్లలు ఇప్పుడు రోజువారీ ఆకలితో అలమటిస్తున్నారు. పిల్లల్లో పోషకాహార లోపం ఎక్కువగా ఉంది. సుమారు 25 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు. సేవ్ ది చిల్డ్రన్ అంచనా ప్రకారం ఇది డిసెంబర్‌లో 83.36 లక్షల నుండి 1.635 కోట్ల మంది పిల్లలకు పెరిగింది. తగినంత ఆహారం లేకపోవడం పోషకాహార లోపానికి దారితీస్తుంది. ఇది పిల్లల ఆరోగ్యం అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపించడమే కాకుండా కొన్ని పరిస్థితుల్లో చావుకు కూడా కారణం కావచ్చు.సూడాన్ దేశవ్యాప్తంగా గ్రేటర్ డార్ఫర్, సౌత్ నార్త్ కోర్డోఫాన్, బ్లూనైల్, అల్జజీరా, ఖార్టూమ్‌లతోసహా పది ప్రాంతాలలో 7.55 లక్షల ప్రజలు ఐదవ దశ విపత్తు పరిస్థితుల్లో ఉన్నారని ఐపిసి చెప్తుంది. ఈ పద్నాలుగు ప్రాంతాలలో నివాసితులు, యుద్ధబాధితులు, శరణార్థులను కరవు ప్రమాదం బెదిరిస్తుంది. వీరిలో 3.55 లక్షల మంది పిల్లలు ఉంటారని సేవ్ ది చిల్డ్రన్ అంచనా వేసింది. సూడాన్లో కరవు నివారణకు అంతర్జాతీయ సమాజం మానవతా దృక్పథంతో ఆహార ధాన్యాలు, నిత్యావసరాలు, పిల్లలకు కావలసిన పాల ప్యాకెట్లు, పోషకాహార పదార్థాలు అందచేయాలి. ●

# విద్యార్థుల్లో లోపిస్తున్న అభ్యసన సామర్థ్యాలు



వాసిలి సురేష్

ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్వహించిన 'న్యాస్' సర్వేలోని వివరాలను వెల్లడించింది.ఈసర్వే ద్వారా దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యార్థుల్లో ప్రమాణాలు లేవని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రాథమిక విద్యలో ప్రగతి లోపించినట్లు తెలుస్తోంది. విద్యార్థులు ఐదో తరగతికి వచ్చినా సరిగ్గా చదవలేని, రాయలేని స్థితిలో ఉన్నారని వెల్లడయింది. గణితంలోఅయితే విద్యార్థులు మరీ వెనుకబడిపోతున్నారని కూడా తెలుస్తోంది. రెండేళ్ల కిందట ఏర్పరుచుకున్న లక్ష్యాల సాధనలో ఎటువంటి మార్పు కన్పించలేదు. విద్యార్థుల విద్యాప్రమాణాలు లోపించడానికి దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరతే అని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యలో విద్యార్థుల ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేవని కేంద్ర విద్యాశాఖ పేర్కొంది. అన్ని రాష్ట్రాల్లో ఈ లోపం కనిపిస్తోందని దీన్ని అధిగమించేందుకు కసరత్తు అవసరమని తెలిపింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. 2026నాటికి దశలవారీగా ప్రమాణాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చిన రాష్ట్రాలు, ఆ దిశగా అడుగులు వేయలేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. కేంద్రం ప్రతీ రెండేళ్లకోసారి నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (న్యాస్)ను నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థుల ప్రమాణాలను పరిశీలిస్తుంది. అలా తాజాగా చేపట్టిన సర్వేలో తేలిన అంశాలను వెల్లడించింది. విద్యార్థుల్లో కనీస అభ్యసన స్థాయిలు కూడా ఉండటం లేదు. ప్రతి విద్యార్థికి ఐదో తరగతికి చేరేసరికి చదవడం, రాయడంతోపాటు సబ్జెక్టుల్లో ప్రాథమిక అవగాహన అవసరం.ఇది తేల్చేందుకు కేంద్ర విద్యాశాఖ సర్వేలో 28 అంశాలపై స్వల్పస్థాయి ప్రశ్నలు ఇచ్చింది. విద్యార్థుల్లో 56-68 శాతం మంది 50 శాతం ప్రశ్నలకే సమాధానం ఇచ్చారు. గణితంలో అయితే 70శాతం మంది విద్యార్థులు30 శాతం ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేకపోయారు. 8వ తరగతి విద్యార్థులు కూడా గణితంలో 37 శాతం ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వలేకపోతున్నట్టు సర్వేలో గుర్తించారు. ప్రాంతీయ భాషల్లో రాయడం, చదవడంలోనూ విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. ఈ కేటగిరిలో కనీసంసగం ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వగలిగినవారు 53 శాతం మంది మాత్రమే. చాలా రాష్ట్రాల్లో 13.85శాతం మంది 8వ తరగతి వచ్చేసరికి బడి మానేస్తున్నారని దీన్ని కనీసం ఆరుశాతానికి తగ్గించాలని రాష్ట్రాలకు కేంద్రం టార్గెట్ పెట్టింది. రెండేళ్ల క్రితం సర్వే చేసిన సమయంలో కేంద్రం అన్ని రాష్ట్రాల విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించింది. కనీసం 50శాతం, ఆపైన ప్రశ్నలకు సరైన సమాధానం రాసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించింది. ఆ సమయంలో ఆ తర్వాత ఐదేళ్లలో వందశాతం లక్ష్యాన్ని చేరుకుంటామని రాష్ట్రాలు హామీఇచ్చాయి. కానీ ఇప్పటివరకు పెద్దగా మార్పు మొదలైనట్టు కనిపించలేదని కేంద్రం భావిస్తోంది.



ఈ నేపథ్యంలో మరోమారు కొత్త లక్ష్యాలను నిర్దేశించే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. పిల్లల్లో ప్రమాణాలు పెరగకపోవడానికి పాఠశాలల్లో టీచర్ల కొరతే కారణమని అధికారులు అంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో కూడా కరోనా తర్వాత నాణ్యమైన టీచర్లు దొరికే పరిస్థితి లేక సమస్యగా మారిందని విశ్లేషిస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు లోపించడానికి కారణాలు ఏమి ఉండవచ్చు అంటే? గత ప్రభుత్వం కొత్త పాఠ్యపుస్తకాలు, వాటికి అనుగుణంగా ప్రాథమికదశలో వర్క్‌బుక్స్ తీసుకురావడం జరిగింది. దీంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని అభ్యాసాలను, వర్క్‌బుక్స్‌లో అభ్యాసాలను చేయించాల్సి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల మీద, విద్యార్థుల మీద భారం అధికమైంది. దీనికితోడు రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులు, స్థానిక జిల్లాస్థాయి, మండలస్థాయి విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో తనిఖీలు నిర్వహించి విద్యార్థులు పుస్తకాలు, వర్క్‌బుక్స్, నోటు పుస్తకాలు ఎంతవరకు పూర్తిచేశారో పరిశీలించారు. పూర్తి చేయించని ఉపాధ్యాయులపై సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు ఇలా ఎన్నోచర్యలు తీసుకున్నారు. కానీ క్షేత్రస్థాయిలో విద్యార్థుల, ఉపాధ్యాయుల పనిఒత్తిడి వైపు నుంచి ఆలోచన చేయలేదు. రాష్ట్రంలో అత్యధికప్రాథమిక పాఠశాలల్లో ఒకరులేదా ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో పూర్తిస్థాయిలో పుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్‌లో అభ్యాసాలు చేయించడం సాధ్యం కాని పని అని అందరికీ తెలిసిందే. కానీ క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని అంశాలు అర్థమయినా కాకపోయినా యాంత్రికంగా పుస్తకాల, వర్క్‌బుక్స్ అభ్యాసాలను పూర్తిచేసి అధికారుల తనిఖీలనుంచి బయటపడేందుకు శ్రమించాల్సి వచ్చింది. దీంతో విద్యార్థులో నామమాత్రంగా కేవలం పరీక్షలు నిర్వహించి పూర్తిచేశారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోలేకపోయారు. అంతేకాకుండా పాఠ్యపుస్తకాల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు భాషల్లో పాఠాలు ఉండటం అదే విధంగా రెండుభాషల్లో పాఠాలకు చెందిన అభ్యాసాలు పూర్తిచేయాల్సి రావడంతో పిల్లలపై అధికఒత్తిడి ఏర్పడింది. అదే విధంగా మూడవ తరగతి నుంచి విద్యార్థులకు టోఫెల్‌లో శిక్షణ దానికి సంబంధించిన పరీక్షలు, లెర్న్ ఏ వర్డ్ పేరుతో ఇంగ్లీషుపదాలు నేర్పించడం వీటన్నింటి వల్ల ప్రాథమిక దశలో పిరియడ్లు, బోధనా సమయం, పనిదినాలు సరిపోలేదు. రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయ పోస్టులు తీసేయడం జరిగింది. కొత్త డిఎస్సీ కానీ, ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయడం జగరకపోవడంతో ఉన్న ఉపాధ్యాయులపై అధికఒత్తిడి ఏర్పడింది. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి తగిన శిక్షణ ఇవ్వడానికి సమయం లేకపోయింది. ఇప్పటికైనా ఉపాధ్యాయులు తాము స్వేచ్ఛగా తమ ఫ్రీస్టైల్‌లో బోధించడానికి, కనసీ అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి స్వేచ్ఛను కలిగించాలి. పనిఒత్తిడి తగ్గించాలి. ఉపాధ్యాయులపై బోధనేతర పనుల ఒత్తిడి తగ్గించాలి. ఉపాధ్యాయులు సిలబస్, పాఠ్యపుస్తకాలతో సంబంధం లేకుండా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైనఏర్పాట్లు, చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చూడాలి. ●

5-7pg5.qxd:5-7pg5.qxd 1/1/02 5:46 AM Page 1



# బీహార్‌లో కుప్పకూలిన మరో వంతెన



## పక్షంరోజుల్లో కూలిపోయిన పది వంతెనలు

**రాంచి, జులై 4:** బీహార్‌లో మరో వంతెన కుప్ప కూలింది. సారన్ జిల్లాలో గురువారం గండకినదిపై నిర్మించిన ఈ బ్రిడ్జి ఒక్కసారిగా కూలిపోయింది. 15 ఏళ్లక్రితం స్థానిక అధికారులు ఈ వంతెనను నిర్మించారు. బనేయపూర్ బ్లాక్‌లో గండకి నదిపై నిర్మించిన ఈ వంతెనతో ఒక్క పక్షంరోజుల్లో పది వంతెనలు బీహార్‌లో కూలిపోయాయి. వరుసవెంబడి ఇలా వంతెనలు కూలిపోవడంపై నిర్మాణంలో ఉన్న నాణ్యతపై సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ముందురోజే సివాన్ జిల్లాలో రెండు వంతెనలు కూలిపోయాయి. మరుసటిరోజే మళ్లీ మరో వంతెన కూలిపోవడం వెనుక నిర్మాణంలో ఉన్న అవినీతేనని స్థానికులు నిరసన వ్యక్తంచేసారు. ఇటీవలికాలంలో ఈ వంతెన సమీపంలోనే పూడిక తీతపనులుచేసినట్లు చెపుతున్నారు. అయితే అదొక్కటే కారణం కాదని కూడా తెలుస్తోంది. ముందురోజే సారన జిల్లాలోనే జనతాబజార్‌ప్రాంతంలో ఒకటి, లాహ్లద్‌పూర్ ప్రాంతంలో మరోటి వంతెనలు కూలిపోయాయి. ఈచిన్న వంతెనలు కూలిపోవడానికి భారీ వర్షాలే కారణం అయి ఉండవచ్చన్న వాదన కూడా అధికారులు,స్థానికులు లేవనెత్తుతున్నారు. సివాన్, సారన్; మధుబని, అరారియా, తూర్పుచంపారన్; కిషన్‌గంజ్ జిల్లాల్లో మొత్తం గడచిన 16 రోజుల్లో పది వంతెనలు కూలిపోయాయి. ఈ సంఘటనలపై డిప్యూటి సిఎం సామ్రాట్‌చౌదరి మాట్లాడుతూ అన్ని పాతవంతెనలను సర్వేచేయాలని ఆదేశించినటు తెలిపారు.
వెంటనే మరమ్మతులు చేయాల్సినవాటికి చేయాలని కూడా చెప్పామన్నారు. ముఖ్యమంత్రి కూడా సంబంధిత శాఖలను తక్షణమే వాటి నిర్వహణ ప్రణాళికలు అంచేయాలని ఆదేశించారని, వంతెనలతోపాటు కాజ్‌వేలను కూడా చూడాలనిచెప్పారన్నారు. ఈ వంతెనలు కూలిపోవడంపై ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ దర్యాప్తునకు ఆదేశించారని నిందితులుగా తేలినవారిపై కఠిన చర్యలు తప్పవని సామ్రాట్ చౌదరి చెప్పారు. గతనెల 18వ తేదీనుంచి చూస్తే 12 వంతెనలు కూలిపోయాయయని ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌తోపాటు సమాచారం తెలిసినా కూడా ప్రధానిమోడీ మౌనంగా ఉన్నారని సుపరిపాలన, అవినీతి రహిత పాలన ఎంతవరకూ వచ్చిందని, రాష్ట్రప్రభుత్వంలోని ప్రతిశాఖలోను అవినీతి ఏస్థాయిలో జరుగుతుందో ఈ వంతెనలు స్పష్టంచేస్తున్నాయని ఆర్జేడి నేత తేజస్వియాదవ్ అన్నారు. రోడ్లు భవనాలశాఖ ఇందుకు సంబంధించి నిర్వహణ ప్రణాళికను సిద్ధంచేసిందని, గ్రామీణ రోడ్ల నిర్మాణశాఖ వెంటనే ఈ ప్రణాళికలు అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేసారు.



## టీమిండియాను తీసుకువచ్చిన ఎయిరిండియా విమానంపై వివాదం

**న్యూఢిల్లీ,జులై 4:** టి20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాను భారత్ తీసుకువచ్చిన ఎయిరిండియా విమానంపై ఇపుడు వివాదం చెలరేగుతోంది. భీకర తుఫాను కారణంగా బార్బడోస్‌లో చిక్కుకున్న టీమిండియాను ఎయిరిండియా ప్రత్యేక విమానాన్ని పంపించి బిసిసిఐ వారందరినీ స్వదేశానికి తెచినచంది. ఇపుడు ఈవిమానం వివాదంగా మారింది. ఈ సర్వీసు కేవలంప్రయాణీకులకోసం కేటాయించినదని దాన్ని రద్దుచేసి బార్బడోస్‌కు పంపించినట్లు పలు వార్తలు వచ్చాయి. దీనితోప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తేలింది. అయితే విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఎ పరిగణనలోనికి తీసుకుని నివేదిక ఇవ్వాలని ఎయిర్‌ఇండియాకు ఆదేశాలు జారీచేసింది. దీనిపై ఎయిరిండియా అధికారి స్పందించారు. బార్బడోస్‌కు విమానం పంపడం వల్లప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి ముందుగానే వారికి తెలిపామన్నారు. అయినాకూడా కొందరు నెవార్క్‌కు వచ్చారని, వారిని న్యూయార్క్‌కు బస్సులో తీసుకెళ్లామన్నారు. అక్కడినుంచి మరో విమానంలో ఢిల్లీకి చేరేలా ఏర్పాట్లు చేసామన్నారు.

# ఆచూకీ లేని బోలేబాబా



## కమిటీ ప్రధాన సేవకుడు, మరో ఆరుగురు అరెస్టు

### ఆచూకీ చెప్పినవారికి లక్ష రూపాయలు రివార్డు

**హత్రాస్(యుపి),జులై 4:** హత్రాస్ తొక్కిసలాట కేసులోపోలీసులు దర్యాప్తు ముమ్మరంచేసారు. సంఘటనకు ప్రధాన బాధ్యుడుగా చెపుతున్న బోలేబాబా ఇప్పటికీ పరారీలోనే ఉన్నారు. ఇప్పటివరకూ నిర్వహణ కమిటీతో సంబంధాలున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టుచేసారు. ప్రధాన నిర్వాహకుడిని పట్టుకునేందుకు లక్ష రూపాయలు రివార్డునుప్రకటించామని ఆలిగఢ్ ఐజి శలభ్‌మాథుర్ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టుచేసేందుకు ఎస్‌ఒజి బృందాలను నియమించామన్నారు. అలాగే సంఘటనా స్థలంలో లభించినాధారాల మేరకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. బాబా పాదధూళి తీసుకుంటే కష్టాలు తొలగిపోతాయని అరెస్టు అయిన వ్యక్తులు తెలిపినట్లు ఐజి చెప్పారు. అరెస్టు అయిన వ్యక్తులంతా సేవలకు పనిచేస్తున్నట్లు తెలిపారని, కమిటీకి అధ్యక్షుడు,సభ్యులు ఉన్నారన్నారు. అవసరమైతే బాబాను కూడా ప్రశ్నిస్తామని చెప్పారు.ఇప్పటివరకూ 121 మంది మృతిచెందారని మృతుల ఆచూకీ గుర్తించినట్లు తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియసైతం పూర్తయిందన్నారు. ఈ ఘటనపై పలు సెక్షన్లకింద కేసునమోదుచేసినట్లు తెలిపారు.
ప్రధాన నిందితుడు మధుకర్‌ను పట్టుకునేందుకు లక్ష రివార్డుప్రకటించామని, త్వరలోనే నాన్ బెయిలబుల్ వారంట్ జారీచేయబోతున్నట్లు చెప్పారు. ఈఘటనలో కుట్రజరిగిందా అన్న కోణంలో కూడా దర్యాప్తుచేస్తామన్నారు. ప్రజలు ఒకేసారి గుంపుగారాగా నిర్వాహకులు అడ్డుకున్నారని, ఆ తర్వాత ఒకేసారి బయటకు రావడంతో ప్రమాదం జరిగిందన్నారు. మహిళలు పిల్లలు ఒకరిపై ఒకరు పడిపోయారన్నారు. భోలేబాబా నేరచరిత్రకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నామని ఐ.జి వెల్లడించారు. అయితే సత్సంగ్‌కు ఆయనపేరుతో అనుమతి తీసుకోలేదని స్పష్టంచేసారు. అయితే భోలేబాబాపేరును ఎఫ్‌ఐఆర్‌లో చేర్చామని, ఆయన ఆచూకీ తెలియలేదని, ఆయన్నుకూడా ప్రశ్నించాలని, సూరజ్‌పాల్ అలియాస్ బోలేబాబాను విచారిస్తామని అన్నారు.
సేవాదార్ వేద్‌ప్రకాశ్ మధుకర్ పేరిట అనుమతి తీసుకున్నారని, నిర్వాహక కమిటీ అనుమతి ఉన్ననేపథ్యంలో కమిటీ ప్యానెల్ సభ్యులు అరెస్టుచేసామని ఆలిగఢ్ ఐజి వెల్లడించారు. బోలేబాబా ఆచూకీ తెలిపినవారికి లక్ష రూపాయలు రివార్డుప్రకటించారు. గతంలో లైంగిక వేధింపుల కేసు కూడా నమోదయింది. ఈ వ్యవహారంలో దోషిగాతేలిన ఆయన కొన్నాళ్లు జైలుశిక్షకూడా అనుభవించారు. బయటకు వచ్చాక బాబా అవతారం ఎత్తారు.

# దేవభూమిని వణికిస్తున్న వర్షాలు



## 100 రహదారుల మూసివేత!

**డెహ్రాడూన్, జులై 7 :** ఉత్తరాఖండ్‌లో కురిసిన భారీ వర్షాలకు అక్కడి నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అలకానంద నది ఉప్పొంగడంతో రుద్ర ప్రయాగ వద్ద ఒడ్డున ఏర్పాటు చేసిన 10 అడుగుల శివుడి విగ్రహం నీట మునిగింది. దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదరక స్థాయిలో ప్రవహిస్తున్నాయి. చంపావత్, అల్మోరా, పిథోర్‌గఢ్, ఉధమ్ సింగ్‌నగర్‌తోపాటు కుమార్ తదితర ప్రాంతాల్లో మరో వారం రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ముందని ఉత్తరాఖండ్ వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. డేహ్రాడూన్, తేహ్రి, హరిద్వార్ తదితర నదీ పరివాహక ప్రాంతాల్లో ఆరేంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గంగా, అలకనంద, భాగీరథీ, శారద, మందాకిని, కోసి నదుల్లోనీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నదులను అనుకొని ఉన్న దాదాపు 100 రహదారులను అధికారులు మూసివేశారు.
గత 24 గంటల్లో అల్మోరాలోని చౌకుతియా ప్రాంతంలో 72.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. లోహఘాట్‌లో 59 మి.మీ, చంపావత్‌లో 45మి.మీ, కాశీపుర్‌లో 42 మి.మీ. హల్ద్వానీలో 31మి.మీ వర్షపాతం నమోదైంది. అలకనంద నది ఉప్పొంగడంతో రుద్ర ప్రయాగ్ వద్ద నది ఒడ్డున ఏర్పాటు చేసని 10 అడుగుల శివుడి విగ్రహం నీట మునిగింది. ఈ నేప థ్యంలో అక్కడి వాతావరణ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అప్రమత్త మయ్యారు.
నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున నదీ తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నైనీతాల్, పౌడీ జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఎలాంటి విపత్తు తలెత్తినా ఎదుర్కొనేందకు సిద్ధంగాఉండాలని అధికారులను జిల్లా మెజి స్ట్రేట్స్ ఆదేశించారు. గంగా, సరయూ నదులు ప్రమాదకర స్థాయికి కొంచెం దిగువన ప్రవహిస్తుండగా.. అలకానంద, మందాకిని భాగీరథీ నదులు ఇప్పటికే ఆ స్థాయిని దాటేశాయి. మరో వైపు గోమని,కాళీ,గౌరీ,శారద నదులు ప్రవాహం కూడా భారీగా పెరుగుతోంది. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడటంతో బద్రీనాథ్, యునోత్రి, ధర్చులా, తవాఘాట్ జాతీయ రహదారులపై రాకపోకలు నిలిచి పోయాయి.



## పవిత్రాగౌడను నా భర్త పెళ్లి చేసుకోలేదు

### పోలీసులకు దర్శన్ భార్యలేఖ!

**బెంగళూరు, జులై 4 :** పవిత్ర గౌడను తన భర్త దర్శన్ పెళ్లి చేసుకోలేదని నటుడి భార్య వెల్లడించారు. ఈ మేరకు బెంగళూరు పోలీసు కమిషనర్‌కు ఆమె లేఖ రాసారు. తన అభిమాని రేణుకాస్వామి హత్యకేసులో అరెస్టయిన కన్నడ నటుడు దర్శన్, అతడి స్నేహితురాలు పవిత్ర గౌడ ప్రస్తుతం పోలీసు కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, విచారణ క్రమంలో పోలీసులు వీరిద్దరిని దంపతులుగా పేర్కొనడం దర్శన్ భార్య విజయలక్ష్మి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమె నటుడి భార్య కాదంటూ పోలీసు కమిషనర్ బి. దయానందకు తాజాగా లేఖరాశారు. 'ఇటీవల మీడియా సమావేశంలో పవిత్ర.. దర్శన్ భార్య అంటూ మీరు తప్పుగా ప్రకటన చేశారు. ఆ తర్వాత కర్ణాటక హోంమంత్రి కడా ఇదే మాటఅన్నారు.. విజయలక్ష్మి వివాహమైనప్పటికీ కొంతకాలంగా కన్నడ నటి పవిత్రతో సన్నిహితంగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే తమ బంధానికి పదేళ్లు అంటూ ఇటీవల నటి ఓ వీడియో పోస్ట్ చేసింది. దీంతో వీరి వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ సంబంధం వల్ల విజయలక్ష్మికి అన్యాయం జరుగుతుందని బాధపడిన దర్శన్ అభిమాని రేణుకాస్వామి .. పవిత్ర అశ్లీల సందేశాలు, అసభ్యహెచ్చరికలు చేశాడని పోలీసులు గుర్తించారు. అదే అతడి హత్యకు దారి తీసిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ కేసులు వీరిద్దరితోపాటు మరో 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం వీరంతా కస్టడీలో ఉన్నారు. రేణుకాస్వామి హత్య కేసులో అరెస్టయిన కన్నడ నటుడు దర్శన్ , నటి పవిత్రగౌడ సహా పలువురు నిందితలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది.

# సందేహాం లేదు.. నేనే అధ్యక్ష అభ్యర్థిని



## అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్, జులై 4:** డెమోక్రాటిక్ పార్టీ తరఫున రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పష్టం చేశారు. పోటీ నుంచి వైదొలగాలని తనపై ఎలాంటి ఒత్తిడి లేదని తెలిపారు. గతవారం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడిన విషయం తెలిసిందే. దీన్ని బైడెన్ సైతం స్వయంగా అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఆయన గెలుపుపై స్వపక్షంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆయనను తప్పించాలని కొన్నివర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. వీటికి బదులుగానే బైడెన్ తాజాగా స్పందించారు.
'జీవితంలో నేను చాలాసార్లు కింద పడ్డాను. పైకి లేచి పోరాడాను. ఎన్నిసార్లు పడిపోయావన్నది కాదు.. ఎంత వేగంగా కోలుకున్నావనేదే ముఖ్యమని మా నాన్న చెబుతుండేవారు. అమెరికా సైతం వెనకబడిన ప్రతిసారీ బలంగా పుంజుకొని తానేంటో నిరూపించుకుంది. నేనూ అదే చేయబోతున్నాను. 2020లోలాగే ట్రంప్‌ను ఇప్పుడు కమలాహ్యారిస్ కలిసి నేను ఓడించబోతున్నాను. అది అంత సులభం కాదు. దానికి మీ మద్దతు కావాలి' అని బైడెన్ రాసుకొచ్చారు.

**ఆయన సేవలు మరవొద్దు : వైట్‌హౌస్**

అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఇదే తరహా ప్రకటన చేసింది. బైడెన్ పోటీ నుంచి తప్పుకోవడం లేదని స్పష్టం చేసింది. ఆయన ప్రస్తుతం తన రాజకీ జీవితంలోనే అత్యంత గడ్డుకాలం ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ట్రంప్‌తో సంవాదంలో తడబాటుపై ఆయన ఇప్పటికే స్పష్టతనిచ్చారని అధికార ప్రతినిధి కరీన్ జీన్-పియర్ గుర్తు చేశారు. ఇలాంటి ఆందోళనలు వ్యక్తమవడం సహజమే అయినప్పటికీ.. గతంలో ఆయన పనితీరును గమనించాలని సూచించారు. నాలుగేళ్లుగా అమెరికాకు చేస్తున్న సేవలను మరవొద్దని తెలిపారు.
మరో నాలుగేళ్లపాటు బైడెన్ సమర్థంగా పని చేయగలరని భావిస్తున్నామని జీన్-పియర్ అన్నారు. ఇప్పుడున్న రాజకీయ నాయకుల్లో ఆయనకున్న పాలనా అనుభవం మరెవరికీ లేదని తెలిపారు. బలమైన ఆర్థికవ్యవస్థ నిర్మాణానికి ఆయన ఇంకా పని చేయాలనుకుంటున్నారని పేర్కొన్నారు. రోజువారీ మీడియా సమావేశంలో బుధవారం ఆమె బెడెన్‌ను సమర్థించేందుకు పలు ప్రయత్నాలు చేశారు. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకునే అవకాశం ఉందా? ఆయన స్థానంలో కమలా హ్యారిస్ బాధ్యతలు స్వీకరిస్తారా? అంటూ ఎదురైన పలు ప్రశ్నలకు ఆమె 'లేదు' అని సమాధానం చెప్పాల్సి వచ్చింది.



'మిస్ టీన్ ఇంటర్నేషనల్'లో పాల్గొంటున్న యువతులు గురువారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను సందర్శించిన దృశ్యం

# రష్యాపర్యటనకు ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ,జులై 4:** ప్రధాని నరేంద్రమోడీ రష్యా పర్యటన ఖరారయింది. ఈనెల 8నుంచి 10 తేదీలమధ్య ఆయన రష్యాతోపాటు ఆస్ట్రియాలో కూడా అధికారిక పర్యటన చేపట్టనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. గత ఐదేళ్లలో ప్రధానిమోడీకి రష్యా పర్యటన ఇది తొలిసారికావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మాస్కోను సందర్శించడం కూడా ఇదే మొదటిసారి. అదేవిదంగా భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం గడచిన 41 ఏళ్లలో ఇదేప్రథమం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధానిమోడీ ఈనెల 8,9తేదీల్లో ఆదేశంలో పర్యటిస్తారు. భారత్ రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను నేతలిద్దరూ సమీక్షిస్తారు. ప్రాంతీయ ప్రపంచ అంశాలపైనా చర్చలు జరుపుతారు. అనంతరం ఆస్ట్రియాను సందర్శించనున్నారు. స్థానిక నేతలతో సమావేశం అవుతారు. అక్కడి వ్యాపారప్రముఖలనుద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కో వియన్నాల్లోని ప్రవాస భారతీయులతోను సంభాషిస్తారని విదేశాంగశాఖ ప్రకటించింది. 2019లో రష్యాలోజరిగిన ఆర్థిక సదస్సుకు హాజరయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇప్పటివరకూ రష్యా భారత్‌ల మధ్య 21సార్లు వార్షిక భేటీలు జరిగాయి. చివరిసారిగా 2021 డిసెంబరులో ఢిల్లీ వేదికగా పుతిన్‌ఈచర్చల్లో పాల్గొన్నారు. మూడేళ్ల విరామం అనంతరం 22వ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పైయుద్ధాన్ని ముగించే అంశాన్ని కూడా పుతిన్‌తోమోడీచర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# 'వాస్తవాధీన రేఖ్లను గౌరవించాల్సిందే



## చైనాకు స్పష్టంచేసిన జైశంకర్!

**ఆస్తానా (కజకిస్థాన్), జులై 4 :** సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్ చైనాకు స్పష్టం చేశారు. వాస్తవీధీన రేఖను గౌరవించడంతోపాటు సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాల్సిందేనని భారత విదేశాంగ శాఖ చైనాకు స్పష్టం చేసింది. వీటితో పాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. కజకిస్థాన్‌లోని అస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సులో భాగంగా చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యూతో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భేటీ అయ్యారు. భారత్ - చైనా సరిహద్దులో, ముఖ్యంగా లడక్‌తో పాటు వాస్తవీధీన రేఖ వెంబడి నెలకొన్న వివాదాల పరిష్కార మార్గాలపై ఇరువురు నేతల బృందం చర్చించింది. 'ఎల్‌ఏసీని గౌరవించడం, సరిహద్దులో శాంతి నెలకొల్పడం ఎంతో అవసరం. పరస్పర గౌరవం, పరస్పర మనోభావాలు, పరస్పర ప్రయోజనాలు అనే మూడు అంశాలు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను నిర్దేశిస్తాయ్ని అని విదేశాంగ మంత్రి జైశంకర్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. వీటిలోపాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలపై వీలైంత త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరాన్ని చైనాకు నొక్కి చెప్పారు. సైనిక, దౌత్య మార్గాల్లో ఈ ప్రయత్నాలను వేగవంతం చేసేందుకు ఇరువురు మంత్రులు అంగీకరించినట్లు సమాచారం.

# దొంగతనంచేసి క్షమించాలంటూ లేఖరాసి వెళ్లిన దొంగ!

**చెన్నై,జులై 4:** తమిళనాడులో ఒక టీచర్ ఇంటిని దోచేసిన దొంగ తనను క్షమించాలని దోచుకున్న వస్తువులను నెలరోజుల్లో తిరిగి ఇచ్చేస్తానంటూ లేఖరాసి మరీవెళ్లాడు. మేగ్నానపురంలోని సాతంకుళం రోడ్డులో ఈ సంఘటన జరిగింది. సెల్వన్ ఆయన భార్య ఇద్దరూ రిటైర్డ్ ఉపాధ్యాయులే. చెన్నైలో ఉంటున్న తన కుమారుడిని చూసేందుకు జూన్ 17న వెళ్లారు. అయితే తాము లేనప్పుడు ఇంటిని నిత్యంశుభ్రం చేసేందుకు సెల్వీ అనే పనిమనిషిని పెట్టుకున్నారు. జూన్ 26న ఇంటిని క్లీన్‌చేసేందుకు వెళ్లిన సెల్వి తలుపులు తెరిచి ఉండటం చూసి నిర్ఘాంతపోయింది. వెంటనే ఆమె ఈ సమాచారం సెల్వన్‌కు ఫోన్‌చేసి చెప్పింది. వెంటనే వచ్చిన ఆయన ఇంట్లో దొంగలుపడినట్లు గుర్తించారు. రూ.60వేల నగదు, 12 గ్రాముల బంగారునగలు వెండిపట్టీలు దోచుకెళ్లినట్లు నిర్ధారించుకున్నారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఇంటిని తనిఖీచేస్తుండగా దొంగ విడిచిపెట్టిన క్షమాపణ లేఖ కనిపించింది. తనను క్షమించాలని దోచుకున్న వస్తువులను నెలరోజుల్లో తిరిగిఇచ్చేస్తానని దొంగ ఆలేఖలో హామీ ఇచ్చాడు. నన్ను క్షమించండి మీ వస్తువులను మీకు నెలరోజుల్లో అప్పజెబుతాను. మా ఇంట్లో ఒకరికి ఆరోగ్యం బాగాలేకపోవడంవల్లనే ఇలా చేసాను అని దొంగ ఆలేఖలో రాసుకొచ్చాడు. కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తుప్రారంభించారు. గత ఏడాది కేరళలోని పాలక్కాడ్ సమీపంలో ఇలాంటి ఘటనే జరిగింది. మూడేళ్ల చిన్నారినుంచి నెక్లెస్‌చోరీచేసిన దొంగ ఆ తర్వాత దానిని అమ్మడం ద్వారా వచ్చిన ఒమ్మును క్షమాపణ లేఖతోతిరిగి ఇచ్చేసాడు.

# రాజస్థాన్‌లో మంత్రి రాజీనామా



**జైపూర్,జులై 4 :** తాను బాధ్యత వహించిన స్థానాల్లో ఓడిపోవడంతో రాజస్థాన్ మంత్రి కిరోడిలాల్‌మీనా తన పదవికి రాజీనామా చేశారు. బిజెపి నేతన రాజస్థాన్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయన బాధ్యత వహించిన స్థానాల్లో కమలం పార్టీ ఓడిపోవడమే అందుకు కారణం. వివరాల్లోకి వెళితే.. కిరోడి మీనా రాజస్థాన్ ప్రభుత్వంలో కీలక పదవిలో కొనసాగుతున్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు లోక్‌సభ ఎన్నికల్లో దౌసా సహా ఏడు స్థానాలకు మీనా బాధ్యత వహించారు. ఒక వేళ ఎన్నికల్లో ఏ ఒక్క స్థానంలో బిజెపి ఓడిపోయినా తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ప్రచారం సమయంలో వాగ్దానం చేశారు. అయితే.. అంచనాలకు భిన్నంగా ఫలితాలు వెలువడ్డాయి. రాష్ట్రంలోని 25 స్థానాలు ఉండగా.. 14 ఎంపీ స్థానాలకు మాత్రమే గెలుచుకోగలిగింది. దౌసా సహా ఏడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ విజయ పతాకం ఎగురవేసింది. మిగతా చోట్ల ఇతర పార్టీలు గెలుపొందాయి.
దీంతో చేసిన వాగ్దానం కిరోడి మీనా తన పదవికి రాజీనామా చేశారు. 10 రోజుల క్రితమే రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మకి సమర్పించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాధోపూర్‌నుంచి మీనా గెలుపొందారు. 200 నియోజక వర్గాలకు గాను బీజేపీ 115 స్థానాలను కైవసం చేసుకొంది. కాంగ్రెస్ 66 సీట్లకే పరిమితమైన సంగతి తెలిసిందే. గతంలో రాష్ట్ర కేబినెట్ వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఉద్యానవనం, విపత్తు నిర్వహణ, సహాయ, పౌర రక్షణ శాఖలకు మంత్రిగా కిరోడి వ్యవహరించారు.

## గంటా సిరివర్షిణికి తెలంగాణ బిజినెస్ ఎక్స్‌లెన్స్ అవార్డు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త



స్విఫ్ట్ ఎన్‌లిఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణలో నిర్వహించిన బిజినెస్ అవార్డుల్లో విశాఖలోని కంచరపాలెం వాసికి బిజినెస్ ఎక్స్‌లెన్స్ అవార్డు దక్కింది. ఆయా సంస్థ పలు విభాగాల్లో ప్రముఖులకు అందించిన అవార్డుల్లో భాగంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ అండ్ కోరియోగ్రఫీ విభాగంలో లోర్వాన్స్ ఈవెంట్ అధినేత మిస్ గంటా సిరి వర్షిణీకి తెలంగాణ బిజినెస్ ఎక్సెలెన్స్ 2024 అవార్డును సినీ నటి భూమిక చేతుల మీదుగా లభించింది. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సామాజానికి అవసరమైన పలు రకాల కార్యక్రమాలు ఈవెంట్ల విషయంలో ఏపీ, తెలంగాణ ప్రాంతాల్లో నిర్వహించిన నేపథ్యంలో ఈ అవార్డు తనకు లభించడం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని అవార్డు సాదించుకునేలా కృషి చేస్తామన్నారు. విశాఖ వాసికి దక్కిన అవార్డు పట్ల నగర ప్రజలతో పాటు కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు గంటా లోకేష్ రాజేశ్వరి స్నేహితులతో పాటు అభిమానులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అమ్మకోసం ఒక మొక్కనాటాలి..

ఆరిలోవ, జూలై 4, ప్రభాతవార్త



దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు అమ్మకోసం ఒక మొక్క నాటాలి కార్యక్రమంలో భాగంగా స్థానిక 10వ వార్డులో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యతని, మొక్కలు నాటడం ద్వారా ప్రకృతి సమతుల్యత కాపాడవచ్చునని, నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలందరూ మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జు మద్దిల రాజశేఖర్, వార్డు అధ్యక్షులు గాదు అప్పలనాయుడు, డా॥ సాహిత్య, దామోదర్, దొంతల రమణ, మండల అప్పారావు, కుందూరు కొండమ్మ, బలివాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా కళాశాలలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త



డా.వియస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమంలో కళాశాల ప్రిని ్సపల్ డాక్ట ర్ ఐ విజయబాబు పాల్గొని మాట్లాడుతూ అన్యాయం దోపిడీపై అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం భారత స్వాతంత్ర్య పోరాటంలో గర్వం చదగిన అధ్యా యమన్నారు. ఆయన దేశభక్తి ధైర్యసాహసాలు ముఖ్యంగా యువ తరం తెలుసుకోవాలని అన్నారు. కుల వర్గ వివక్ష లేకుండా సమా జానిన ఏకతాటిపైకి తెచ్చేందుకు అల్లూరి సీతారామరాజు జీవి పాత్ర నిదర్శనమని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర పి జయ మాట్లాడుతూ సమాజంలోని సుఖ దు:ఖాలను కూడా ఆయన తన సంతోషంగా మార్చుకున్నారని ఆమె పేర్కొన్నారు. మన ప్రవర్తనలో ఆయన ఆదర్శాలకు అలవర్చుకోవడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళులు అర్పించగలమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హిస్టరీ ఉపన్యాసకులు డా.వ సూర్యనారాయణ, డా.డి శ్రావణ్‌కుమార్, ఐ క్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె రవిబాబు జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజు డా.పి ఉమమహేశ్వరరావు, డా.జి.వి ప్రతాప్, డా.బిలక్ష్మి, ఉన్నతభారత అభియాన్ కోఆర్డినేటర్ డా.రామారావు రామకృష్ణ డా.ప్రసాద్‌బాబు విద్యార్థులతో సీతారామరాజు నాటకానిన ప్రదర్శించారు.

## అల్లూరి స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం..

### ఘనంగా అల్లూరి 127వ జయంతి వేడుకలు.. అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

పాడేరు, జూలై 4, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు స్ఫూర్తితో అందరి సహ కారంతో జిల్లాను అభివృద్ధి చేద్దామని అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ పిలుపు నిచ్చారు. గురువారం కలక్టరేట్ ఆవరణలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి విగ్రహానికి కలెక్టర్ దినేష్‌కుమార్, ఎమ్మెల్యేలు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, మత్స్యలింగం, ఎంపి గుమ్మ తనూజరాణి తదితరులు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే జయంతి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ అల్లూరి కీర్తిదశ దిశ వ్యాపించి ఉందని ఎన్నేళ్ళు అయినా ఆయన స్ఫూర్తిని మనం చర్చిస్తునే ఉంటామని మహారేయుని పేరుతో ఏర్పడిన జిల్లాలో పని చేయడం అదృష్టంగా బావించి ఇక్కడి గిరి ప్రజలకు సేవలు అందించాలని సూచించారన్నారు. గిరి ప్రజల కోసం వారికి సేవలు అందించడం కోసం కొన్ని రాష్ట్రాల్లో ఐటిడిఎలు ఏర్పాటు చేసారన్నారు. వాటిలో ప్రాజెక్టు అధికారులుగా విధులు నిర్వర్తించే వారిని ప్రత్యేకంగా పరిశీలించి నియమిస్తారని కలెక్టర్ తెలిపారు. అటువంటి వారి ద్వారా గిరిజన ప్రాంతాల్లో కొంత మార్పు వచ్చిదన్నారు. ఐతే ఇక్కడితో ఆగకుండా సమస్యలు, లోటుపాట్లు, గుర్తించి ఆర్థిక మానవ వనరుల లభ్యత మేరకు అందరి సహకారంతో అభివృద్ధి చేయాల్సి ఉందని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. ఇక్కడ పాఠశాల్లో విద్యార్థులకుసిగ్గు, బిడియం ఎక్కువని వాటిని పారద్రోలేందుకు ఇతరులతో నేరుగామాట్లాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రంపచోడవరంలో యోగాద్వారా దీనినిసాధించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేసారు. కేవలం 40 రోజుల్లో యోగా శిక్షణ ద్వారా కొంత మంది పిల్లలు బెంగుళూర్‌లో జరిగిన యోగా పోటీల్లో పాల్గొని రెండవ స్థానం సాధించారని కలెక్టర్ తెలిపారు. అటువంటి వారిని గుర్తించి వారికి అవసరమైన తర్ఫీధు ఇస్తే జిల్లాకు రాష్ట్రానికి ఉపయోగపడతారని తద్వారా ప్రస్తుత అభివృద్ధికి తదుపరి స్థాయికి తీసుకువెళ్ళవచ్చాన్నారు. విద్యా వ్యవస్థలో కొత్త వ్యూహాలు అమలుకు చర్యలు తీసుకుంటామని తద్వారా వారు జిల్లాకు, రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా తీర్చి దిద్దుతామని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. రహదారి సౌకర్యం విషయానికి వస్తే పాడేరు ఐటిడిఎ పరిధిలో గతంలో రహదారి సదుపాయం లేని 2500 గ్రామాలు ఉండగా వాటిని 978 గ్రామాలకు తగ్గించగలి గామన్నారు. అల్లూరి స్ఫూర్తితో ప్రాంతీయ పార్టీలకు అతీతంగా అందరూ హాజరుకావడం ఎక్కడా చూడలేదని ఇది మంచి పరిణామం అని కలెక్టర్ అన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని కలెక్టర్ పిలుపు నిచ్చారు. పిఒ అభిషేక్ మాట్లాడుతూ అల్లూరికి ఆయుష్షు తక్కువే అయినా కీర్తి ప్రతిష్టలే ఎక్కువుగా సాధించారని పిఒ కొనియాడారు. అటువంటి వారి చరిత్రలు పిల్లలకు చెప్పడం ద్వారా వారిలో స్ఫూర్తి నింపవచ్చున్నారు. అరకు ఎంపి గుమ్మ తనూజరాణి మాట్లాడుతూ పోరాటాల సాధనద్వారా హక్కులు సాధించవచ్చని అల్లూరి నిరూపించారని అదే స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు సాధనకు కృషి చేస్తామన్నారు. పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ సాయుధ పోరాటంతోనే స్వాతంత్ర్యం సాధించవచ్చని నమ్మిన అల్లూరిసీతారామరాజు సాయుధపోరాటానికి సిద్ధం అయ్యారన్నారు. అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ అల్లూరి చరిత్ర ద్వారా మన్యం వాసుల బాధలు చదువుకున్నామని ప్రస్తుతం కూడా వారి బాధలు అలానే ఉన్నాయని వారికి జరుగుతున్న అన్యాయాన్ని కాపాడటానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రసంగించారు. అల్లూరి జయంతి వేడుకల్లో జిల్లా రెవెన్యూఅ ధికారి పద్మవతి, పాడేరు సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డి, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఎటిడబ్ల్యుఒ రజని, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వట్టిగడ్డలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, జూలై 4, ప్రభాతవార్త



గురువారం వట్టిగడ్డ గ్రామంలో రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యసిబ్బంది ఆద్వర్యంలో ప్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని నిర్వహించారు, 56 మందికి యం. యల్.హెచ్.పి.లక్ష్మణ్ వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో హెచ్‌వి రమాబాయి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మయ్య, ఎఎన్ఎమ్ సన్యాసమ్మ, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు. బిపి, సుగర్, పక్షవాతం, రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై లక్ష్మణ్ అవగాహన కల్పించారు.

## ఆనందపురం జంక్షన్‌లో కుక్కల స్వైర విహారం

ఆనందపురం, జూలై 4, ప్రభాతవార్త



ఆనందపురం జంక్షన్ వేముల వలసలో కుక్కల విచ్చలవిడిగా సంచరిస్తుడడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ యధేచ్ఛగా తిరుగుతుండడంతో స్థానికులు హడలి పోతున్నారు. జంక్షన్‌లో చేపల మార్కెట్ ఉండడం పరిసరాలలో కోళ్ల ఫారాల వ్యర్థాలనను విచ్చల విడిగా పడ వేయడంతో కుక్కలు ఆహారం కోసం సంచరిస్తూ షానులలో చోర బడుతున్నాయి. దీంతో కుక్కను అదిలించడానికి ప్రయత్నిస్తే దాడి చేసి కరుస్తున్నాయని తెలుపుతున్నారు. ఇటీవల రెండు వారాలలో ఐదుగురిని కుక్కలు కరిసి కాట్లు వేశాయి. దీంతో ఆనందపురం జంక్షన్‌లో తిరగడానికి భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బారి నుంచి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## దిబ్బడిపాలెం పాఠశాలను సందర్శించిన గంటా రవితేజ

ఆనందపురం, జూలై 4, ప్రభాతవార్త



మండలంలోని గిడిజాల పంచాయితీ దిబ్బడి పాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ గురువారం సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను బ్యాగులను పంపిణీ చేశారు. గ్రంధాలయాన్ని సందర్శించి అక్కడ గల పుస్తకాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయనే మాట్లాడుతూ పుస్తకం పఠనం చేసి విజ్ఞానాన్నిపెంపొందించుకోవాలని విద్యార్ధులకు సూచించారు. పాఠశాలలో గల సమస్యలను తెలుసుకొని వాటిని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకుని వెళ్లి పరిస్కరించడానికి కృషిచేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఘట్టమనేని బోసుబాబు, భీమిలి మార్కెట కమిటీ మాజీ చైర్మన్ ఎర్ర రాజు కోరాడ వేణు పాల్గొన్నారు.

## పాఠశాలల మనుగడ కోసం జీవో 117ను రద్దు చేయాలి

ఆనందపురం, జూలై 4, ప్రభాతవార్త




ప్రభుత్వ పాఠశాలల మనుగుడకు గొడ్డలి పెట్టిలా ఉన్న జీవో నెంబర్ 117 ను రద్దు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచించాలని ఏపీటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు గంగాధర్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని గమ్మడివానిపాలెం ప్రాధమిక పాఠశాలలో గురువారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవోనెంబర్ 117 వలన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం తగ్గిపోయిందని ఇలాగే కొనసాగితే కొంతకాలానికి ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగై పేదలకు ఉచిత విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ విషయమై విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించి ప్రభుత్వ పాఠశాలలో మనుగడను కాపాడడానికి చర్యలు తీసుకోవడంతో పాటు ఆంగ్ల మాధ్యమాన్ని కొనసాగించాలని కోరారు ఈకార్యక్రమంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శి వెంకటపతి రాజు, రాష్ట్ర కార్యదర్శి కోటాను శ్రీను, నాయకులు కరుణాకర్ రావు, రామకృష్ణ మురళీకృష్ణ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 7న నారాయణ్ సేవ సంస్థాన్ ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ

### -350 మందికి లింబ్, కాలిపర్స్ అందజేత

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త




దేశ విదేశాల్లో దివ్యాంగులకు మానవాళికి సేవలందిస్తున్న ఉదయపూర్ కు చెందిన నారాయణ్ సేవా సంస్థాన్ ఏపీ లోని దివ్యాంగుల కోసం ఉచిత నారాయణ్‌లింబ్ , కాలిపర్స్ ఫిట్టింగ్ కోసం ఈనెల 7వ ఆదివారం విశాఖలోని భారీ శిబిరాన్ని నిర్వహించనుంది. ఈ శిబిరం విశ్వనాథ్ కన్వెన్షన్, పోర్ట్ స్టేడియం కళావాణి ఆడిటోరియం ప్రాంగణంలో ఉదయం 8గంటల నుంచి సాయంత్ర 6గంటల మధ్య జరుగుతుంది గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సంస్థాన్ మీడియా అండ్ పబ్లిక్ రిలేషన్స్ డైరెక ్టర్ భగవాన్ ప్రసాద్ గౌర్ మాట్లాడుతూ గత 39ంవత్సరాలుగా వివిధ రాష్ట్రలలోని వికలాంగులకు ప్రయోజనం చేకూర్చేందుకు సంస్థ కృషి చేస్తుందన్నారు. రోడ్డు ప్రమాదంలో, ఇతర ప్రమాదాల కారణంగా చేతులు కాళ్ళు కోల్పోయి వైకల్యానికి గురైన వారిని ఎంపిక చేసి అవయవాలకు కొలతలు తీసుకుంది. విశాఖలో తొలిసారిగా 350మందికి పైగా దివ్యాంగులకు నారాయణ్ లింబ్ ధరించేలా సంస్థాన్ కొత్త జీవితాన్ని కానుకగా అందించనుంది ఈవ్యక్తులకు నారాయణ్ లింబ్ ఫిట్‌మెంట్ తర్వాత నడక కోసం క్రమబద్ధమైన శిక్షణ ఇవ్వబడుతుంది. ఈశిబిరంలో స్థానిక సంస్థ సేవా భారతి వనవాసి కళ్యాణ్ ఆశ్రమం, గుజరాతి సమాజ్ మార్వాడీ సమాజ్, ఆల్‌ఇండియా మార్వాడీ యువ మంచ్, ఏపీ బ్రహ్మణ కళ్యాణ్ సహా 20కి పైగా సామాజిక సేవా సంస్థలు సొసైటీ, లయన్స్‌క్లబ్ రోటరీ క్లబ్, అగర్వాల్ మహాసభ, మహావీర్ ఇంటర్నేషనల్ ఆరోహన్ ట్రైబుల్ సొసైటీ ఒరియా సమాజ్ గాయిత్రీ పరివార్, శ్రీవిష్ణుసేవా చారిటబుల్ ట్రస్ ్ట విప్రా ఫౌండేషన్ ఖండల్ విప్రసభ తదితర అసోసియేషన్ అనుబంధంగా ఉన్నాయి. ఈసందర్భంగా బ్రాంచ్ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్‌శర్మ, ఆశ్రమ ఇంచార్జి రాజేష్ రావత్, క్యాంపు పోస్టర్ విడుదల చేశారు. సామాజిక విశ్లేషకులు సన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విశేషంగా స్వర్ణపుష్పార్చన

సింహాచలం జూలై4 ప్రబాతవార్త



శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారికి ఆదివారం స్వర్ణపుష్పార్చన విశేషంగా జరిగింది. ఉదయం 7గంటలకు ఆలయ కల్యాణ మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి ,శ్రీదేవి, భూదేవిలను వేంజేపచేశారు. 108 స్వర్ణసెంపెంగపుష్పాలతో అర్చకులు స్వామికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. విశేషంగా హరతులు అందజేశారు. పూజలో పాల్గొన్న ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలును అందజేశారు. ఆలయ ఇన్‌చార్జ్ ప్రధానార్చకులు ఇరగవరపు రమణాచార్యులు తదితరలు ఈ పూజ నిర్వంహిచారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు..

పాడేరు, జూలై4, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జయంతి సందర్భంగా కేడిపేటలో ఉన్న అల్లూరి సమాధి వద్ద, కొయ్యూరు మండలం కినపర్తిపరిధిలో ఉన్న చుట్టుబంధ గ్రామాల్లో జరిగిన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేడిపేటలో ఉన్న అల్లూరి సమాది వద్దకు వెళ్లి పూలదండను పెట్టి ఘనంగా కొట్టగుల్లి సుబ్బారావు నివాళులు అర్పించారు. అలాగే చుట్టుబంధ గ్రామం వద్ద అల్లూరి విగ్రహానికి సుబ్బారావు పూల దండవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ డి.చిట్టిబాబు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎల్.భీమరాజు, కొయ్యూరు టిడిపి పార్టీ అధ్యక్షులు జి.పత్య నారాయణ, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు బేరా సత్యానారాయణ, ఎల్, చిన్నబ్బాయి, రావణాపల్లి సర్పంచ్ కె.చంద్రరరావు, మాజీ సర్పంచ్ కె.రాజు, వరలక్ష్మి టిడిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి జయంతి

సింహచలం జూలై 4, ప్రభాతవార్త



ప్రముఖ కాపు నాయకుడు వంగవీటి మోహనరంగ 77వ జయంతి 98వార్డు అడవివరంలో గురువారం ఘనంగా జరిగింది. పాత గోశాల జంక్షన్ వద్ద ఉన్న రంగా విగ్రహనికి వార్డు కార్పోరేటర్ పివి. నరసింహం, భీమిలి జనసేన ఇన్‌చార్జ్ పంచకర్ల. సందీప్, వార్డు అద్యక్షుడు మజ్జి సూరిబాబు, కాంగ్రెస్ నాయకులు పాశర్ల ప్రసాద్, కో-ఆపరేటివ్ అద్యక్షులు కర్రి.అప్పలస్వామి, కో-ఆపరేటివ్ ఉపాధ్య క్షులు బంటుబిల్లి, మహేశ్వరరావు తదితదరలు పూలమాలలు వేసి పలువురు కాపు నాయకలు నివాళు లర్పించారు. ఎన్ని.భాస్కర్‌రావు, శ్రీనివాస్, సత్యారావు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన ప్రజాప్రతినిధులు

రాజవొమ్మంగి, జూలై 4, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను రాజవొమ్మంగి జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, లబ్బర్తి యంపిటిసి, మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజుగురువారం సన్మానించారు. పాడేరు జిల్లా కేంద్రంలో జరిగిన అల్లూరి సీతారామరాజు 127 వజయంతి కార్యక్రమానికి ఆహ్వానం మేరకు జెడ్‌పిటిసి, యంపిటిసిలు వెళ్ళి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్‌కు పూలమాలలు వేసి శాలువాలను కప్పి మొక్కను జ్ఞాపికగా అందించారు. సమస్యలనుకలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు వెల్లడించారు. రాజవొమ్మంగి ఎపి గిరిజనసంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సీట్లు సంఖ్యను పెంచాలని, నిర్మాణ పనులు చివరిదశకు చేరిన 516 ఈజాతీయ రహదారికి ఇరుప్రక్కలు మొక్కలు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిటిసి, మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు, అంకం రవికుమార్ పాల్గొన్నారు.

## అల్లూరి పోరాటం భావితరాలకు ఒక స్ఫూర్తి : సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, జూలై 4, ప్రభాతవార్త



గిరిజన హక్కులు, స్వాతంత్ర్యం కోసం బ్రిటిష సామ్రాజ్యాన్ని అతిచిన్న వయస్సులో గడగడలాడించిన విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం భావితరాలకు ఒకస్ఫూర్తి అని రాజవొమ్మంగి పోలీస్‌సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు అన్నారు. గురువారం అల్లూరి 127వ జయంతి కార్యక్రమం రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో గల అల్లూరి విగ్రహానికి సిఐ, ఎస్ఐ, సిబ్బంది పూలమాలలను వేసారుఅతి చిన్న వయస్సులో గిరిజన ప్రజల కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు చరిత్ర చిరస్మరణీయమని ఎస్ఐ వెంకయ్య అన్నారు. కొండపల్లి గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, సర్పంచ్ కుంజం జగన్నాదంలు పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. అల్లూరి పోరాటంలో రాజవొమ్మంగి మండలానికి ప్రాధాన్యత ఉందని యంపిడిఓ అన్నారు. అల్లూరి పోరాటంలో కొండపల్లి గ్రామ ప్రాదాన్యతను సర్పంచ్ జగన్నాథం వివరించారు. కార్యదర్శి కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు. రాజవొమ్మంగి తహాశీల్ధారు కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ, డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సతనారాయణలు పూలమాలలను వేసారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, సీనియర్ అసిస్టెంట్ సచిన్‌కుమార్, త్రినాద్, విఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు. రాజవొమ్మంగి ఎపిఆర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అల్లూరి చిత్రపటానికి పూలమాలలను వేసారు. సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. లోదొడ్డి పంచాయతీ లోదొడ్డి, పూదేడు గ్రామాల్లో అల్లూరి జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. లోదొడ్డి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి హేమశ్రీ, ఉపసర్పంచ్ బుటారి రాజబాబు అల్లూరి చిత్రపటాలకు పూలమాలలను వేపారు. ఈకార్యక్రమంలో వార్డుమెంబర్లు, గిరిజన సంఘ మండల నాయకులు జర్తా రాజబాబు, బూసరి కళ్యాణ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి బాలికల వసతిగృహ అవకాశాన్ని వినియోగించుకోండి : సంక్షేమాధికారిణి దుర్గాభవాని

రాజవొమ్మంగి, జూలై 4 , ప్రభాతవార్త



బిసి బాలికలకు వసతిగృహాంలో ఉంటూ చదువుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని రాజవొమ్మంగి బిసి బాలికల వసతి గృహ నూతన సంక్షేమాధికారిణి పి.దుర్గాభవాని అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా అల్లూరి చిత్రపటానికి దుర్గాభవాని పూలమాలలను వేసారు. రాజవొమ్మంగి బిసి బాలికల వసతిగృహ సంక్షేమాధికారిణిగా పంపర బోయిన దుర్గాభవాని ఈనెల ఒకటో తేదీన విధుల్లోకి చేరారు. ఇప్పటి వరకూ ఏలేశ్వరం బిసి వసతిగృహ సంక్షేమాధికారిణి కల్పవల్లి ఇన్‌చార్జిగా భాద్యతలను నిర్వహించారు. కాకినాడ జిల్లా పెద్ధాపురం అసిస్టెంట్ బిసి సంక్షేమాధికారి కార్యాలయంలో పనిచేస్తున్న దుర్గాభవాని ఇటీవల ప్రమోషన్‌లో భాగంగా రాజవొమ్మంగి బిసి బాలికల వసతి గృహ సంక్షేమాధికారిణిగా వచ్చారు. ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకూ వసతిగృహాంలో ఉంటూ పాఠశాలల్లో చదువుకునే అవకాశం బిసి విద్యార్థినులకు ఉందన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాపారత్నం, లక్ష్మి, గన్నెమ్మ పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కారానికే గ్రామసభలు : తహాశీల్దారు డి.వి.సత్యనారాయణ

రాజవొమ్మంగి, జూలై 4, ప్రభాతవార్త




రెవిన్యూ సమస్యలు పరిష్కారానికే గ్రామసభలని మండల తహాశీల్ధారు డి.వి. సత్యనారాయణ అన్నారు. శరభవరం పంచాయతీ దాకరాయి గ్రామంలో సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి అధ్యక్షతన రెవిన్యూ గ్రామసభను నిర్వహించారు. ఈసం దర్భంగా తహాశీల్ధారు డి.వి.సత్య నారాయణ మాట్లాడుతూ భూమి సమస్యలు, ఆధాయ, కులధ్రువపత్రాలు, రేషన్‌కార్డుల వంటి సమస్యలపై ఈసభలో అర్జీలను తీసుకుని విచారణ జరిపి పరిష్కరించడం జరుగుతుందన్నారు. కొండరెడ్ల జనాబా జాబితాను సివిల్ సప్లయిస్ అధికారులు ఆదేశాలు ప్రకారం తమ సిబ్బంది సేకరిస్తున్నారన్నారు. దాకరాయి గ్రామసభలో 13 అర్జీలు వచ్చాయని తహాశీల్ధారు అన్నారు. సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి, తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లోతా లక్ష్మణరావు, విఆర్వో రామదాసు, మండల సర్వేయర్ రమణారెడ్డి, గ్రామ సర్వేయర్ పార్ధసారధి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కె.సచిన్‌కుమార్, వార్డుమెంబర్లు ప్రజలు పాల్గొన్నారు.

## అల్లూరికి ఘన నివాళి

మాకవరపాలెం జూలై 4 ప్రభాతవార్త



బ్రిటీష్ పాలకుల నిరంకుస పాలనకు వ్యతిరేకం మన్యం ప్రజల హక్కులకోసం అలుపెగని పోరాటం చేసిన విప్లవజ్యోతి అల్లూరి నేటి యువతకు అదర్శమని మండల టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లూరి రామునాయుడు అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద అల్లూరి సీతారామరాజు జయింతి సందర్భంగా విగ్రహానికి తహశీల్ధార్ మురళీ మోహన్‌రావుతో కలిపి మండల టిడిపి, బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహశీల్ధార్ మురళిమోహన్‌రావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చిన్నవయస్సులోనే బ్రిటీష్‌వారిని ఎదురించి దేశస్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడుగా చరిత్రలో నిలిచి వ్యక్తిగా కొనియాడారు. అల్లూరి క్రమశిక్షణ నేటితరం యువతరానికి ఎంతో అదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్ శంకర్ రావు మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము టిడిపి నాయకులు శేషుకుమార్ యర్రంశెట్టి వెంకట రమణ తమనార అప్పలనాయుడు రుత్తలరమణమ్మ గని శెట్టిస్వామి బిజెపి నాయకులు అడిగర్ల రాంబాబు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, CHITTURI BULI BHASKARA CHOWDARI S/O CHITTURI VARRAJU, R/O 58-14-87, VUDA LAYOUT, MARRIPALEM, VIZAG, changing my name from CHITTURI BULI BHASKARA CHOWDARI to CHITTURI BULLI BHASKARA CHOWDARY S/O CHITTURI VARRAJU henceforth being called as CHITTURI BULLI BHASKARA CHOWDARY for all purposes.

(Ro.No.13837)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



నూతన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర ప్రసాద్‌ను గురువారం ఉదయం ఆయన ఛాంబరులో కలిసి పుష్పగుచ్ఛం, దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెదెపా రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాస రావు, విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు - విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఈపిడిసిఎల్‌లో అల్లూరి జయంతి వేడుకలు


9లో

### దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో

## అల్లూరి ఒక మహోన్నతమైన శక్తి : అవంతి


9లో

## ఘనంగా అల్లూరి జయంతి ఉత్సవాలు

మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళులు - స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు చేపట్టిన తిరుగుబాటు ఒక ప్రత్యేకం - రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు


9లో

## గిరి ప్రదర్శన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టండి

### విశాఖ జిల్లా కలెక్టర్ హారేంధిర ప్రసాద్


9లో

## ఉక్కును ఆదుకోవాలి..

జీవీఎల్‌ని కోరిన బీజేపీ నాయకులు
కె.ఎన్నార్, బొండా యల్లాజీరావు, వలిరెడ్డి శ్రీనివాసరావు


9లో

## అల్లూరికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

మన్యం వీరుడు అల్లూరి సీతారామారాజుకు జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హారేంధిర ప్రసాద్ ఘన నివాళుల ర్పించారు గురువారం అల్లూరి 127వ జయంతిని పురష్కరి ంచుకొని కలెక్టరేట్ మీటింగ హాలులోని ఆయన చిత్రపటా నికి పూల మాలలు వేశారు. ఆయన సేవలను కొనియాడా రు. ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడిచి అల్లూరి స్ఫూర్తిని కాపాడాలని సూచించారు. అనంతరం తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, నగర మేయర్ గొలగాని హరివెం కటకుమారి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్లతో కలిసి బీచ్ రోడ్డులోని ది పార్కు సమీపంలో ఉన్న అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పి ంచారు. కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ ఏవో దేవ్‌ప్రసాద్, ఇతర విభాగాల సూపరింటెం డెంట్లు, కలక్టెరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఐపిఈ రెండవదశ నిర్మాణాన్ని చేపట్టండి

### కేంద్ర పెట్రోలియం శాఖామంత్రికి ఎంపి సీఎం రమేష్ విజ్ఞప్తి


9లో

### అందరూ సమిష్టిగా కృషి చేస్తే

## మండలం అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్


9లో

## గిరి ప్రదర్శన రోడ్డును పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ


9లో

### వైఎస్సార్ జయంతి వేడుకలు

## ఘనంగా నిర్వహించాలి : అవంతి


9లో



జిల్లా కలెక్టర్ ఎంఎన్ హారేంధిర ప్రసాద్ మర్యాదపూర్వకంగా గురువారం ఉదయం ఆయన ఛాంబర్లో సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్, అదనపు సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, వీఎంఆర్డీఏ కార్యదర్శి డి.కీర్తి, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. -విశాఖపట్నం ప్రభాతవార్త

## జగన్నాథుని రథోత్సవాలకు భారీ ఏర్పాట్లు


9లో

## యూపీఎస్సీ పోటీ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

14 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ -జిల్లాలో హాజరుకానున్న 5,729 మంది అభ్యర్థులు -జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్


9లో

## అధికారులు సమన్వయంతో పని చేయాలి..


9లో

నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి -జిల్లా విభాగాధిపతులతో సమావేశం : జిల్లా కలెక్టర్ ఎంఎన్ హారేంధిర ప్రసాద్


## భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అల్లూరి

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ


9లో

## కాసులిచ్చుకో... కబ్జా చేసుకో..!

మంగమారిపేటలో భూ బకాసురులు -సర్వే నెం.314 ప్రభుత్వ స్థలాలు కబ్జా -తూతూ మంత్రంగా చర్యలు -పుష్కలంగా స్థానిక వీఆర్వో అండదండలు..? మౌనం ప్రదర్శిస్తున్న రెవెన్యూ అధికారులు -కోర్టును ఆశ్రయిస్తామంటున్న స్థానికులు -కలెక్టర్ దృష్టి సారించాల్సిందే..


9లో

మంగమారిపేట ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అనధికార నిర్మాణం..

## అల్లూరి చిత్రకళా మందిరం ప్రారంభించిన అయ్యన్న పాత్రుడు


9లో

## విప్లవ వీరుడు అల్లూరికి ప్రముఖుల ఘన నివాళి


9లో

## విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి

భీమునిపట్నం, ప్రభాత వార్త



భీమునిపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అట్లాగే స్వామి వివేనంద వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ వెంకటప్పుడు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన ప్రాంతం అయిన విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగిలో జన్మించడం మన ప్రాంతం ఎంతో పుణ్యభూమిగా వర్ణించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గాడు.వెంకటప్పుడు, ఎంపీడీఓ వి.జానకీ, సింగనబంధ గ్రామ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుడ్డాల ఎల్లయ్య, గాడు తాతినాయుడు, పంచాయితీ విస్తరణ అధికారి అప్పలరాజు,హౌసింగ్ ఏఈ హుస్సేన్,ఎంఇఓ, తదితరులు పాల్గొని అల్లూరి సీతారామరాజుకి నివాళులర్పించారు.

## 50 శాతం సబ్సిడి పై విద్యుత్ మోటార్లు

### మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు హామీ

వి.ఆర్.పురం, జూలై 4,ప్రభాతవార్త:



పెద్దమట్టపల్లి గిరిజన రైతులకు 50 శాతం సబ్సిడి పై విద్యుత్ మోటార్లను అందిస్తానని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జలగం ప్రసాద్ రావు హామీ ఇచ్చారు. గురువారం మండల పర్యటనకు వచ్చిన జలగం రేఖపల్లి, పెద్దమట్టపల్లి గ్రామాల్లో పర్యటించారు. పెద్దమట్టపల్లి గ్రామంలోని దివంగత మాజీ ఎంపిపి గుంపెనపల్లి రాజులు స్థూపం వద్ద నివాళి అర్పించారు. రాజులు ఇంటికి వెళ్లి ఆయన కుమారుడు గుంపెనపల్లి మోహన్ (ఇఒఆర్డి), మనవడు రాజారావు (ఎపిపి)లను కలుసుకొని,వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక గిరిజన రైతులతో మాట్లాడారు. గిరిజన రైతులు, తమ పొలాలకు నీటి ఎద్దడి ఉందని, అందుకోసం విద్యుత్ మోటర్లు ఇప్పించాలని జలగాన్ని కోరారు. దీని పై స్పందించిన ఆయన ప్రభుత్వంతో సంబంధం లేకుండా 50 శాతం సబ్సిడి పై మోటర్లను అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమేలి లీలాకృష్ణా, ఆ పార్టీ నాయకులు సోడి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో కేసు ఛేదించాం

### నిందితులు కుటుంబ సభ్యులే .. పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ

ఎలమంచిలి, ప్రభాతవార్త జూలై 4:



ఎలమంచిలిపట్నంలో సంచల రేపిన సున్నం సతీష్ హత్య కేసు, సతీష్ తల్లి సున్నం రాజానాగ మణి ఫిర్యాదు ఇచ్చిన 24 గంటల్లో పోలీసులు కేసు చేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పరవాడ డిఎస్పి సత్యనారాయణ తెలిపారు. ఈ విషయంపై గురువారం నాడు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సత్యన్నారాయణ మాట్లాడుతూ కుటుంబ కలహాలు, ఆస్తి కోసమే పథకం ప్రకారం సున్నం సతీష్ కుమార్ హత్య జరిగిందని, ఈ విషయం నిందితులు ఇద్దరూ ఒప్పుకునీ లొంగిపోయారని డి.ఎస్.పి సత్యనారాయణ చెప్పారు. దీనిపై పూర్తి విచారణ అంశా లన్నీ కోర్టుకి సమర్పించి నిందితులను కోర్టుకు హాజరు పర్సున్నట్లు సత్యనారాయణ చెప్పారు. వీరిపై రౌడీ షీటర్ కూడా ఓపెన్ చేస్తామన్నారు. స్థానిక సీఐ షేక్ గఫూర్, పట్టణ ఎస్సై పాపినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎస్పీ

గొలుగొండ జులై 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఏఎల్ పురం మైత్రి గ్రంథాలయం వద్ద అల్లూరి యువజన సంఘం ఏర్పాటు చేసిన అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అల్లూరి నింపిన ఉద్యమం స్ఫూర్తి ఈ ప్రాంత ప్రజల్లో కనిపిస్తుందని అన్నారు. గిరిజనుల కోసం ఉద్యమంలోకి దిగి తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఘన కీర్తి ఎప్పటికీ అల్లూరికే చెందుతుందని కొనియాడారు. పోలీస్ శాఖ విశ్రాంతి ఉద్యోగులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన మైత్రి గ్రంథాలయం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశిష్ట అతిథి వి వీరభద్ర శర్మ, డీఎస్పీ మోహన్, సిఐలు హరి, వెంకటరమణ, సోమశేఖర్, స్వామి నాయుడుతోపాటు ఏఎల్పురం సర్పంచ్ లోచుల సుజాత ఎంపీపీ గజ్జల మణికుమారి, విగ్రహ దాతలు ఎం. వి సుబ్బరాజు, దత్ల బుచ్చిరాజు, మైత్రి గ్రంథాలయం సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ఉద్యమకారులకు అల్లూరి స్ఫూర్తిదాయకం

### టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు , మాజీ మంత్రి కిడారి

పాడేరు,జూలై4,ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు 128 జయంతి సందర్భంగా అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాడేరు లో అల్లూరి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమ కారులకు ఆదివాసులకు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాలు ఎంతో స్ఫూర్తి దాయకం అనీ ఆదివాసీ ప్రాంతం అన్యానికి దోపిడీకి గురి అయినప్పుడు ఆదివాసుల పక్షాన పోరాటం చేసి ఆదివాసులకు చైతన్యం నింపిన స్వతంత్ర సమర యోధులు అల్లూరి సీతారామరాజు అనీ ఆదివాసీ ప్రాంతం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అబివృద్ధి జరుగుతుందని ఆదివాసీ ప్రాంతంలో 100%శాతం ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ దే అనీ %+ూ మీా చీూ 275 ,+ూ చీూ% - 3 ద్వారా ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ఎన్టీ రామారావు,చంద్రబాబు దే అనీ,చంద్రబాబు నాయకత్వంలో ఏజెన్సీ అబివృద్ధి జరుగుతుందని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టిడిపి నాయకులు నరంజి ప్రసాద్, కీల్లో లైకొన్, గడుతుల మురళి, బుక్క రాజేంద్ర తదతరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై కళాజాత

గాజువాక,జులై 4,ప్రభాతవార్త :



బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన కళాజాత అందరినీ ఆకట్టుకుంది. జీవీఎంసీ 66 వ వార్డు,అజీమాబాద్ అంగన్వాడీ కేంద్రం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర్ బాలికలు,బాలింతలు,గర్భిణిలు,మహిళలకు బాల్య వివాహాల వలన తలెత్తే ఇబ్బందులను ఆట,పాటల ద్వారా వివరించారు. బాలల హక్కులు,చట్టాలు,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ వంటి అంశాలతో పాటూ అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలు,గర్భిణీలు,చిన్నారులకు అందించే పౌష్టికాహారం, తదితర వాటిపై స్థానికులకు అవగాహన కల్గించారు.కార్యక్రమంలో గాజువాక ఐసిడిఎస్ సూపర్వైజర్ స్రవంతి, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్కె మునిరా బేగం,ఎం ఎస్ కె ప్రవీణ,కళాజాత సభ్యులు, డ్వాక్రా మహిళలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు

గాజువాక,జులై4,ప్రభాతవార్త:



జీవీఎంసీ 72వ వార్డు శ్రీనగర్ లో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్బంగ ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘణంగా నివాళులర్పించారు. గాజువాక బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ బ్రిటిషర్లను గడగడ లాడించిన గొప్ప విప్లవ వీరుడని అన్నారు. ప్రధాని మోది బీమవరంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారని గుర్తు చేసారు. కార్యక్రమంలో నాయకులు వి.రోహిణి,గూటూరు శంకరరావు, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల గుండెల్లో అల్లూరి ఎప్పటికీ ఆరాధ్యుడే ..

నక్కపల్లి,జూలై 4,ప్రభాతవార్త



చరిత్ర ఉన్నంత వరకు మన్యం ఆదివాసీ గిరిజనుల గుండెల్లో అల్లూరి సీతారామరాజు ఎప్పటికి ఆరాధ్యుడేనని గురువారం విప్లవ కెరటం అల్లూరి సీతారామరాజు 127.వ జన్మదిన వేడుకలను ఏవో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న , అల్లూరి విగ్రహానికి పటానికి పూల మాలలువేసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. బ్రిటీష్ సామ్రాజ్యం కబంధ హస్తాల నుండి భారతదేశ విముక్తి కోసం అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం, దేశం కోసం అల్లూరి చేసిన ప్రాణత్యాగం ఎన్నటికి మరువలేని దన్నారు. అల్లూరి పోరాట స్ఫూర్తిని నేటి యువతకి మార్గదర్శన్నారు. తాసిల్దార్ ఎం. శ్రీకాంత్, ఎంఈఓ నరేష్ ,ఈవో పి ఆర్ డి సత్యనారాయణ, జె ఈ నాగభూషణం, జ్యోతి ,మూర్తి, పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్ ,మజ్జి శ్రీను, సాయి లక్ష్మి, నర్సింగరావుతోపాటు పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

## అల్లూరి సేవలు పల్లెలకు అందిద్దాం..





నక్కపల్లి, జూలై 4:

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సేవలు పల్లె ప్రజలకు అందించే విషయంలో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని పిలుపునిస్తూ క్షత్రియ సేవా సంఘం మండలంలోని వేంపాడుకు చెందిన వారి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘన నివాళులర్పించారు. గురువారం అల్లూరి 127వ జయంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏవో దెందుకూరు సీతారామరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేశారు. వారితోపాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి సేవలను కొనియాడారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడిచి అల్లూరి స్ఫూర్తిని కాపాడాలని సూచించారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోశాల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పుశెట్టి వెంకటేష్, బుజ్జి, కొప్పిశెట్టి కొండబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు ,మాజీ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జిరాజు), బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీని వాసరావు, విశ్రాంతి నీటిపారుదల శాఖ అధికారి కల్లేపల్లి సుబ్బరాజు, వీసం రాజు, గునుపూడి సర్పంచ్ ఐనంపూడి చిన్న పేర్రాజు (బాబు), అయినంపూడి అప్పలరాజు, ఇందుకూరి సుధారాజు, విజయ రాజు, పాకలపాటి రవిరాజు, గింజల లక్ష్మణరావు, పోలునాటి నానాజీ, కొంద్రకాసులు, మీగడ సత్యనారాయణ మూర్తి ,కెవి సత్యనారాయణ, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, పళ్ళ రాంబాబు, వైబోయిన వెంకటరమణ, దార్ల కృష్ణ, కొలనాటి అప్పారావు, వోయుఆర్డి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, వేంపాడుకు చెందిన క్షత్రియ సేవా సంఘం సభ్యులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి

భీమునిపట్నం, ప్రభాత వార్త:



జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు జరిగాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కొప్పల ప్రభావతి రమేష్ విచ్చేసి రమేష్ ఆర్థిక సహాయంతో స్థానిక బంగ్లామెట్ట స్కూలు పిల్లలకి బుక్స్ పంపిణీ చేయడం జరిగింది కొప్పల రమేష్ మాట్లాడుతూ విప్లవ వీరుడు మన ప్రాంతంలోని పుట్టడం మనకు చాలా గర్వకారణం పిల్లల్లోని ఇలాంటి పోరాట స్ఫూర్తి ఉండాలని అల్లూరి సీతారామరాజుని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో బంగ్లామెట్ట ప్రాథమిక స్కూల్ హెచ్ఎం రెడ్డిపల్లి అప్పలరాజు స్కూల్ టీచర్స్ భీమిలి నియోజవర్గ టిఎన్టిసి అధ్యక్షులు మద్దెల దేవుళ్ళు విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిలకా నర్సింగ్ రావు భీమిలి నియోజకవర్గం ఎస్సీ సెల్ సెక్రెటరీ నరవరామారావు యూత్ మాజీ అధ్యక్షులు కొప్పల కృష్ణ సీనియర్ నాయకులు సరగడ నర్సింగరావు గరే చంద్రమౌళి ,ఎర్నింటి వెంకటరమణ ,జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ ఉపాధ్యక్షులు దొంతల పైడిరాజు, యూత్ అధ్యక్షుడు గరే సదానంద ,జనసేన నాయకుడు నరివి రాజు, బీసీ అధ్యక్షుడు దంతల సూర్య , యువ నాయకుడు తమ్మిన శ్రీను, యూత్ ప్రధాన కార్యదర్శి దండి వెంకటేష్ , జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు మద్దెల సుబ్బారావు, సీనియర్ నాయకుడు తాటిపూడి అప్పలరాజు, గిడుతూరి శ్రీను, విశాఖ జిల్లా పార్లమెంటరీ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్ ,భీమిలి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పందిరి నాని బాబు, సీనియర్ నాయకులు పొట్నూరి శ్రీను, బాలకృష్ణ ఫ్యాన్స్ రాజా సీనియర్ నాయకులు కోసూరి రాంబాబు తమ్మిన శ్రీను యువ నాయకుడు పోతిన సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై అవగాహన సంచిక ఆవిష్కరణ

### డీఎస్పీ సత్యనారాయణ

ఎలమంచిలి, ప్రభాతవార్త 4:



ఎలమంచిలి పట్టణంలో గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పి సత్యనారాయణ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జూలై ఒకటో తారీకు నుంచి కొత్తగా ప్రవేశపెట్టిన చట్టాలపై అవగాహన కోసం బుక్లెట్ ద్వారా అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ బుక్లెట్లో కొత్త చట్టాలపై పూర్తి సమాచారం ఉంటుందని ప్రతి ఒక్కరికి కొత్త చట్టాల గురించి తెలుసుకోవడం ఎంతైనా ఆవశ్యకత ఉందన్నారు . జూలై ఒకటో తారీకు నుండి పాత చట్టాలు ఐపిసి సిఆర్పిసి చట్టాలు రద్దు అయ్యాయని వీటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక సురక్ష చట్టాలు అమల్లోకి వచ్చాయని అన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ గఫూర్, పట్టణ ఎస్ఐ పాపినాయుడు పాల్గొన్నారు.

### పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

పట్టణంలో ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు డి.ఎస్.పి సత్యనారాయణ తెలిపారు పట్టణ స్టేషన్లో విలేకరుల సమావేశంలో డిఎస్పి సత్యనారాయణ మాట్లాడుతూ ఎలమంచిలిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని తన దృష్టికి వచ్చిందని గత నాలుగు నెలల నుంచి ఎలక్షన్లు హడావుడిలో ఉండడంతో సిబ్బంది తక్కువగా ఉండటంతో ఈ సమస్య ఉందని ప్రస్తుతం అంతా సజావుగా ఉండటంతో సిబ్బంది కూడా ఉండడంతో ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు డి.ఎస్.పి తెలియజేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ పట్టణ ఎస్ఐ పాపినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి 4వ జోన్‌లో వేలంపాట నిర్వహణ

విశాఖపట్నం, ప్రభాత వార్త:

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ పరిధిలో డైక్స్ ట్యాంక్, జగదాంబ, పాత బస్ స్టాండ్ ఫేజ్-2, పద్మనగర్, సూర్యాబాగ్ నందు వాణిజ్య సముదాయాలలోని పలు దుఖాణాలకు, అంబేద్కర్ కళ్యాణ మండపం, రామకృష్ణా రైతు బజార్, రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్లు ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. వాణిజ్య సముదాయాలలో గల దుఖాణాలకు, కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్తకిచ్చుటకు గాను ఈ నెల15వ తేదీ ఉ.గం.11 లకు జీవీఎంసీ 4వ జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడునని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు.మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## ఎంపీ బాబూరావును కలిసిన నాయకులు

నక్కపల్లి: ప్రభాతవార్త:



రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు మొట్టమొదటిసారిగా సమావేశాలు హాజరై తిరిగి విశాఖ చేరుకున్న సందర్భంగా ఆయనను నియోజక వర్గానికి చెందిన వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. కలసిన వారిలో శ్రీపతి రాజు, మాజీ మార్కెటింగ్ చైర్మన్ మామిడి చంటి, మాజీ జడ్పిటిసి నీలేంద్రేశ్వరరావు, పెద్ద ఈశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## అల్లూరిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

### సిపిఎం జిల్లా నేత పూనెం సత్యనారాయణ

వి.ఆర్.పురం,జూలై 4,ప్రభాతవార్త:



చరిత్ర ఉన్నంత వరకు మన్యం ఆదివాసీ గిరిజనుల గుండెల్లో అల్లూరి సీతారామరాజు ఎప్పటికి ఆరాధ్యుడేనని, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ స్పష్టం చేశారు. గురువారం విప్లవ కెరటం అల్లూరి సీతారామరాజు 175.వ జన్మదిన వేడుకలను సిపిఎం నేతలు ఘనంగా జరుపుకున్నారు. రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. బ్రిటీష్ సామ్రాజ్యం కబంధ హస్తాల నుంచి దేశ విముక్తి కోసం అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం, దేశం కోసం అల్లూరి చేసిన ప్రాణత్యాగం ఎన్నటికి మరువలేని దన్నారు. అల్లూరి పోరాట స్ఫూర్తిని నేటి తరం యువత అలమర్చుకొని,ప్రజా సమస్యల పై పోరాడాలని పూనెం పిలుపునిచ్చారు. శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, కార్యదర్శివర్గ సభ్యులు పంకు సత్తిబాబు, వాళ్ళ కృష్ణారెడ్డి, జ్యోతిబస్, సోడి మల్లయ్య, కుంజ కన్నయ్య, చల్లా హజ్రత్, నాళ్ళవరపు ప్రకాష్ రావు, చీరపు తాతబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరికి జిల్లా అదనపు ఎస్పీ నివాళి

అనకాపల్లి, ప్రభాత వార్త, జూలై 4:



అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ అధికారులు, సిబ్బంది చిత్రపటానికి పూలమాలలుతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి జయంతిని జరుపుకోవడం తెలుగు జాతికే కాకుండా దేశానికే గర్వకారణమని అన్నారు. అల్లూరి సీతారామరాజు భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన విప్లవ వీరుడని, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ వారికి కంటిమీద కునుకులేకుండా చేశాడన్నారు.విప్లవాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను హింసిస్తుండడంతో, ప్రాణ త్యాగానికి సిద్ధపడి 1924, మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన లొంగిపోయి ఆంగ్లేయుల తూటాలకు తుదిశ్వాస విడిచారన్నారు. ఆయన పోరాటం మాత్రం శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో ఇనస్పెక్టర్ లక్ష్మణ మూర్తి, చంద్రశేఖర్, గణేష్, కుమారస్వామి, ఎస్సైలు ప్రసాద్, శ్రీనివాస్, రామారావు, రఘువర్మ, వెంకటేశ్వరరావు, సావిత్రి, దివ్య, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నక్కలపుట్టులో ఘనంగా అల్లూరి జయంతి

పాడేరు,జూలై4,ప్రభాతవార్త:



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నక్కలపుట్టు జంక్షన్ వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆద్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి నాగరాజు పూల దండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బొర్రా నాగరాజుతో పాటు స్థానికులు బేరి విశ్వనాథం,భూపాల్,కర్రి రమణ,పాపారావు,జగదీష్, సత్యారావు,పాలవిల్లి గ్రామస్తులు పాల్గొని అల్లూరికి నివాళులు అర్పించారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తి నింపిన వీరుడు అల్లూరి

### ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్

పాడేరు, జూలై4,ప్రభాతవార్త:



విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు 127వ జయంతి వేడుకలు ఐటిడిఏ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్ ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామ రాజు, గాం మల్లుదొర, విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భగవాన్ బిర్సాముండా విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఐటిడిఏ సమావేశ మందిరంలో అల్లూరి సీతా రామరాజు చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ సీతా రామరాజు ఆయుషు తక్కువైనా కీర్తి గొప్పదని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి స్వాతంత్ర సాధనకు నాంది పలికిందన్నారు. బ్రిటిష్ వారిపై యోధుల గురించి పాఠశాల విద్యార్థులకు త్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తిరుగుబాటు చేసిన పోరాట అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్.ప్రభాకర్, ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ఇ ఇ డి. వి. ఆర్ ఎం.రాజు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, ప్రాజెక్టు ఉద్యాన వన అధికారి ఎన్. అశోక్, ఎ ఎ ఓ శ్రీనివాస కుమార్, గురుకులం ప్రిన్సిపాల్ మూర్తి, ఎన్. సీతారామయ్య, ఐటిడి ఏ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి జయంతి

అరకులోయ, జూలై 4, ప్రభాత వార్త :



అరుకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాలకు చెందిన చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుక ఘనంగా జరిగింది. ముందుగా కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కే. భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సిహెచ్ రామకృష్ణ మరియు కళాశాల అధ్యాపకులు కలసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ మన్య ప్రాంత ప్రజలకు ఎంతగానో సేవలు అందించిన గొప్పనాయకుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. చరిత్ర అధ్యాపకురాలు వైవిజయలక్ష్మి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమ కాలంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల రక్షణకు ఎంతగానో కృషి చేసిన గొప్ప వీరుడు అల్లూరి సీతారామ రాజు అన్నారు. ఆర్ట్స్ విభాగాధిపతి పి. నాగబాబు మాట్లాడుతూ యావత్ భారతదేశం చరిత్రలోనే తను గిరిజనుడు కానప్పటికీ గిరిజనుల కోసం తన ప్రాణాలను అర్పించిన గొప్ప స్వతంత్ర సమర యోధుడు అల్లూరి అన్నారు. ఈ సందర్భంగా నిన్న నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే పుష్పరాజు ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి. కొండబాబు ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఎం మనీతో కుమారి అధ్యాపకులు పి. సుందరిరాణి ఎల్ఎంఎస్ గణేష్, ఎస్.రాజు, బి. లచ్చన్న, వి. కామేశ్వరరావు, ఎస్. అప్పారావు, బి.గురవయ్య , ఆర్ట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లూరికి మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఘన నివాళి

పాడేరు,జూలై4,ప్రభాతవార్త:



మన్యం వీరుడు అల్లూరిసీతా రామరాజు జయంతి సందర్భంగా పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆద్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నివాసంలో అల్లూరి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అల్లురికి నివాళులు అర్పించిన వారిలో చింతపల్లి ఎంపీపీ అనుషాదేవీ,వైసిపి ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 128 లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

ముంచంగిపుట్టు, జూలై 4, ప్రభాతవార్త:

మండల పరిధిలో గల కిలగాడ పంచాయతీలోని 128 గృహాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు గురువారం అందించడం జరిగిందని హౌసింగ్ ఏఈ సిహెచ్ కృష్ణారావు తెలిపారు. గురువారం కిలగడ పంచాయతీ పరిధిలో గల గ్రామాలను సందర్శించి ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందని అందులో భాగంగా చెరువు పాకల గ్రామంలో ఆరు గృహాలకు పడాల్ పుట్టు గ్రామంలో ఎనిమిది గృహాల కు చెందిన లబ్ధిదారులకు ఇప్పటికే 70 వేల రూపాయలు చొప్పున నిధులు వారి వారి ఖాతాల్లో జమ అయ్యాయని ఆయన తెలిపారు. ఏఈతో పాటు గృహ నిర్మాణ శాఖ వర్కిఇన్స్పెక్టర్ కే కృష్ణారావు , తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కును ఆదుకోవాలి జీవీఎల్‌ని కోరిన బిజేపీ నాయకులు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని స్వంత గనులను కేటాయించి వాజపేయ్ హయాంలో మాదిరిగా ప్రభుత్వ నిధులు కేటాయించి పూర్తి స్థాయి సామర్థ్యం ఉత్పత్తి చేస్తే పూర్తి లాభాల బాటలో పయనిస్తుందని జివిఎల్ నరసింహారావు ని బిజేపీ నాయకులు కోరారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 32మంది ప్రాణ త్యాగాలతో 26వేల ఎకరాలు భూమిని త్యాగం చేసిన నిర్వాసితుల భవిష్యత్ దృష్టి లో పెట్టుకొని ప్లాంట్ ను పరిరిరక్షించాలని అన్నారు మొదటి నుంచి ప్లాంట్ పరిరక్షణ కొరకు మీరు చేసిన కృషికి కృతజ్ఞతలు అని, మీరే ఏదోవిధంగా ప్రభుత్వం పెద్దలను ఒప్పించే సామర్థ్యం ఉన్న నేత అని కారి ్మకులు అధికారులు నిర్వాసితులు విశ్వాసంతో ఉన్నారని అన్నారు. ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే త్వరలోనే లాభాల బాట పడుతుందని ప్రస్తుతం కార్మికులు జీతీలు కూడా సకాలంలో చెల్లించడం లేదని దీనిపై కూడా తమరు దృష్టి పెట్టాలని అన్నారు. దీనిపై స్పందించిన ఆయన అన్నివైపులనుంచి నా శక్తి మేరకు ప్రయత్నం చేస్తున్నానని త్వరలోనే మంచి శుభవార్త వింటారని అన్నారు. ఈకార్యక్రమంలో బిజేపీ జిల్లా కార్యదర్శి ,డెమోక్రటిక్ స్టీల్ పాంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ బొండా యల్లాజీరావు, గాజువాక కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు జిలా లోటీసీ మోర్చా అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసరావు సుబ్రహ్మణ్యం సనపల రామకృష్ణ వీసా వెంకటరమణ, ఆడారి వెంకటరమణ,ఏడిద భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధుని రధోత్సవాలకు భారీ ఏర్పాట్లు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

టౌన్ కొత్తరోడ్డులోని శ్రీజగన్నాధస్వామి కళ్యాణం, రధయాత్రకు భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో టి రాజగోపాల్ రెడ్డి గురువారం దేవస్థానంలో ఏర్పాట్లు చేసిన మీడియా సమావేశంలో తెలియ జేశారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఈనెల 6వ తేదీ సాయంత్రం నేత్రోత్సవం సుభాద్రాదేవి శాంతి కళ్యాణం జరుగుతుంది. ఈనెల 7వ తేదీ సాయంత్రం తొలిరథధయాత్రను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభిస్తారు. టౌన్ కొత్త రోడ్డు నుంచి టర్నర్ సత్రం వరకూ ఈ యాత్ర సాగుతుంది. ఈనెల 8నుంచి దశావతారాలు ఉంటాయి ఈనెల 8నస్వామివారు మత్స్య, 10న వరాహ, 11, 12 తేదీల్లో నృసింహ, 13న వామన, 14న పరుశరామ, 15న రామ, 16న కృష్ణ 17న శేషపాన్పు అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు. 18న తిరుగు రధయాత్ర, మూడు దేవస్థానాలు సింహాచలం కూర్మనాధ, రామతీర్థం, నుంచి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. తొలి రధయాత్రసందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం అన్నసంతర్పణ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఉచిత దర్శనం ఉంటుంది. ఈఉత్సవాలకు కనీసం 2.5లోల నుంచి 3లోల వరకూ భక్తులు హాజరుకానున్నారు. ఈమీ డీయా సమావేశంలో అర్చకులు, పి.రంగనాధాచార్యులు, యేడిద సురేష్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## యూపిఎస్సి పోటీ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

యూపీఎస్సీ ఈ నెల 7న నిర్వహించబోతున్న ఈపీఎఫ్ఓ, ఈఎస్ఐసి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యూపీఎస్సీ నియమించిన పరిశీలకులు పరీక్షా కేంద్రాలను శుక్రవారం సందర్శించి పరిశీలిస్తారన్నారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సూపర్ వైజర్లు పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశంలో యూపీఎస్సీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంప్లాయి ప్రోవిడెంట్ ఫండ్ ఆర్గనైజషన్ పర్సనల్ అసిస్టెంట్స్ ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నర్సింగ్ ఆఫీసర్స్ పోస్టులకు సంబంధించిన పరీక్షలు ఈనెల 7వ తేదీన జరుగనున్నాయని తెలిపారు. ఈపీఎఫ్ఓ పరీక్ష ఉదయం 9.30నుంచి 11.30 గంటల వరకు ఈఎస్ఐసి పరీక్ష మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటలవరకు జరుగుతాయన్నారు. ఈపరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 5,729మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు యూపీఎస్సీ మార్గదర్శకాలు తు.చా. తప్పక పాటించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వగుర్తింపు కార్డు తప్పని సరిగా తీసుకురావలన్నారు. ప్రశ్నాపత్రాలుచేరిన నాటి నుంచి పరీక్ష పూర్తయి బండిల్స్‌ను యూపీఎస్సీకి చేరవేసే వరకు నిబంధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరిటెండెంట్లకు ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు క్యాలిక్యులేటర్‌స్మార్ట్ వాచెస్ ఇతర స్మార్ట్ పరికరాలను తీసుకురాకూడదని చెప్పారు. అభ్యర్థులను క్షుణంగా తనిఖీచేసిన తర్వాతే పరీక్షాకేంద్రలోనికి అనుమతించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పరీక్షా సమయానికి అరగంట ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవలని అన్నారు. పరీక్ష నిర్వహించే రోజున విద్యుత్ సరఫరాకుఎలాంటి అంత రాయం లేకుండా ఏపీఈపీడీసిఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఎఎన్ఎమ్‌లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని వైద్యారోగ్య శాఖాధికారులకు తెలిపారు. తాగునీరు వంటివి సదుపాయాలతో పాటు పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సమన్వయంతోఓ పనిచేయాలని ఎలాంటి లోటు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించ దానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు.

## ఈపీడీసీఎల్‌లో అల్లూరి జయంతి వేడుకలు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించింది. గురువారం సంస్థ కార్పొరేట్ కార్యాలయం ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సంస్థ చైర్మన్ మేనేజింగ డైరెక్టర్ పృధ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్ ఫైనాన్స్ డి చంద్రం సంస్థ ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సీఎండి పృధ్వీతేజ్ మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో అఊలఇ ధైర్యసాహసాలు ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరిచి వారిలో జాతీయతా భావాన్ని దేశభక్తినీ పురిగొల్పాయన్నారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు వి విజయలలిత, బి రామచంద్రప్రసాద్, ఎం రామకృష్ణ డి సుమన్ కళ్యాణి అచ్చిరవికుమార్, జె శ్రీనివాసరావు ఎస్ మసిలమణి ఎస్ హరిబాబు ఎన్ వి రమణమూర్తి జనరల్ మేనజర్లు కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అందరూ సమిష్టిగా కృషి చేస్తే మండలం అభివృద్ధి చెందుతుంది

ఎలమంచిలి, జూలై 4, ప్రభాతవార్త

అందరూ సమిష్టిగా కృషి చేస్తే మండలం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. ఎంపీపీ గోవింద్, వైస్ ఎంపీపీ శేషు, జెడ్పిటీసి సంధ్యారాణిలను ఘన సన్మానించారు. సత్కరిం చారు.ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనా వారు ప్రతి విషయం తెలుసుకోవాలి అలా తెలుసుకున్నప్పుడు ప్రజలకు మీరు ఎం చేస్తున్నారు. అన్నది అర్థమవుతుందని అలా కాకుండా వచ్చేమా సమావేశాలకి ఆలకించేమా వెళ్లిపోయామా అన్నట్లు ఉండరాదని సర్పంచులకు ఎంపీటీసీలకు సూచించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఎలమంచిలి పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఎంపీపీ బోదుపు గోవిందు అధ్యక్షతను నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన అధికారులను మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల గురించి పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జలజీవన్ మిషన్ గురించి, పాడి పశువులకు వ్యాక్సినేషన్ గురించి అధికారులు చెబుతుండగా వాటిని గురించి సర్పంచులను అడిగారు. సర్పంచ్ల దగ్గర నుంచి సరైన సమాచారం ఏకపోవడంతో మీరు మూడునన్నర సంవతసరాల నుంచి ప్రజాప్రతినిధులుగా ఆయా గ్రామలలో వ్యవహరిస్తున్నారని కనీసం అవగాహన లేకపోతే ఎలాగని ప్రశ్నించారు. అనంతరం జలజీవన్ మిషన్ పశువులకు వ్యాక్సినేషన్ గురించి పూర్తిగా వారికి అర్థయమ్యేటట్లు తెలియజేశారు. అనంతరం కొందరు సర్పంచులు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే దీనిపై అధికారులు వివరణ అడిగారు అనంతరం రెవెన్యూ శాఖలో సర్వేయర్ పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వకపోవడంతో ఎమ్మార్వోను ఆ సర్వేయర్ కు షోకాజ్ నోటీస్ ఇవా ్వల్సిందిగా ఆదేశించారు. అనంతరం రేగుపాలెం గ్రామంలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయిని అది సిమ్స్ సంబందించిన భూమిలో కోర్టులో ఉండగా అక్కడ మట్టి తవ్వకాలు జరుగుతున్న మీరు ఎందుకు పట్టించుకోలేదంటూ సెక్రటరీగా తనకు ఇంతవరకు తెలియదని సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మీరు ఆ గ్రామానికి సెక్రటరీ అని మీ విధుల ఏ విధంగా ఉంటాయో మీకు తెలీదా అంటూ ప్రశ్నించారు. అనంతరం ప్రభుత్వం అధికారులను తమ తమ పరిధిలోగల గ్రామాలలో చేయుచున్న పనులను గురించి పూర్తిగా తెలుసుకున్నారు. అనంతరం అధికారులను ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరం చెందుతాయని తద్వారా నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలో గంజాయి అన్న వాళ్లు ఎక్కడ ఉండరాదని అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇప్పటికే అందరి అధికారులతో తాను ఈ విషయంపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని అన్నారు. ఈకార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీలు రాజాన శేషు, జడ్పిటీసీ సేనాపతి సంధ్యారాణి, మండల రెవెన్యూ అధికారి అప్పలరాజు, ఎంపీడీవో అప్పలనాయుడు వివిధ శాఖలకు చెందిన అధికారులు సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి..

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

జిల్లాలోని శాఖాధికారులు సమన్వయంతో పని చేయాలని బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధ్రిర ప్రసాద్ సూచించారు. నిర్ధేశిత లక్ష్యాలను చేరుకుంటూ జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా శాఖపరంగా పథకాల అమలు వాస్తవ పరిస్థితులు పెండింగ్ అంశాలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. శాఖలవారీగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రతిపాదనల నివేదికను మూడు రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం సాయంత్రం జిల్లా అధికారులతోపరిచయ కార్యక్రమం జరిగింది. జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ భాగస్వామయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. అక్కడ వచ్చే ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం చూపాలని చెప్పారు. ఇక నుంచి ఫైళ్లను ఈ ఆఫీస్ ద్వారానే పంపాలని స్పష్టం చేశారు దినపత్రికల్లో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై అధికారులు తక్షణమే స్పందించి అదే రోజు ప్రతిస్పందన ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీసీఈవో ఎం పోలినాయుడు డీఆర్డీవో పీడీ శోభారాణి డ్వామా పీడీ సందీప్ డీఈవో ఎం పోలినాయుడు డీఆర్డిఏ పీడీ శోభారాణి డ్వామా పీడీ సందీప్ డీఈవో ఎల్ చంద్రకళ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి ప్రముఖుల ఘన నివాళి

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురష్కరించుకొని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యే రామకృష్ణ బాబు, జీవీఎంసీ పరిధిలోని బీచ్ రోడ్డు పార్క్ హోటల్ జంక్షన్ వద్ద వున్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి గురువారం పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కె సతీష్, టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పివి సురేష్ బిఫెన్ జైన్ విల్లూరి భాస్కర్ జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు డాక్టర్ వి సన్యాసిరావు ప్రధాన వైధ్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ కార్యదర్శి పి నల్లన్నయ్య ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫణిరామ్ పర్యవేక్షక ఇంజనీర్లు పివివి సత్యనారాయణ రాజు, కృష్ణారావు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అల్లూరి మహోన్నతశక్తి

భీమిలి, జూలై 4, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు 127వ జయింతి పురస్కరించుకుని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి వైసీపీ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశం కోసం యువ్వనప్రాయంలో ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు మన నియోజకవర్గం లో మన మండలంలో పాండ్రంగి లో జన్మనించడం మన అందరి అదృష్టం అలాంటి యోధుడు ని స ్మరించుకోవడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. వేడులకలో భాగంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి సమాంజలి ఘటించగా వైసీపీ నాయకులు కార్యకర్తలు జోహార్ మన్యం వీరుడు అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అఊలఇ సీతారామారాజు దేశానికి భక్తుడైన నేను ఆయన ఆశయాలకు భక్తుడిని ఎందుకంటే ఈరోజు మనం అనుభవిస్తున్నస్వేచ్ఛ స్వాతంత్ర్యం అడిగితే వచ్చింది కాదని ప్రపంచంలో రవి అస్తమించని రాజ్యంఏదైనా ఉందంటే అది కేవలం బ్రిటిష్ సామ్రాజ్యం అని తెల్లదొరలు గా పిలువబడిన వీళ్ళు మన దేశాన్ని తమ కంబంద హస్తాలులో ఉంచుకొని మనలను బానిలసలుగా చేసుకుని చిత్ర హింసలు కు గురి చేయడం మన జాతిని చంపడం చేస్తుంటే హింసకు ప్రతి హింసే సరైన సమాధానం అంటూ అడవి సంతతివారికిఅండగా నిలిచి ప్రజలు హక్కులు కసం పోరటం చేసిన వీరుడు అల్లూరి అని అన్నారు. ఈ వేడుకల్లో భీమిలి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి చిత్రకళా మందిరం ప్రారంభించిన అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

అల్లూరి చరిత్రకు సంబంధించిన అద్భుతమైన కళా ఖండాలు విద్యార్థుల పరిశోధనకు ఉపయోగపడతాయని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం స్థానిక అల్లూరి సీతారామరాజు సా ్మరక పార్కులో ఏర్పాటు చేసిన అల్లూరి చిత్రకళా మందిరంను అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ గత ప్రభుత్వం పార్కు అభివృద్ధి నిమిత్తం ఒకసారి 66 లక్షలు, మరోసారి 50 లక్షలు రూపాయలు ప్రకటించారని, అయితే ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని, పార్కులో నీటి సదుపాయంలేక చెట్లు ఎండిపోవడమే కాకుండా పర్యటకులకు గుక్కెడు నీళ్ల కూడా తాగడానికి లేక ఇబ్బందులు పడుతున్నారని, పార్కులోని భవనాలు కూడా శిథిలావస్థకు చేరుకుంటున్నాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి పడాల వీరభద్రరావు తీసుకెళ్లారు. దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు పక్కనే ఉన్న జిల్లా కలెక్టర్ రవిపటాన్ శెట్టితో వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడును జాతీయ అల్లూరి సీతారామరాజు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాదేటి రాజాజీ మెమోరియల్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మాదేటి రవిప్రకాష్‌ను శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. అల్లూరి చిత్రకళ మందిరం ఏర్పాట్లుకు దోహదపడిన దాతలు వాడపల్లి వెంకటరమణ, పల్లా భాస్కరమణి, బొప్పన లక్ష్మణరావు తదితరులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు సత్కరించారు. అనంతరం జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యవర్గ సమావేశం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు అధ్యక్షతన జరిగింది. కాకరపాడులో ప్రభుత్వం జాతీయ అల్లూరి సీతారామరాజు సంఘానికి ఇచ్చిన మూడు సెంట్లు భూమిలో ఉన ్న శిథిలమైపోయిన భవనాన్ని రిపేర్లు చేసి, కార్యాలయంగా రూపొందించుటకు జాతీయ కార్యదర్శి శ్యామల వరలక్ష్మికి, జాతీయ ప్రధాన కార్యదర్శి ఇళ్ల శ్రీకాంత్‌కు బాధ్యతలు అప్పగిస్తూ తీరా ్మనం చేశారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి ఇళ్ల శ్రీకాంత్, కార్యదర్శులు శ్యామల వరలక్ష్మి, శింగి నాగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి దంతులూరి సంతోష్ వర్మ, అల్లూరి సీతారామరాజు మనవడు అల్లూరి శ్రీరామరాజు, అంబటి వరహాల రాజు, ఆడారి నాగ సత్యనారాయణ తదితరులను పడాల వీరభద్రరావు సత్కరించారు. జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కోశాధికారి బళ్లా శ్రీనివాస్, వెల్లాల నాగార్జున, శ్రీకాంత్‌లు అల్లూరి చిత్రపటాన్ని స్పీకర్ అయ్యన్న పాత్రుడుకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి శతవర్థంతోత్సవ కమిటీ కార్యదర్శి ఎస్.గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అల్లూరి

విశాఖ క్రైం - ప్రభాతవార్త

యుక్త వయసులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి అన్నారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో అల్లూరి చిత్ర పటానికి సీపీ పుష్పమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అన్నారు. ప్రజల తరుపున నిలబడి, వారిని చైతన్య పరిచి, స్వాతంత్ర్య పోరాటం వైపు నడిపించి, భారత దేశం స్వాతంత్ర్య సిద్ధికి కృషి చేసిన వారిలో ఒకరని ఉద్ఘాటించారు. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర్య చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీయతా భావాన్ని, దేశభక్తిని పురిగొల్పాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీతో పాటుగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.ఫకీరప్ప, నగర పోలీసు ఉన్నతాధికారులు, కమిసనరేట్ సిబ్బంది, ఆర్మ్‌డ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొని మన్యం వీరుడు, విప్లవ పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజుకి నివాళులు అర్పించారు.

## గిరి ప్రదర్శన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టండి..

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఈ నెల 20న శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే సింహాచలం గిరి ప్రదర్శనలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని విశాఖ జిల్లా కలెక్టర్ హరేందిర్ ప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం ఆయన జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ ఇతన ఉన్నత అధికారులతో కలసి సింహాచలం దేవస్థానం తొలి పావంచ, అడవిపురం, అప్పుఘర్, లుంబిని పార్కు, సీతమ్మ ధార, కైలాసపురం, మాధవధార మాధవస్వామి దేవాలయం పరిసరాలు, గోపాలపట్నం మీదుగా సింహాచలం వరకు గిరి ప్రదక్షిణ రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సింహాచలం గిరి ప్రదర్శన రూట్ మ్యాప్‌ను సింహాచలం దేవస్థానం కార్యనిర్వహక ఇంజనీరు శ్రీనివాసరావు, రాంబాబు కలెక్టర్‌కు చూపించారు. అనంతరం గిరి ప్రదర్శనకు లక్షలాదిగా భక్తులు వస్తారని తొలి పావంచ వద్ద కొబ్బరికాయలు కొట్టి మార్గంలో అధిక సంఖ్యలో క్యూలైన్లు, కొబ్బరికాయలు కొట్టి ప్రదేశాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని సింహాచలం దేవస్థానం అధికారులను ఆదేశించారు. రోడ్ల మరమ్మత్తులు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్తు దీపాలు, మొబైల్ టాయిలెట్స్ అలాగే బీచ్‌లో స్నానానికి దిగే భక్తుల కొరకు లుంబిని పార్కు, వద్ద జీవీఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం సింహాచలం కొండపైకి వెళ్లే రెండు ఘాట్ రోడ్ల ప్రవేశ మార్గాలను, గిరి ప్రదర్శన రోడ్డు మార్గాన్ని పరిశీలించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా గిరి ప్రదర్శన రోడ్లు, లుంబిని పార్కు బీచ్‌లలో పారిశుధ్య, పనులు త్వరతిగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్‌కుమార్, డిడిహెచ్ దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు, కె.వి.ఎన్. రవి, వినయ్‌కుమార్, రామ్మోహన్‌రావు, వేణుగోపాల్, 2,3,8, జోన్ల కమిషనర్లు శైలజ, వల్లి, విజయలక్ష్మి, హేమావతి, కార్యనిర్వహక ఇంజనీరు రత్నాకర్ రెడ్డి, ఆర్డీఓలు భాస్కర్ రెడ్డి, హుస్సేన్ పాల్గొన్నారు.

## పుంజుకున్న రాయలసీమ కింగ్స్

ఆరిలోవ, జూలై 4, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో రాయలసీమ కింగ్స్ అద్భుత విజయంతో పుంజుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయలసీమ కింగ్స్ 7 వికెట్ల తేడాతో గోదావరి టైటాన్స్‌పై ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 175 పరుగులు చేసింది. టైటాన్స్ తరపున ఓపెనర్లు పవర్‌ప్లే ముగిసే సరికి వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేశారు. వంశీకృష్ణ 35 బంతుల్లో 57 పరుగులతో ఆకట్టుకున్నాడు. కింగ్స్ బౌలర్లను సమర్ధంగా ఎదుర్కొంటూ అర్ధసెంచరీ చేసిన వంశీ రనౌట్‌తో నిష్కరమించాడు. ఆ తర్వా ప్రసాద్ (16 బంతుల్లో 21), శశికాంత్ (19 బంతుల్లో 36) రాణించడంతో టైటాన్స్ పోరాడే స్కోరు అందుకుంది. తర్వాత బ్యాటింగ్ దిగిన రాయలసీమ కింగ్స్ తొలి ఓవర్‌లోనే ఓపెనర్ హనీశ్‌రెడ్డి వికెట్ కోల్పోయింది. ప్రశాంత్‌కుమార్, రోషన్‌కుమార్ (17 బంతుల్లో 39) ఇద్దరు కలిసి ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశారు. వీరిద్దరు రెండో వికెట్‌కు 91 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత గుట్టా రోహిత్(47 బంతుల్లో 70) రోషన్‌కుమార్ తో కలిసి నాలుగో వికెట్‌కు 71 పరుగుల పార్టనర్‌షిప్‌తో జట్టున గెలుపుతీరాలకు చేర్చాడు, టైటాన్స్ బౌలర్లు కేవలం మూడు వికెట్లు పడగొట్టి నిరాశపరిచారు.

## వైజాగ్‌లో 3.9 రెట్లు పెరిగిన మహిళా ఇన్వెస్టర్లు

ఆరిలోవ, జూలై 4, ప్రభాతవార్త

వైజాగ్‌లోని మహిళా పెట్టుబడుదారులు గణనీయంగా వృతి చెందినట్లు యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ తెలిపింది. భారత్‌లో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సి మ్యుచువల్ ఫండ్ 1 కోటి మందిపైగా ఉన్న ప్రస్తుత యాక్సిస్ ఎంఎఫ్ కస్టమర్ల డేటాను విశ్లేసించి, జాతీయస్థాయి లో సర్వే నిర్వహించి, మహిళల పెట్టుబడుల ధోరణుల నివేదక 2024 ను రూపొందించింది. దీని ప్రకారం గత అయిదేళ్లుగా (2019 మార్చి 31 నుంచి 2023 డిసెంబర్ 31 వరకు ) వైజాగ్‌లో మహిళా ఇన్వెస్టర్లు 4 రెట్లు పెరిగారు అదే వ్యవధిలో వైజాగ్‌లో మహిళా ఇన్వెస్టర్ల ఏయూఎం 3.9 రెట్లు పెరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్ మహిళా ఇన్వెస్టర్ల ఏయూఎం 4.1 రెట్లు వృద్ధి చెందింది. యాక్సిస్ ఎంఎఫ్ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ధోరణులపై మేము నిర్వహించిన అధ్యయనంలో యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ కస్టమర్లలో 30 శాతం మంది మహిళలు ఉన్నారు. మొత్తం ఏయూఎంలో వారి వాటా దాదాపు 35శాతంగా ఉంది.

## కాసులిచ్చుకో... కబ్జా చేసుకో...!



అనధికార నిర్మాణాలను తూతూ మంత్రంగా తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

విశాఖపట్నం - ప్రభాతవార్త

కంచె చేను మేస్తే కాపాడేది ఎవరు..? ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే కబ్జాదారులకు అండదండలు వహిస్తే ఇక ప్రభుత్వ భూములకు రక్షణేది... భూ రాబందులు ప్రభుత్వ స్థలాలపై కన్నేసి గుట్టలు, వాగులు, వంకలు, ఆఖరికి స్మశాన వాటికలను కూడా వదలడం లేదు.. కొందరైతే ప్రకృతికి నిలయంగా చెప్పుకునే పచ్చటి కొండలను సైతం కబ్జా చేస్తున్నారు. జీవీఎంసీ నాలుగో వార్డు కాపులుప్పాడ రెవెన్యూ పరిధి మంగమారిపేట 314 సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి రాత్రికి రాత్రికి పుట్టగొడుగుల్లా నిర్మాణాలు పుట్టించడంలో కబ్జాదారులు యమ స్పీడుగా ఉన్నారు. వీరికి స్థానిక వీఆర్వో అండదండలు పుష్కలంగా ఉండడంతో రెవెన్యూ అధికారులు సైతం వీటిపై చర్యలు తీసుకోలేని పరిస్థితులు ఇక్కడ కనిపిస్తున్నాయని విమర్శలు లేకపోలేదు.. స్థానిక టీడీపీ, వైసీపీ నాయకులు ఒక ఒప్పందంతో కబ్జాలకు సహకరిస్తున్నట్లు అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. భీమిలీ బీచ్ రోడ్డు అంటే ఇష్టపడిన వారు ఎవరు ఉండరు, ఎదురుగా బీచ్, వెనకాల కొండ అందుకే ఈ ప్రాంతాలలో సెంటు భూమి కూడా లక్షల్లో పలుకుతుంది. కొనాలన్నా స్థలం దొరికే పరిస్థితిలో ఈ ప్రాంతాల్లో లేవు. అందుకే కొందరు దీనిని అదునుగా చేసుకుని ముందు స్థలాన్ని ఆక్రమించి, తరువాత రెవెన్యూ అధికారులు మేనేజ్ చేసి చక్కగా ఓ షెడ్డు వేసి తరువాత లక్షల్లో వ్యాపారాలు చేసేస్తున్నారు. ఇదంతా తెలిసిన రెవెన్యూ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. స్థానిక వీఆర్వో అయితే ఏకంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే ఆక్రమించని మేము ఏమీ చేయలేం అంటూ చేతులెత్తేయడం చూస్తుంటే ప్రభుత్వ ఉద్యోగం పట్ల సదరు అధికారికి ఎంత నిబద్ధత ఉందనేది తెలుస్తుంది. జీవీఎంసీ నాలుగో వార్డు కాపులుప్పాడ రెవెన్యూ పరిధి మంగమారిపేట 314 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూములు కబ్జా జరుగుతున్నా ఎమ్మార్వో, ఆర్డీవో వంటి ఉన్నత అధికారులు మౌనం ఎందుకు వహిస్తున్నారనేది పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. మంగమారిపేటలో ఇటీవల ఒక్కసారిగా సుమారి అరెకరం భూమిలో ముక్కల ముక్కలుగా విభజించి నిర్మాణాలు చేపడుతున్న, లక్షల విలువ చేసే ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మంగమారిపేటలో భూ బకాసురులు రెచ్చిపోయి, లక్షల విలువ చేసే ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తున్నా చర్యలు తీసుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. అలాగే వైఎస్సార్సీపీ, టీడీపీ నాయకులు ఏకమై ప్రభుత్వ స్థలాల్లో అనధికార నిర్మాణాలు జరుపుతున్నట్లు స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ స్థలానికి రక్షణ కరువైతే, సాధారణ వ్యక్తులకు ప్రభుత్వ అధికారులు ఏం చేస్తారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మార్వో స్పందించి ఇక్కడ కట్టిన నిర్మాణాన్ని తొలగించకపోతే, ఇంకా కలెక్టర్‌ని ఆశ్రయిస్తామని కొందరు అటువంటి మరికొందరైతే వీటిపై నిజానిజాలను బయటకు తీసేందుకు రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్‌టిఐ) ప్రయోగించి కోర్టును ఆశ్రయిస్తామని అంటున్నారు.

## ఐఐఎఈ రెండవదశ నిర్మాణాన్ని చేపట్టండి

### -కేంద్ర పెట్రోలియం శాఖామంత్రికి ఎంపీ సీఎం రమేష్ విజ్ఞప్తి

అనకాపల్లి, జూలై 4, ప్రభాతవార్త

అనకాపల్లి లోకసభ నియోజకవర్గం వంగలి సబ్బవరం లో గల ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ సంస్థలలో గల రెండవదశ భవనాల నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతూ కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి హర్దీవ్ సింగ్ పూరీని అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం ఐఐపిఈ ని ఏపీకు కేటాయించారని పెట్రోలియం రంగానికి నైపుణ్యం కలిగిన మానవ వనరులను సరఫరా చేయడానికి శక్తి రంగం యొక్క అవసరాలను ఎదుర్కొవడానికి పరిశోధన కార్యకలాపాలనుబలోపేతం చేయడానికి ఈ సంస్థ స్థాపించబడింది రమేష్ తెలిపారు. ప్రస్తుతం ఈ సంస్థ విశాక ఏయూ లో ఒక తాత్కాలిక క్యాంపస్ నుంచి పనిచేస్తుందని వివరించారు. ఈసంస్థ స్థాపన కోసం సుమారు 200 ఎకరాలస్థలాన్ని కేటాయించారని ఈప్రాజెక్ట్ 2016 వ సంవత్సరం ప్రధాని మోదీ ప్రభుత్వం సహకారంతో అక్టోబర్ 20వ తేదీన అప్పటి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు చేతుల మీదుగా ప్రారంభించడిందని వివరించారు. అలాగే 2024వ సంవత్సరం మార్చి 2 వతేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చే వర్చువల్ విధానంలో గ్రౌండ్ బ్రేకింగ్ కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు. ఫేజ్ 1 పనులు కేపిసి ప్రాజెక్ట్ లిమిటెడ్ కు రూ. 287.97 కోట్ల రూపాయలు విలువతో కేటాయించబడ్డాయని జనవరి నుంచిపనులు ప్రగతిలో ఉన్నాయని 25శాతం పురోగతి సాధించబడిందని తెలిపారు. ఐఐపిఈ ఫేజ్ 2 లో తీసుకువచ్చే మిగతా భవనాలు సదుపాయాలు పూర్తి ఆకృతిలో స్థాపింపడానికి సుమారు రూ. 450కోట్లు ఖర్చుకాగలదని అంచనా వేశారని సీఎం రమేష్ మంత్రికి తెలిపారు. ఈ విశ్వవిద్యాలయం నిర్మాణం వలన అనేక ఉద్యోగ అవకాశాలు సృష్టించడంతో పాటు అర్దిక అభివృద్ధి కూడా ఆర్థిక అభివృద్ధి కూఆ లభిస్తుందని తెలిపారు. ఈవిషయాలను దృష్టిలో ఉంచుకుని ఐఐపీఈ కోసం సుమారు రూ 450కోట్ల వ్యయంతో ఫేజ్ 2 బవనాలు సదుపాయాలను ఆమోదించాలని కోరారు. అలాగే ఈ ప్రాంతంలో ప్రధాన పనులు చేస్తున్న భారత ప్రభుత్వం సంస్థ మెకాన్‌ను పిఎమ్‌సి నోడల్ ఏజెన్సీగా నియమించాలని సీఎం రమేష్ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## 8వ తేదీన వైఎస్సార్ జయంతి వేడుకలు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

జూలై 8వ తేదీన జరగబోయే వైయస్సార్ 75వ జయంతి వేడుకలు నిర్వహణ నిమిత్తం భీమిలి పార్టీ కార్యాలయంలో మాజా మంత్రి అవంతి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జూలై 8వ తేదీ నాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత పేదల పాలిట పెన్నిధి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి పురస్కరించుకుని నియోజకవర్గంలో ఆయా ఆయా పరిధిలో ఉన్న వైయస్సార్ విగ్రహాలు కు పూలమాలలు వేసి జయంతి వేడుకలు ప్రతీ పంచాయితీలో ప్రతి వార్డులో ఘనంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టి ఆ మహనీయునికి ఘనమైన సుమాంజలి ఘటించాలని కోరారు. ఈసమీక్ష సమావేశంలో భీమిలి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు కార్యకర్తలు అబిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు

గొలుగొండ, జూలై 4, ప్రభాతవార్త

స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం పొందిన వ్యక్తి అల్లూరి సీతారామారాజు అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామారాజు జయంతిని పురష్కరించుకుని ఆయన ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి,జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ కె వి మురళికృష్ణ జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి లతో కలిసి నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం కృష్ణదేవి పేట వద్ద అల్లూరి సీతరామారాజు పార్కులో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో పాల్గొని అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన్న మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల శక్తి సాయుధ పోరాటం ద్వారా స్వాతంత్రం వస్తుందని నిమ్మిదాని కొరకే ప్రాణలు అర్పించిన యోధుడు అల్లూరి అన్నారు. నిరక్ష్యరాస్యులు నిరుపేదలు అమాయకులు అయినఅనుచులతో పరిమిత వనరులతో బ్రిటిస్ సామ్రాజ్యన్ని గడగడలాండించిన ధీరుడు అని కొనియాడారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ రూ. 50లక్షలు విరాళంగా ప్రకటించారని పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయవల సిందిగా జిల్లా కలెక్టర్ నను కోరారు. అదేవిధంగా టూరిజం పరంగా కూడా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు పరాయటకులు విడిది చేసేందుకు అనువుగా పార్కును అభివృద్ధి ని చేయాలని విద్యార్థులు పర్యాటకులుకూర్చునేందుకు బ్లలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. పార్కులో పిల్లలు చదువుకునేందుకు స్టడీ మోటీరియల్‌అందించాలనిఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి కోరారు. జిల్లా కలెక్టర్ రవపట్టన్‌శెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జయంతిని రాష్ట్ర పండుగ గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.1887జూలై 4వ తేదీన పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో జన్మించారని తెలిపారు. అల్లూరి పోరా స్ఫూర్తిని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నా రు. స్పీకర్ ముందుగా అల్లూరి సీతారామారాజు జయంతి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి సీతారామా రాజు ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మొక్కలను నాటారు క్షత్రియ సంఘం ఏర్పాటు చేసిన అల్లూరి సీతారా మరాజు విగ్రహానికి కలెక్టర్ జాయింట్ కలెక్టరు పూలమాలాలంకరణ చేశారు. చివరిగా బదిలిపై వెళ్లుతు న్నజిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టిని శాలువాతో స్పీకర్ సత్కరించారు. అదే విధంగా సూపరింటెండెం ట్ ఆఫ్ పోలీస్ కె వి మురళీకృష్ణ జిల్లా జాయంట్ కలెక్టరు జాహ్నవిలను సత్కరించారు. అనంతరం జిల్లా జిల్లా అదికారులు జిల్లా యంత్రాంగం తరుపున శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఘనంగా సత్కరించారు. జిల్లా అధికారులు సిబ్బంది విద్యార్థులు క్షత్రియ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## గిరిప్రదర్శన రోడ్లను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన జరగబోయే గిరి ప్రదర్శనకు అన్ని రోడ్లు మరామత్తులుతో పాటు పరిసరాల పరిశుభ్రత చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ ఇతర ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 8వ జోన్ పరిధిలోని సింహాచలం తొలి పావంచా నుంచి హనుమంతవాక బీచ్‌రోడ్డు సీతమ్మధార కైలాసపురం మాధవధార గోపాలపట్నం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈనెల 20వ తేదీ జరగబోయే సింహాచలం గిరిర్పదర్శనకు లక్షలాది మంది భక్తులు కాలి నడక గిరిప్రదర్శనలో పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా రోడ్ల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని తొలిపావంచా వద్ద జరుగుచున్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈపర్యటనలో 8వ జోన్ జోనల్ కమిషనర్ హేమావతి పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్‌కుమార్ రామమోహనరావు, కార్యనిర్వహక ఇంజనీర్లు రత్నాకర్ రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాట యోధుడు అల్లూరి : మాజీ డిప్యూటీ సీఎం



**సాలూరు, జూలై 4 ప్రభాతవార్త :** బ్రిటీష్ పాలనలో అకృత్యాలను ఎదిరించి అందరిలోని పోరాట స్ఫూర్తిని నింపిన మహాయోదుడు అల్లూరి సీతారామరాజు అని మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. గురువారం అల్లూరి 127వ జయంతి సందర్భంగా రాజన్నదొర ఇంకా వైసీపీ నాయకులతో కలిసి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వారి గుండెల్లో నిద్రపోతు దడ పుట్టించిన పోరాటం కలిగిన విప్లవకారుడు అల్లూరి అని స్వాంత్ర్య పోరాటంలో ప్రాణాలను సైతం లెక్క చేయని ధైర్యశాలి అని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ అప్పలనాయుడు, గిరి రఘు, గొర్లె వెంకటరమణ, హరిబాలాజీ, ఈశ్వరరావు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులంతా కార్డు కలిగి ఉండాలి : ఏఓ రఘునాద్



**చీపురుపల్లి, జూలై 4 ప్రభాతవార్త :** పట్టణంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో పంట సాగు హక్కు పత్రం (సిపిఆర్సి) పై అవగాహన కోసం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైతే భూమిని ఈ సంవత్సరం కౌలుకు చేస్తారో వారు గ్రామ రెవెన్యూ అధికారి దగ్గరకి వెళ్ళి సాగు హక్కుపత్రం పొందాలన్నారు. ఈ పత్రం పొందిన వారికి రాయితీపై ఎరువులు, విత్తనాలు, సబ్సిడీ, క్రాప్ బుకింగ్ చేసుకుని వారు పండించిన పంటను వారే అమ్ముకోవచ్చునన్నారు. కార్డు కలిగిన ప్రతి రైతు బ్యాంకుల్లో అప్పు పొందవచ్చునన్నారు. ఈ సాగు హక్కు పత్రం కాలపరిమితి 11 నెలలు ఉంటుందని కాబట్టి ఈ హక్కు పత్రాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నందిగాం ప్రసాద్, ఆర్.ఎస్.కె ఇన్‌చార్జి లావణ్య, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష శ్రీనివాసనాయుడు, గ్రామ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, ఎంపిపి ప్రతినిధి ఇప్పిలి అనంతం పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**దత్తిరాజేరు, జూలై 4 ప్రభాతవార్త :** విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను తహశీల్దార్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్ర పటానికి తహశీల్దార్ సుదర్శనరావు, డిప్యూటీ తహశీల్దార్ గౌరీశంకర్ పూలమాలలు వేసి పుష్పగుచ్ఛాలను సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు బ్రిటీష్ వారితో అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు హక్కులు కోసం స్వాతంత్ర్యం పోరాటం కోసం బ్రిటీష్ సామ్రాజ్యం అనే మహాశక్తిని ఆయన డీ కొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ తిరుపతిరావు, ఏఎస్ఒ జగన్నాథం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం




**భోగాపురం, జూలై 4 ప్రభాతవార్త :** జిల్లా అంధత్వ నివారణ సంఘం సహకారంతో భోగాపురం సత్యసాయ సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక సాయిమందిర్ నందు ఈ రోజు ఏర్పాటు చేసిన ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరంలో సుమారు 160 మందిని పరీక్షించి, వారిలో 54 మందిని ఆపరేషన్ల కోసం విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా సాయి సేవసమితి సభ్యుడు మాట్లాడుతూ ప్రతి నాలుగు నెలకొకసారి భోగాపురం సాయి సేవా సమితి వారితో నిర్వహించే ఈ ఉచిత నేత్ర శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మోపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అప్తాల్మిక్ అధికారి మజ్జి గణపతిరావు పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరం నందు శంకర్‌ఫౌండేషన్ ఆసుపత్రి కంటి వైద్య నిపుణుడు డాక్టర్ సువర్ణ వైద్య పరీక్షలు నిర్వహించారు. శంకర్‌ఫౌండేషన్ క్యాంప్ సాయికుమార్, సాయిసేవా సమితి కన్వీనర్ శ్రీకృష్ణారావు, సభ్యులు సూర్యనారాయణ, సాయి, అప్పలరాజు, సురేస్‌మాస్టార్ మాధవరావు తదతరులు తమ సేవలందించారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



**శృంగవరపుకోట, జూలై 4 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవకారుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కిరణ్‌కుమార్ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అల్లూరి ప్రాణాలర్పించిన త్యాగాన్ని చరిత్రను తహశీల్దార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



**రామభద్రపురం, జూలై 4 ప్రభాతవార్త :** భారతదేశంలో బ్రిటీస్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుడు అగ్గిపిడుగు, మన్యం విప్లవ వీరుడు మన అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుక కార్యక్రమం శాఖగ్రంథాలయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు 127 జయంతి



**గరుగుబిల్లి, జూలై 4 ప్రభాతవార్త :** మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు ఫొటోకు పూలమాలతో ఘన నివాళులు అర్పించిన అనంతరం తహశీల్దార్ కొర్ర జయ మాట్లాడుతూ ఎవరి పేరు చెబితే బ్రిటీష్ వారి గుండెల్లో రైలు పరిగెత్తే పరిస్థితుందో ఎవరి పేరు చెబితే బ్రిటీష్ వారి సైన్యం గజ గజ వణికిపోయారో అలాంటి వ్యక్తి అయిన విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సభ కొమరాడ మండల కేంద్రంలో జరగం చాలా శుభపరిణామమన్నారు. భారత స్వతంత్ర్య చరిత్రలో ఒక మహ జ్వాలశక్తి ఈయన సాయుధ పరాట స్వతంత్ర్య ఉద్యమానికి ఒక ప్రత్యేక అద్యయనం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ పిఎస్ఎల్ కమార్, సీనియర్ సహాయకులు రమేష్‌బాబు, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, రెవెన్యూ పరిశీలకులు మండంగి కృష్ణ, తదితరులు కూడా పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**కురుపాం, జూలై 4 ప్రభాతవార్త :** కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గురువారం రావాడ రామభద్రపురం సి.హెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్.శంకర రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. వ్యక్తిగత పారిశుద్ధ్యం చేతులు శుభ్రపరిచడంపై విద్యార్థులకు అవగాహన పరిచారు. ఈ కార క్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయుడు రామగోవింద్, వార్డెన్ కె.సూర్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విజయోత్సవ స్థలాన్ని పరిశీలించిన వీరేష్



**కురుపాం, జూలై 4 ప్రభాతవార్త :** స్థానిక సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న సీతయ్య గ్రౌండ్ వద్ద శుక్రవారం జరగనున్న ఎమ్మెల్యే జగదీశ్వరి విజయోత్సవ సభ ఏర్పాట్లను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్‌చంద్రదేవ్ దగ్గరుండి పర్యవేక్షించారు. గురువారం ఐదు మండలాల నాయకులు మత్రాపు పురుషోత్తంనాయుడు, దొంకాడ రామకృష్ణ, కోలా రంజిత్‌కుమార్, శేఖర పాత్రుడు, అక్కేన మధుసూధనరావు, బాబు విజయ అంకుశం, చందక రామకృష్ణ, రమణమూర్తి, పొట్టూరు వెంకట్‌నాయుడు, పల్లా రాంబాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



**చీపురుపల్లి, జూలై 4 ప్రభాతవార్త :** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వాల శక్తి ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యక అద్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కోరికే తన ప్రణాలర్పించిన యోదుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గిరిడ రామదాసు, కోసిరెడ్డి రమణ, మాజీ సర్పంచ్ కంది అప్పారావు, మంగళగిరి శ్రీనివాసరావు, రెడ్డి నీలకంఠం, మొండేటి శ్రీను, ప్రభాత్‌కమార్, మీసాల సీతారాం, నాగచైతన్య, వెంకి, వినోద్, జె.ఈ రమేష్. ఏఒ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 వరకు కౌలు రైతులు గుర్తింపు



**చీపురుపల్లి, జూలై 4 ప్రభాతవార్త :** చీపురుపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోగల చీపురుపల్లి గరివిడి, గుర్ల, నెల్లిమర్ల మండలాల్లో ఈ నెల 10వ తేదీ వరకు గ్రామాలవారీగా గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులను గుర్తించుటకు ఏర్పాట్లు పూర్తి చేశామని చీపురుపల్లి వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు ఎస్.కోటేశ్వరరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ కౌలు రైతులను గుర్తించి అర్హులైన రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులను అందజేస్తామన్నారు. 11 నెలల కాలపరిమితి కలిగిన ఈ కార్డులను తీసుకున్న రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కౌలు రైతులు కంటే ముందుగా సంబందిత భూ యజమానులు రుణాలు తీసుకుంటే ఆ భూములను కౌలు చేస్తున్న రైతులకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేయలేమన్నారు. వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికే గ్రామాల వారీగా సభలను ఏరాపటు చేయుటకు సన్నాహాలు పూర్తయ్యాయన్నారు. రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందజేసేందుకు రైతు సేవా కేంద్రాల ద్వారా డివిజన్ పరిధిలో తమ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు.

## అడారు గెడ్డపై వంతెన నిర్మాణం ఎప్పుడో?



**మక్కువ, జూన్ 4 ప్రభాతవార్త :** దుగ్గేరు నుంచి మెండంగి వెళ్లే రహదారి మధ్యలో ఉన్న అడారుగెడ్డ కాజువే పూర్తిగా శిథిలమైందని దీంతో సుమారు 10 గ్రామాల గిరిజనులు వర్షకాల సమయంలో ఇబ్బందులకు గురవుతున్నారు. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది ప్రభుత్వాలు మారినప్పుడల్లా వంతెన నిర్మాణం చేపడతామని చెబుతున్నప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. దీంతో గిరిజనులకు అవస్థలు తప్పడం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన ఎనీ ఏ కూటమి ప్రభుత్వం దృష్టి సారించి ఆడారు గెడ్డపై వంతెన నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు.

## అల్లూరికి ఘన నివాళులు



**గజపతినగరం, జూలై 4 ప్రభాతవార్త :** మన్యం వీరుడు స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా గురువారం మండలంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో అల్లూరికి ఘన నివాళులు అర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జడీపటీసీ గార తవుడు అల్లూరి చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్‌వి రమేష్ పూలమాలతో నివాళులర్పించారు. అలాఏగ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మన వ్యం ప్రజల కోసం చిన్నతనంలోనే పోరాట పటిమ కనబరిచి విప్లవవీరుడుగా స్వాతంత్ర్య కోసం పోరాడినటువంటి వీరుడు అల్లూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ సుదర్శనరావు, డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, అద్యాపకులు చల్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోనే మలేరియా నివారణ మందులు

**పార్వతీపురం, జూలై 4 ప్రభాతవార్త :** జ్వర లక్షణాలున్న ప్రతీ ఒక్కరికీ సత్వరమే నిర్ధారణ పరీక్షలు జరపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.విజయపార్వతి స్పష్టం చేశారు. ల్యాబ్ టెక్నీషియన్లకు గురువారం ఎన్జీఓ సమావేశ భవనంలో నిర్వహించిన సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఒ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలే కాలం కాబట్టి ఆసుపత్రులకు జ్వర లక్షణాలతో వచ్చే వారికి కాలయాపన లేకుండా వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, మలేరియా డెంగ్యూ నిర్ధారణ అయితే సత్వరమే వైద్యాధికారి వైద్యులు దృష్టికి తీసుకువచ్చి తగు చికత్స అందజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పరీక్షా కీట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లాకు విచ్చేసి సమావేవంల ల్యాబ్ టెక్నీషియన్లకు మైక్రోస్కోపిక్ పరీక్ష విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం డిఎంఅండ్‌హెచ్‌ఒ డిఎంఒ ద్వారా ఆరోగ్య కేంద్రాలు ఆసపత్రిల ల్యాబ్ టెక్నీషన్లకు మలేరియా నివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంఒ సూర్యనారాణ, తదతరులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన అందేవిధంగా అధికారులకు సూచన : ఎమ్మెల్యే కళా



**గుర్ల, జూలై 4 ప్రభాతవార్త :** మండలంలోని ప్రజలకు పారదర్శక పాలన అందే విధంగా చూడాలని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అధికా రులకు సూచించారు. గురు వారం ఆన మండల స్థాయి అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిడిఒ వెంకట రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి, రాగులు, మొక్కజొన్న, అపరాలు పంట లను సీజన్‌కు అనుకూలంగా రైతులతో పంటలు వేయించాలన్నారు. ముందుగా వ్యవసాయ శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి తిరుపతిరావు మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్‌లో వరిసాగు 8860 ఎకరాలలో సాగు చేస్తున్నారన్నారు. రైతులకు 80శాతం వరకు వరి విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తోటపల్లి సాగనీటి ప్రాజెక్ట ద్వారా రైతులకు సాగు నీరందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాన్నారు. కాలువలలో పిచ్చిమొక్కలు వంటి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామమల్లిక్‌నాఉడు, బీసీ సెల్ కార యనిర్వాహక కార్యదర్శి వెన్నె సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## కౌలు రైతులందరూ గుర్తింపు కార్డులు పొందాలి

### వ్యవసాయ సహాయ సంచాలకుడు కోటేశ్వరరావు



**నెల్లిమర్ల, జూలై 4 ప్రభాతవార్త :** కౌలుకు సాగు చేస్తున్న ప్రతీ రైతు పంటసాగు హక్కుపత్రాలు (సిసిఆర్సి) గుర్తింపు కార్డులు పొందాలని వ్యవసాయశాఖ చీపురుపల్లి సహాయ సంచాలకులు ఎన్.కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని సీతారామునిపేటలో గురువారం జరిగిన అవగాహన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పంట నష్టం, నష్టపరిహారం, బీమా తదితర సదుపాయాలు పొందేందుకు ఈ కార్డులు తప్పనిసరి అని ఆయన సూచించారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలన్నారు. అర్హులైన ప్రతీ కౌలురైతు పత్రాల కోసం రైతుభరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులను విఆర్ఓలను సంప్రదించాలన్నారు. అవసరమైన పత్రాలను ఆ కార్యాలయాల్లో సమర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంబార్కి రామారావు, మండల వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ, ఎఈఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి అనూష, గ్రామ వ్యవసాయ శాఖ సహాయకుడు కారుకొండ శ్యామ్ తదితరులు రైతులు కూడా పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన



**నెల్లిమర్ల, జూలై 4 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని బోగాపురం రూరల్ సిఐ బి.వి.వెంకటేశ్వరరావు సూచించారు. నెల్లిమర్ల పోలీస్టేషన్‌లో గురువారం ఎస్.ఐ డి.రామగణేష్ ఆధ్వర్యంలో స్థానికులతో అవగాహన కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తచట్టాలకు సంబందించి కరపత్రాలను సిఐ, ఎస్.ఐ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొత్త చట్టాలపై సమగ్రంగా ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు లోపు బాలబాలికలకు ద్విచక్రవహనాలు ఇస్తే తల్లిదండ్రులకు శిక్షలు పడే పరిస్థితులు ఉన్నాయని ఈ విషయాన్ని గమనించాలన్నారు. ద్విచక్ర వాహనాల విషయంలో లైసెన్స్ తప్పనిసరి అని అలాగే హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎస్.ఐ రామగణేష్, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## అల్లూరికి ఘనంగా నివాళులు అర్పించిన అదితి...!



**విజయనగరం, జులై 4 ప్రభాతవార్త ప్రతినిధి** స్వాతంతత్ర్య సమరయోధులు అల్లూరి సీతా రామ రాజు జయంతి సందర్భంగా ఆయనకు విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదితి మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన అల్లూరి స్ఫూర్తిని ప్రతీ భారతీయుడు గౌరవించాలన్నారు. ఆయన ధైర్యం, త్యాగం దేశ ప్రజలందరికీ ప్రేరణ కలిగించాలని ఆకాంక్షించారు.



### వరుస సమీక్షలు...!.

విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు గురువారం పలు శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ముందుగా ఆమె క్రీడా ప్రాధికార సంస్థ అధికారులతో సమావేశమై విజయనగరంలో క్రీడా కార్యక్రమాలను మెరుగుపర్చాలని సూచించారు. అనంతరం ఆమె రోడ్లు, భవనాల శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు.

## బీమాలిలో ఎరువుల దుకాణాలను తనిఖీ



**లక్కవరపుకోట, జూలై 4 ప్రభాతవార్త** మండలంలోని బీమాలి గ్రామంలో గల శ్రీ పరమేశ్వరి అగ్రో కెమికల్స్ లిమిటెడ్ ఎరువుల దుకాణంను కొత్తవలస ఏడిఏ ఎల . విజయ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రికార్డ్స్ తనఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సమయం కాబట్టి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు మాత్రమే విక్రయించాలని అధిక రేట్లకు అమ్మితే అటువంటి షాపుల లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కఓట మండల వ్యవసాయ అధికారిణి స్వాతికుమారి పాల్గొన్నారు.

## ఆశీలు పాట దక్కించుకున్న సంచాన

**గజపతినగరం, జూలై 4 ప్రభాతవార్త :** గజపతినగరం రోజువారీ సర్కిల్ ఆశీలు వసూలకు గత రెండుసార్లు వాయిదా పడుతూ వచ్చిన వేలంపాట గురువారం జరగిన పాటలో పాటదారు సంచాన పైడిరాజు దక్కించుకున్నారు. మూడోసారి నిర్వహించిన ఈ పాటలో మొత్తం ఐదుగురు పాటదారులు పాల్గొనగా, సంచాన పైడిరాజు ఒక లక్ష 81 వేల రూపాయలకు వేలం పాటు పాడి తన సొంతం చేసుకున్నారు. తొలిసారి నిర్వహించిన పాట 60 వేలు ప్రారంభమై రెండో లక్షా యాభై వేలకు పాట పాడగా, మూడోసారి లక్షా 80 వేలకు పాటపాడి సంచాన దక్కించుకన్నారు. ఈ పాటలో సరపంచ్ నరవ కొండమ్మ, ఈవో మంత్రి రమణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చేయూత ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ



**లక్కవరపుకోట, జూలై 4 ప్రభాతవార్త :** మండలంలోని ఎల్.కోట తలారీ గ్రామ కేంద్రంగా పని చేస్తున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా తలారీ, కుర్మవరం గ్రామాలకు చెందిన యాభై మంది పేద విద్యార్థులకు పుస్తకాలను కొట్యాడ పుట్టిన రోజు కావడంతో ఆయన జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ నాయకుడు అవతారం మాస్టార్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి ఒక పోరాట స్ఫూర్తి



**విజయనగరం, జూలై 4 ప్రభాతవార్త :** దేశంలో అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నప్పటికీ అల్లూరి సీతారామరాజు పోరాట విధనమే ఒక ప్రత్యేకమని అందుకే అల్లూరి అంత ప్రాముఖ్యత లభించిందని జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. అల్లూరి పేరు వింటేనే ఒక వీరత్వం, ఒక పోరాటం ఒక సూపర్తి స్ప్రరణకు వస్తుందని తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆల్లూరి చిత్రపటానికి కలెక్టర్ అంబేద్కర్, డిఆర్ఒ అనిత పలువురు జిలా అధికారులు పూల మాలతో అలంకరించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో తన జీవితాన్ని త్యాగం చేసిన దేశ భక్తుడు అల్లూరి అని అల్లూరి చరిత్ర పోరాట విధానాలు, దేశభక్తి యువ తెలుసుకోవాలని తెలిపారు. బ్రిటీష్ బానిస సంకెళ్ళ నుంచి విముక్తిని పొందేందుకు పోరాటం చేసిన అల్లూరి చిరస్మరనీయుడని భవిష్యత్ తరాల వారు ఎప్పటికీ గుర్తు పెట్టుకోవాల ఇసన వీరుడని కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో అల్లూరి జయంతి పురస్కరించుకుని మొక్కలు నాటారు. ఈ సమావేశంలో సిపిఒ బాలాజీ, మెప్మా పిడి సుభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ బాధ్యతలు స్వీకరణ

శ్రీకాకుళం, జూలై 4 ప్రభాతవార్త



జిల్లాకు నూతనంగా నియమితులైన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. అరసవిల్లి పండితుల వేద మంత్ర చరణాల మధ్య ఆయన తన చాంబర్‌లో విధులకు చేరినట్లు సంకేతం చేసి విధులకు హాజరయ్యారు. నూతన కలెక్టర్‌కు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. అరసవిల్లి పండితులు పూర్ణకుంభంతో స్వాగతంపలికారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావులు పుష్పగుచ్ఛాలు అందజేసి తమతో తోడ్కొని కలెక్టర్‌ను ఆయన చాంబర్ వద్దకు తీసుకు వెళ్లారు. అనంతరం కలెక్టరేట్‌లోని పలు సెక్షన్ల హెచ్ఓడిలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు నూతన కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

సంతకవిటి, జూలై 4 ప్రభాతవార్త



మండలంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య సంగ్రామంలో మహా జ్వాలశక్తిగా వెలుగొందిన అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రఘునాథ ఆచారి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆ మహానీయుడు స్ఫూర్తితో మనం పురోగమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజ స్థాపనకు అల్లూరి సీతారామరాజు చూపెట్టిన బాట మనకు ఆదర్శప్రాయమని ఎంపీడీఓ చెప్పడం జరిగింది.

## సమాచార శాఖలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

శ్రీకాకుళం, జూలై 4 ప్రభాతవార్త



జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డిఐపిఆర్ఓ) కె.చెన్నకేశవరావు ఆధ్వర్యంలో గురువారం ఉదయం అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి శాఖ ఉద్యోగులంతా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జీవితం, పోరాటం నేటి యువకు స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వతంత్ర పోరాటంలో భాగంగా జాతీయ ఉద్యమ చరిత్రలో తెలుగు వారి పౌరుషాగ్నిని, దేశభక్తి స్ఫూర్తిని అల్లూరి ప్రజ్వలింప జేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బాలామాన్‌సింగ్, డివిజనల్ పీఆర్వో ఎన్.రాజు, పిఆర్వో ఎస్‌వి.సత్యప్రసాద్, ఏఈలు ఎం.అప్పలనాయుడు, కె.పుణ్యావతి, ఎవిఎస్ బి.మురళీమోహన్, సీనియర్ అసిస్టెంట్ ఆర్.కేశ్వరమ్మ, ఫోటోగ్రాఫర్ కిల్లాడ రాజు, టెక్నిషియన్ ఉమామహేశ్వరరావు, టైపిస్టులు దాలమ్మ, రాధారాణిసాహూ, సిబ్బంది బి.శ్రీను, భూదేవి, శిమ్మమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యున్ని దర్శించుకున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్

శ్రీకాకుళం, జూలై 4 ప్రభాతవార్త



ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత, అరసవిల్లి శ్రీ సూర్యనారాయణస్వామి వారిని శ్రీకాకళం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కుటుంబ సమేతంగా దేవాల యానికి విచ్చేసి శ్రీస్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం ప్రత్యేకపూజలు చేశారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు పలికి శ్రీస్వామి వారి జ్ఞాపికను, తీర్థప్రసాదాలను కలెక్టర్‌కు అందజేశారు.

## ఘనంగా వివేకానందుని వర్ధంతి వేడుకలు

కొత్తూరు, జూలై 4 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ బందారు రవికుమార్ ఆధ్వర్యంలో స్వామీ వివేకానంద వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వివేకానందుని వర్ధంతి వేడుకలకు కర్లెమ్మకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎద్దు దాసునాయుడు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్పతనాన్ని తెలియజేశారు. స్వామి వివేకానంద గొప్పతనాన్ని తెలియజేశారు. స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్‌ను 1897 మే 1న తన సొంత మోక్షం కోసం మరియు లోక కల్యాణం కోసం స్థాపించారని తెలిపారు. అతని ఉపన్యాసాలు, రచనలు, లేఖలు మరియు కవితలు స్వామి వివేకానంద యొక్క పూర్తి రచనలుగా ప్రచురించబడ్డాయని మీకు తెలుసా? అంటూ అతను ఎల్లప్పుడు వ్యక్తిత్వాల కంటే సార్వత్రిక సూత్రాలను బోధించడంపై దృష్టి పెట్టేవారన్నారు. అతనికి విపరీతమైన తెలివితేటలుండేవని చెబుతూ అతని అద్వితీయమైన రచనలు ఎల్లప్పుడూ మనకు జ్ఞానోదయం మరియు మేల్కొలుపులె అని అన్నారు. ఆయనో ఆధ్యాత్మిక నాయకుడు మరియు సంఘ సంస్కర్త అంటూ కొనియాడారు. అంతకంటే ముందు కార్య క్రమ ప్రత్యేక అతిథి దాసునాయుడు మాస్టార్ కళాశాల ప్రిన్సిపాల్ బందారు రవికుమార్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి మాలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బందారు రవికుమార్ ప్రత్యేక అతిథి ఎద్దు దాసునాయుడు మాస్టార్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డు తప్పనిసరి : ఏఓ మోహన్‌రావు

ఆముదాలవలస, జూలై 4 ప్రభాతవార్త



మండలంలోని ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు తప్పనిసరి అని మండల వ్యవసా యాధికారి మెట్ట మోహన్‌రావు అన్నారు. గురువారం కలివరంలో రైతు భరోసా కేంద్రంలో రైతులతో అవగాహన సదస్సులో మాట్లాడుతూ భూమిని కౌలు తీసుకున్న రైతుకు గుర్తింపుకార్డు అవసరమని మోహన రావు అన్నారు. గుర్తింపు కార్డు ఉంటే రైతులకు పంటలు, వ్యవసాయరుణాలు, విత్తనాలు, ఎరువులతో పాటు పలు పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని వివరించారు. వాటితో పాటు అన్నదాత సుఖీభవ, పంటలబీమా పథకాలు వర్తిస్తాయని అన్నారు. సర్పంచ్ ప్రతినిధి బండి రాజులు, వీఆర్వో అనుపమ రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజ్ చేసిన పీటీఎస్ బియ్యాన్ని ఈ నెల 8న బహిరంగ వేలం

కోటబొమ్మాళి, జూలై 4 ప్రభాతవార్త

ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సీజ్ చేసి పట్టుకున్న 21,970 కిలోల పీడీఎస్ బియ్యంను బహిరంగ వేలం పాట వేయడం జరుగుతుందని మండలంలో గల అన్ని గ్రామాల ప్రజలు వేలంపాటలో పాల్గొనవచ్చునని తహశీల్దార్ పి.లత్సా పాత్రుడు గురువారం తెలిపారు. గత ఏడాది మే నెల 15వ తేదీన మండలం చీపుర్లపాడు పంచాయతీ దుర్గంపేట గ్రామ ఆవరణలో ఉన్న శ్రీవసంత లక్ష్మీ మోడరన్ రైస్‌మిల్లు గొడౌన్ నందు అక్రమంగా నిల్వ ఉంచిన 21.970 కిలోల పీడీఎస్‌ను శ్రీకాకుళం విజిలెన్స్ అధికారులు, కోటబొమ్మాళి రెవెన్యూ అధికారులు పట్టుకుని సీజ్ చేశారని వాటని జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 8వ తేదీన వేలం వేయడం జరుగుతుందని, ఆసక్తిగల వారు పాల్గొనాలని తహశీల్దార్ తెలిపారు.

## జనసైనికులు ఆధ్వర్యంలో ఘనంగా వంగవీటి జయంతి ఉత్సవాలు

రాజాం, జూలై 4 ప్రభాతవార్త



అణగారిన వర్గాల కోసం అనునిత్యం పోరాటం చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా 77వ జయంతి ఉత్సవాలు కె.వి.ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. మొక్కవోని ధీరుడు, కష్టమంటే నేనున్నా అంటూ లక్షలాది మందికి అండగా నిలబడిన వ్యక్తి వంగవీటి రంగ అని కొనియాడారు. ఈ జయంతి ఉత్సవాల్లో జిల్లా సంయుక్త కార్యదర్శి జగదీష్ అన్నంనాయుడు, సునీల్, వై.సత్యనారాయణ, ఎర్రన్నాయుడు, గోవింద, సత్తిరాజు, తిరుపతి, పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా వరినాట్లు

ఆముదాలవలస, జూలై 4 ప్రభాతవార్త



ఆముదాలవలస మండలంలో వరినాట్లు వేయడం ముమ్మరంగా సాగుతుంది. తొలకరి వర్షాలు పడడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో భాగంగా వరి సాగు చేసే రైతులు ఎదలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. అనుకూల సమయానికి వర్షాలు సమృద్ధిగా కురవడం వలన ఈ ఏడాది వరి విస్తీర్ణం సాగు పెంచేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వరినాట్లు వేయడం పూర్తయ్యింది.

## క్రీడామైదానం ఏర్పాటుకు భూమిపూజ

సంతబొమ్మాళి, జూలై 4 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలోని మురువాడ పంచాయతీ చిన్నమరువాడ గ్రామ సాగర తీరంలో సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు గురువారం క్రీడా మైదానం నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామంలోని యువత సొంతంగా నిధులు సమకూర్చుకుని శ్రీనూకాలమ్మ తల్లి మైదానం పేరుతో ఆటస్థలం ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయక నిర్ణ యమని అన్నారు. తీర ప్రాంత యువతలో ప్రతి ఒక్కరిలో మంచి క్రీడా నైపుణ్యం ఉందన్నారు. నేటి యువత చదువుతో పాటు క్రీడారంగంపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు నూకయ్య మరియు గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత ధ్యేయంగా పని చేయాలి

కోటబొమ్మాళి, జూలై 4 ప్రభాతవార్త



గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టి వాటర్ ట్యాంకుల్లో, బావుల్లో క్లోరినేషన్ చేసి పరిసరాలు పరిశుభ్రత ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని టెక్కలి డిఎల్‌పిఓ బి.వి.రమణ అన్నారు. మండలం కస్తూరిపాడు గ్రామ పంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను గురువారం ఆయన పరిశీలించారు. ముందుగా సచివాలయంను సందర్శించి, సిబ్బంది హాజరు, పంచాయతీల రికార్డుల తనిఖీ చేశారు. గ్రామాల్లో ఆరోగ్య అవగాహన సర్వే చేస్తున్న సచివాలయం సిబ్బంది సర్వేపై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామాల్లో దోమలు ఎక్కువగా ఉండడం వల్ల జంగిల్ క్లియరెన్స్‌తో పాటు దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ ద్వారా స్ప్రే చేస్తున్నామని కార్యదర్శి చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి బొడ్డేపల్లి రామారావు, కార్యదర్శి చైతన్య, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ

సంతబొమ్మాళి, జూలై 4 ప్రభాతవార్త

సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశా లలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉపాధ్యాయులు కానూరు ఆనందరావు వితరణ చేశారు. పాఠశాలలో ఎంత మంది పేద విద్యార్థులు ఉన్నారో అందరికీ పుస్తకాలు ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం లఖినాన వెంకటరమణ ఉపాధ్యాయులు, నరసింహమూర్తి, హరిప్రసాద్, సిమ్మన్న, భవాని, రజిని, పావని, ఎల్.వి.రమణ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే రవికుమార్

ఆముదాలవలస, జూలై 4 ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర ఎమ్మెల్యే కూన రవికుమార్ గురువారం పంచాయతీరాజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగు కోసం తగిన నివేదికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన పనుల పురోగతిపై దృష్టి సారించాలని చెప్పారు. నియోజకవర్గంలో ఉన్న రోడ్ల పరిస్థితి ఏమిటి, రహదారుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి గ్రామంలో రహదారులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అన్నారు. టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. గత టీడీపీ హయాంలో అర్ధాంతరంగా వదిలేసిన రోడ్లను వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. అధికారులు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారులు, నాయకులు సనపల ఢిల్లీశ్వరరావు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి పోరాట స్ఫూర్తి ఉండాలి

ఇచ్ఛాపురం,జూలై 4 ప్రభాతవార్త



మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ ఎం.వి.అప్పారావు, కార్యాలయ సిబ్బంది అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తులసిగాం పంచాయతీ ఇన్నీసుపేటలో కూటమి నాయకులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, తూలుగు భాస్కరరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కేసీపురి సురేఖ, పద్మజ, తనూజ, మీన, తేజేష్, హర్షవర్ధన్‌రెడ్డి, జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

## జీఎంఆర్ ఐటీ వేదికగా ఘనంగా ప్రారంభం కానున్న అంతర్జాతీయ సదస్సు

రాజాం, జూలై 4 ప్రభాతవార్త

రాజాం జీఎంఆర్ ఐటి జూలై 5, 6 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు ఎ1 పవర్డ్ టెక్నాలజీ ఇంట్రగేషన్ ఫర్ సస్టైటి నెబిలిటీ 2024 శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభిస్తున్నట్లు ఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.వి.ఆర్.ఎస్.వి.ప్రసాద్ తెలిపారు. హైబ్రిడ్ విధానంలో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానంలో మానవాళికి ఉపయగపడే విధంగా రెండు రోజుల పాటు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి సత్త గుడ్ ఆమెటి యూనివర్శిటీ చాన్సలర్ డాక్టర్ సెల్వమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.

## జూలై 20 నుంచి అమేజాన్ ప్రైమ్ డే

టెక్కలి, జూలై 4 ప్రభాతవార్త

జూలై 7న ప్రపంచ చాక్లెట్ దినోత్సవం సంబరం చేయడానికి అమెజాన్ డాట్ ఇన్ రుచికరమైన చాక్లెట్స్ రకాలు ప్రీమియం బహుమతి సెట్స్‌తో నిండిన ప్రత్యేకమైన ఆన్‌లైన్ స్టోర్ ఫ్రంట్‌ను రూపొందించింది. చాకోహాలిక్స్ కోసం ప్రేమతో రూపొందించబడిన ఈ ఆన్‌లైన్ స్టోర్‌కు మార్స్ మద్ధతునిస్తోంది మరియు క్యాడ్బరీ సహ మద్ధతును అందిస్తోంది. మీ కోరికలను తీర్చుకోవడానికి మరియు అన్ని రకాల చాక్లెట్స్‌ను అస్వాదించడానికి సరైనది. సుసంపన్నమైన క్రీమి చాక్లెట్స్ నుంచి డార్క్ ఆనందరకరమైన ట్రీట్స్ మరియు గిఫ్ట్ బాక్స్‌ల వరకు అమెజాన్ డాట్ ఇన్ ప్రతి రుచికి మరియు ప్రాధాన్యతకు అనుకూలమైన ఉత్తమైనవి 60 శాతం తగ్గింపుతో మీ కోసం తీసుకు వచ్చింది. కస్టమర్స్ నిస్సృతశ్రేణి ప్రీమియం చాక్లెట్స్‌లో అనంగా చాక్లెట్స్ బార్స్ మరియు చాకొలెట్ నగ్గెట్స్ వంటి కస్టమర్స్ వివిధ రకాల చాక్లెట్స్‌పై గొప్ప డీల్స్ మరియు ఆఫర్స్‌ను కూడా ఆనందించవచ్చు. తమకు ఇష్టమైన ట్రీట్స్‌ను ఇంట్లో నిల్వ చేసుకోవడానికి అవకాశం అందిస్తోందని నిషాంత్ రామన్, డైరెక్టర్ కోర్ కంజ్యూమబుల్స్ అమేజాన్ ఇండియా తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

కంచిలి, జూలై 4 ప్రభాతవార్త



విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు చక్కని బోధన అందించాలని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాదిన రామారావు, సర్పంచ్ బొడ్డు అప్పారావు అన్నారు. గురువారం కంచిలి మండలం బూరగాం, తలతంపర గ్రామాల్లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన కిట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల చదువు కోసం ప్రత్యేక దృష్టితో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాశిరకం బూట్లు, బ్యాగులు అందజేశారు. ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కలిసి నాణ్యమైనవి విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ప్రస్తుత సంవత్సరం విద్యార్థులకు పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు కూడా అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల శాంతారావు, బొడ్డ కిరణ్‌కుమార్, మత్రిపాటి పూర్ణ, మద్దిల భాస్కరరావు, దుబ్బ రామయ్య, పవిత్ర, నీలాంబర్, అభిమన్యు, బత్రి ఢిల్లీరావు, మద్దు వాసు, బత్రి లోకనాథం, బొడ్డు చిన్నారావు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

కంచిలి, జూలై 4 ప్రభాతవార్త



కంచిలి మండలం చిన్నకొజ్జిరియా గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కంచిలి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులు (బైక్ రైడర్స్) బైక్ రైడింగ్ చేసుకుంటూ ఒరిస్సా రాష్ట్రం చత్రపూర్ వెళ్తుండగా చిన్న కొజ్జిరియా గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన దిలీప్‌కుమార్ (40)తో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరినీ అంబులెన్స్‌లో సోంపేట సామాజిక ఆసుపత్రి తరలించగా అక్కడ చికిత్సలు పొందుతూ దిలీప్‌కుమార్ మృతి చెందాడు. మరో వ్యక్తికి వైద్యులు చికిత్సలను చేస్తున్నారు. కంచిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి ఆచరణీయం

జలుమూరు/శ్రీకాకుళం, జూలై 4 ప్రభాతవార్త



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా లావేరు మండలం అదపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించి అల్లూరి సీతారామరాజుకి జోహార్లు అర్పించడం జరిగింది. హెచ్ఎం పొట్నూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ గిరిజనుల హక్కుల కోసం, బ్రిటిష్ వారి దోపిడీకి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన గొప్ప యోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అల్లూరి ఆశయాలను, స్ఫూర్తిని కొనసాగిస్తూ అనేక ప్రజా సంఘాలు దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలను కొనసాగిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ పుట్టా ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు బొడ్డేపల్లి జగన్నాధరావు, నీలంరాజు, కృష్ణారావు, పొన్నాడ లక్ష్మణరావు, గుంటుకు మురళి, ఎన్‌వి రమణ, అగతముడి వాసుదేవరావు, ఎం.వి.కామేశ్వరరావు, ఎస్.దాలయ్య, ఈ.రామస్వామి, ఎస్.రాజేశ్వరి, ఈ.ఉమారాణి, బోధనేతర సిబ్బంది బి.అప్పలనరసింహులు జి.నరేంద్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానం అభినందనీయం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, జూలై 4ప్రభాతవార్త



మండల కేంద్రం జెఆర్‌పురంలో జనసేన నాయకుడు గొర్లె సూర్య చేపట్టిన డొక్కా మాణిక్యం అన్నదాన శిభిరాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ శిభిరం ద్వారా రోజుకు 150 మందికి అన్నదానం చేయడం అభినం అన్నదాతను ఆయన అభినందించారు. అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని ప్రతి ఒక్కరూ సమాజంలో నిరాధారణ, నిరాశ్రయులు ఏ దిక్కులేని అభాగ్యులకు తమకు తోచిన విధంగా సహకారం అందించడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. గతంలో ఈ శిభిరం ద్వారా 200రోజులు అన్నదానం చేయడం జరిగిందని అన్నదాత గొర్లె సూర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ విశ్వకసేన్, తిరుపతిపాలెం సర్పంచ్ ఆకుల రవి, నాయకులు లంక శ్యామలరావు, లంక నారాయణరావు, నడుపూరి శ్రీను, గొర్లె అప్పలనాయుడు, లంక అప్పల నాయుడు తదితరులు పాల్గన్నారు.

### రణస్థలం ప్రాథమికోన్నత పాఠశాల తనిఖీ

రణస్థలం ప్రాథమికోన్నత పాఠశాలను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని, అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు సరళ, నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు,డీజీఎం ఆనందరావు, లంక శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రింజ్ పరిశ్రమలో ప్రమాదం


రణస్థలం, జూలై 4 ప్రభాతవార్త

మండలంలోని పిషిణి పంచాయతీ పరిధిలో గల స్రింజ్ పరిశ్రమలో గురువారం జరిగిన ప్రమాదంలో కొలగాన గోవిందరావు, పొట్నూరు త్రినాధరావు స్వల్పంగా గాయపడ్డారు. మద్యాహ్న సమయంలో తెనయల్ క్లోరైడ్ నిల్వ ఉంచిన డ్రమ్ మూత తెరుచుకోవడంతో ఈ ప్రమాదం సంబవించింది. గాయపడిన వారిని విజయనగరం కంటి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్ స్ప్రింజ్ పరిశ్రమలో సంఘటన జరిగిన స్థలాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పరిశీలించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. అలాగే ఇటువంటి సంఘటను జరుగకుండా ఉండేలా తగిన భద్రత నియమాళను పాటించాలని ఎమ్మెల్యే యజమాన్యానికి సూచించారు. ఈయనతో పాటు నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, లంక శ్యామలరావు, ఇజ్జాడ శ్రీనివాసరావు, నడుపూరి శ్రీను, గొర్లె అప్పలనాయుడు, లంక నారాయణరావు, లంక అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.



5-7pg10.qxd:5-7pg10.qxd 1/1/02 5:50 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో టి 20 వరల్డ్ కప్‌తో ప్రధాని మోడీని కలిసిన టీమిండియా క్రికెటర్లు

# జింబాబ్వేకు టీమిండియా చెక్

## ఇంత వరకూ 8 మ్యాచ్‌ల్లో 6 గెలుపు

### ఈ సిరీస్ కోసం పట్టుదలతో శుభ్‌మన్ యంగ్ టీం




**ఢిల్లీ:** గతంలో సంచలనాలు సృష్టించిన జింబాబ్వేతో ఫైట్‌కు టీమిండియా యంగ్ టీం సిద్ధమైంది. ఇప్పటికే జింబాబ్వే చేరుకున్న శుభ్‌మన్ నాయకత్వంలోని భారత్ జట్టు ఎలైగానా ఈ సిరీస్‌ను గెలవాలనే పట్టుదలతో ఉంది. ఇందుకు అనుగుణంగా హారారే స్టేడియంలో నేషనల్ క్రికెట్ అకాడమీ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ కోచ్ నేతృత్వంలో టీమిండియా ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్స్ మొదలుపెట్టారు. ఈ నెల 6 నుండి జింబాబ్వే-ఇండియా మధ్య టీ 20 సిరీస్ ప్రారంభం కానుంది. జింబాబ్వే లోని హారారే స్పోర్ట్స్ క్లబ్ ఈ రెండు జట్ల మధ్య జరిగే మొత్తం 5 టీ 20 ఐ మ్యాచ్‌లకు వేదిక కానుంది. గతంలో జింబాబ్వే చాలా సంచనల విజయాలు సాధించింది. పెద్ద టీమ్‌లకు సైతం గట్టిపోటీ ఇచ్చిన చరిత్ర ఉంది. భారత్, జింబాబ్వే మధ్య ఇంత వరకూ మొత్తం 8 టీ 20లు జరిగితే అందులో 6 మ్యాచ్‌లలో టీమిండియా జట్టు విజయం సాధించింది. 2 మ్యాచ్‌ల్లో జింబాబ్వే గెలిచింది. ఈ మ్యాచ్‌ల్లో కొన్ని ప్రధాన వాటిని పరిగణలోకి తీసుకుంటే 2010లో సురేశ్ రైనా కెప్టెన్సీలో టీమిండియా జింబాబ్వేలో పర్యటించింది. మొదటి టీ 20 సరీస్‌లో రెండు మ్యాచ్‌లు గెలిచి క్లీన్ స్విప్ చేసింది. ఈ టీమ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఉన్నారు. మొదటి టీ 20లో యూసఫ్ పఠాన్ 37 పరుగులు, రెండో మ్యాచ్‌లో సురేశ్ రైనా 72 పరుగులతో రాణించారు. ఈ మ్యాచ్‌లో జింబాబ్వేపై భారత్ ఈజీగానే గెలుపొందింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను కెప్టెన్ అందుకున్నాడు. అలాగే 2015లో అజింక్య రహానే కెప్టెన్సీలో భారత్ జట్టు జింబాబ్వే పర్యటన చేసింది. 1-1తో జింబాబ్వే సిరీస్‌ను సమప్ చేసింది. తొలి మ్యాచ్‌లో భారత్ 179 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే ముందుంచగా, ఆ జట్టు 124 పరుగులకే ఆలౌట్ అయింది. అక్షర పటేల్ 3/17తో అదరగొట్టాడు. రెండో మ్యాచ్‌లో జింబాబ్వే నిర్దేశించిన 146 పరుగుల టార్గెట్‌ను టీమిండియా ఛేదించ లేక పరాజయం చెందింది. అప్పటి ఆ జట్టులో కీలక సభ్యుడునిగా ఉన్న సికిందర్ రాజా ఈ 2024 టీ 20 సిరీస్‌లో జింబాబ్వే కెప్టెన్‌గా బరిలోకి దిగుతున్నాడు. 2016లో ఎంఎస్ ధోనీ నాయకత్వంలో భారత్ జింబాబ్వే పర్యటించింది. మూడు టీ 20ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుచుకుంది. మొదటి మ్యాచ్‌లో జింబాబ్వే నిర్దేశించిన 170 పరుగులకు భారత్ 2 పరుగుల దూరంలో నిలిచిపోయింది. రెండో టీ 20లో బరిందర్ శ్రాన్ 4/10 చెలరేగడంతో జింబాబ్వ 9 వికెట్ల నష్టానికి 99 పరుగులకే పరిమితమైంది. ఒక్క వికెట్ కోల్పోకుండా భారత్ 13.1 ఓవర్లలో టార్గెట్ అందుకుంది. మూడో టీ 20లో జింబాబ్వే గట్టి పోటీ ఇచ్చింది. భారత్ నిర్దేశించిన 139 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. చివరికి 135 పరుగులకు పరిమితం కావడంతో భారత్ గెలిచింది. ఇక టీ 20 వరల్డ్ కప్-2022లో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వేపై టీమిండియా 71 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మెల్‌బోర్న్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ మొదట 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ 25 బంతుల్లో 61 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జింబాబ్వే 115 పరుగులకే ఆలౌట్ అయింది. అశ్విన్ 3/22తో అద్భుతాలు నమోదు చేశాడు. ఈ నేపధ్యంలో శుభమన్ గిల్ కెప్టెన్సీలో జింబాబ్వేను ఓడించి టీ 20 సిరీస్‌ను కైవలం చేసుకోవలనే దిశగా భారత్ యంగ్ టీం పట్టుదలతో ఉంది.



## లంక ప్రీమియర్ లీగ్‌లో.. కొలంబోపై 7 పరుగుల తేడాతో మార్వెల్ విజయం

**ఢిల్లీ:** లంక ప్రీమియర్ లీగ్-2024లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో స్ట్రయికర్స్ పై మార్వెల్స్ 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. లంకలో జరిగిన మ్యాచ్ లో గాలే మార్వెల్స్, కొలొంబో స్ట్రయికర్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మార్వెల్స్ నిర్ణీత ఓవర్లలో 179 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేదనలో స్ట్రయికర్స్ చివరి వరకూ పోరాడి 9 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసి ఓటమి పాలయింది. నిరోషన్ డిక్వెల్లా 18 బంతుల్లో 50 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్సర్లు, ఇసురు ఉడాన 34 బంతుల్లో 52 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు చేసి మెరుపు అర్థ శతకాలతో రాణించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన మార్కెవల్స్ ఓ మోస్తరు స్కోర్ చేసింది. స్ట్రయికర్స్ బౌలర్లలో షాదాబ్ ఖాన్ (4-0-21-4), బిసుర ఫెర్నాండో (4-0-22'3)తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. 180 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన స్ట్రయికర్స్ ఉడాన (2/34), తిక్షణ (2/20), అరచ్చిగే (2/21) చెలరేగడంతో లక్ష్యానికి 8 పరుగుల దూరంలో 172 పరుగులతోనే నిలిచిపోయింది.

## న్యూజిలాండ్‌పై ఇంగ్లండ్ సూపర్ విక్టరీ

**ఢిల్లీ:** న్యూజిలాండ్ మహిళా క్రికెట్ జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో ఇంగ్లండ్ టీమ్ సూపర్ విక్టరీ కొట్టింది. స్వదేశంలో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ మహిళా జట్టు 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. రాత్రి జరిగిన నామ మాత్రపు చివరివన్డేలో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా 42ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 8 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింద. అమేలియా కెర్ 57 పరుగులతో అర్థ శతకం బాదగా, కెప్టెన్ సోఫీ డివైన్ 43 పరుగులతో రాణించింది. లారెన్ బెల్ 5 వికెట్లతో చెలరేగి న్యూజిలాండ్‌ను దెబ్బకొట్టింది. కేట్ క్రాస్ రెండు వికెట్లు పడగొట్టింది. అనంతరం 212 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్ నాట్ సీవర్ బ్రంట్ 76 పరుగులు, అమీ జోన్స్ 50 పరుగులతో అర్థ శతకాలు చేసి విజృంభించడంతో 38.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఊదేసింది. ఆఖర్లో అలైన్ క్యాప్సీ 35 పరుగులతో నాటౌట్‌తో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది.

## సింగిల్స్, డబుల్స్‌లో సుమిత్‌కు నిరాశే

**ఢిల్లీ:** వింబుల్డన్‌లో సింగిల్స్, డబుల్స్‌లోనూ భారత్ ఆటగాడు సుమిత్ నాగల్ నిరాశపరిచాడు. లండన్ వేదికగా జరుగుతున్న పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత్ ప్లేయర్ సుమిత్ డబుల్స్‌లోనూ అదే కొనసాగించాడు. డబుల్స్ తొలి రౌండ్‌లో నాగల్-లజోవిచ్ ద్వయం 2-6, 2-4తో మార్టిన్-మునర్ జోడీ చేతిలో పరాభవం పాలైంది.

పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో రోహన్ బోపన్న, మాథ్యూ ఎడ్డెన్ జోడీ 7-5, 6-4తో హాస్, అరెండ్స్ ద్వయంపై గెలిచి ముందంజ వేసింది. ఇక ఇటీవలే ముగిసిన ఓపెన్‌లో సత్తా చాటి టైటిల్ నెగ్గిన నయా స్పెయిన్ బుల్ కార్లోస్ అల్కరజ్ గ్రాస్ కోర్టులోనూ జోరు కొనసాగిస్తున్నాడు. వింబుల్డన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కార్లోస్ పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో 7-6 (7/5), 6-2, 6-2తో ఆస్ట్రేలియాకు చెందిన అలెగ్జాండర్‌ను వరుస సెట్లలో ఓడించి మూడో రౌండ్‌కు దూసుకెళ్లాడు. తొలి రౌండ్లో కాస్త ప్రతిఘటించిన వుకిక్ ఆ తర్వాత స్పెయిన్ కుర్రాడి జోరు ముందు నిలబడ లేకపోయాడు. డేనిల్ మెద్వెదెవ్ 6-7 (3/7), 7-6 (7/4), 6-4, 7-5తో ఫ్రాన్స్‌కు చెందిన ముల్లర్‌ను చిత్తు చేశాడు.




## ఇండో పాక్ మధ్య హై ఓల్టేజ్ టోర్నీ

### ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి పిసిబి ప్లాన్

### లాహోర్, కరాచీ, రావల్పిండిలో 15 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈ రెండు జట్ల మధ్య 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇండో పాక్ మ్యాచ్‌కు జరిగే ఈ మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ, రావల్పిండిలో జరుగుతాయి. ఈ మేరకు ఈ ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ప్రణాళికను రూపొందించింది. ఇందులో లాహోల్‌లో 7 మ్యాచ్‌లు, కరాచీలో 3 మ్యాచ్‌లు, రావల్పండిలో 5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఆ ప్రణాళికలో ప్రతిపాదించింది. ఈ ఇండో పాక్ మ్యాచ్‌లకు పాకిస్థాన్‌లోని లాహోర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఓపెనింగ్‌తో పాటు, రెండు సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లు కరాచీ, రావాల్పిండిలో జరుగుతాయి. ఫైనల్ మాత్రం లాహోర్‌లో నిర్వహించనుంది. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రవమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ మాదిరిగానే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై ప్రస్తుతం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే ఛాంపియన్‌షిప్ ట్రోఫీ నిర్వహణపై పిసిబి రూపొందించిన ప్రణాళికపై బిసిసిఐ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. పాక్ గడ్డపై టీమిండియా అడుగు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా లేదా అనేదానిపై బిసిసిఐ నిర్ణయం ఉంటుందని బోర్డు వర్గాలు చెబుతున్నాయి.

# 8 నెలల గరిష్టానికి నిరుద్యోగ రేటు..

# వాణిజ్యం

## ధరల పెంపుపై కేంద్రం జోక్యం చేసుకోదు: అధికారి

**ముంబై, జులై 4:** ఇటీవల ప్రముఖ టెలికం కంపెనీలు ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా తమ రీఛార్జ్ ధరలను పెంచిన విషయం విదితమే. పెరిగిన ఈ ధరలు జులై 3 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ధరల పెంపుపై వినియోగదారుల నుంచి వ్యతిరేకత వస్తుంది. ఇప్పటికే కూరగాయలు, ఇతర నిత్యావసరాల ధరలు అధికంగా ఉన్నాయి. ఇప్పుడు రీఛార్జ్ ధరలు కూడా పెంచడం వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ క్రమంలో కేంద్రం రీఛార్జ్ ధరల పెరుగుదల విషయంలో జోక్యం చేసుకోవాలని ప్రజలు పేర్కొంటున్న తరుణంలో, మొబైల్ రీఛార్జ్ ధరలను పెంచకుండా జోక్యం చేసుకోకూడదని కేంద్ర ప్రభుత్వం, టెలికం రెగ్యులేటర్ నిర్ణయించుకున్నాయని ఒక అధికారి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా టెలికం టారిఫ్‌లతో పోలిస్తే భారతదేశంలోనే తక్కువగా ఉన్నాయని అన్నారు. అయితే కంపెనీలు ధరలను పెంచడం మాత్రమే కాకుండా దానికి అనుగుణంగా అవి వినియోగదారులకు మెరుగైన నాణ్యత సేవలను అందించాలని, టెలికం రంగంలో




తగినంత పోటీ ఉందని అధికారి తెలిపారు. ఈ వారం మూడు ప్రైవేట్ టెలికం కంపెనీలు మొబైల్ టారిఫ్‌లను 11-25 శాతం పెంచడంతో మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్‌లను ప్రభావితం చేస్తుంది. నెలవారీ, త్రైమాసిక, వార్షిక ప్లాన్‌ల ధరలను పెంచడంతో గృహ ఖర్చులు చాలా వరకు ప్రభావితం అవుతాయి. ధరల పెరుగుదలతో పట్టణ ప్రాంతాల్లో గృహ ఖర్చులు 2024 ఆర్థిక సంవత్సరంలో 2.7శాతం నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 2.8 శాతం పెరుగుతుంది. అదే గ్రామీణ కుటుంబాలకు గృహ ఖర్చు 4.5 శాతం నుంచి 4.7శాతానికి పెరుగుతుంది.




**ముంబై, జులై 4:** ఉపాధి అవకాశాలు లభించక పోవడంతో భారత్‌లో నిరుద్యోగ రేటు పెరిగింది. మేలో 7 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్‌లో 9.2శాతానికి చేరింది. ఇది 8 నెలల గరిష్టం అని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ(సిఎంఐఇ)' విడుదల చేసిన వినియోగదారుల పిరమిడ్ల గృహసర్వేలో వెల్లడైంది. గతేడాది జూన్‌లో నమోదైన 8.5శాతంతో పోలిస్తే అధికంగా ఉందని వెల్లడించింది. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారి సంఖ్య ఆధారంగా సిఎంఐఇ ఈ రేటును అందిస్తుంటుంది. సిఎంఐఇ విడుదల చేసిన నివేదిక ప్రకారం, నిరుద్యోగుల్లో పురుషుల కంటే స్త్రీలే ఎక్కువగా ఉన్నారని పేర్కొంది. గతేడాది జూన్‌లో నిరుద్యోగంతో సతమతమవుతున్న మహిళలు 15.1శాతంగా ఉంటే ఈ యేడాది జూన్ నాటికి 18.5 శాతానికి పెరిగిందని తెలిపింది. అదే సమయంలో పురుషులు 7.7శాతం నుంచి 7.8శాతానికి చేరారని వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగరేటు అధికంగా ఉన్నట్లు గణాంకాలు తెలిపాయి. 2024 మేలో 6.3 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్ నాటికి 9.3శాతానికి పెరిగింది. గ్రామీణప్రాంతాల్లో నిరుద్యోగంలో కూరుకుపోయిన పురుషుల సంఖ్య మేలో 5.4శాతంగా ఉండగా, జూన్ నాటికి 8.2శాతానికి చేరింది. అదే కాలంలో మహిళల సంఖ్య 12.0శాతం నుంచి 17.1 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో ఈ నిరుద్యోగం కాస్త తక్కువగానే నమోదైంది. మేలో8.6శాతంగా ఉన్న రేటు జూన్‌లో 8.9 శాతానికి పెరిగింది. కార్మిక భాగస్వామ్య రేటు స్వల్పంగా మెరుగుపడింది. 2024 మేలో 40.8 శాతం ఉండగా, జూన్ నాటికి 41.4 శాతానికి పెరిగింది. గతేడాది జూన్‌లో 39.9 శాతంగా ఉంది.

## ఎమ్‌క్యూర్ ఫార్మా ఐపిఒకు విశేష స్పందన




**ముంబై, జులై 4:** ఎమ్‌క్యూర్ ఫార్మాస్యూటికల్స్ పబ్లిక్ ఇష్యూకు భారీ స్పందన వస్తుంది. రెండవ రోజు బిడ్డింగ్‌కు నాన్-ఇన్‌స్టిట్యూషనల్, రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన వస్తోంది. రూ.1,952.03 కోట్ల పబ్లిక్ ఆఫర్ 2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఆఫర్‌లో ఉన్న 1.37 కోట్ల షేర్లకు వ్యతిరేకంగా 2.7 కోట్ల షేర్లకు బిడ్‌లు వచ్చాయి. ఫార్మా కంపెనీ ఐపిఒలో ప్రమోటర్లు సతీష్ రామన్‌లాల్ మెహతా, సునీల్ రజనీకాంత్ మెహతా, నమితాతో సహా ప్రస్తుత వాటాదారులు రూ.1,152.03 కోట్ల విలువైన 1.14 కోట్ల షేర్ల విలువ రూ.800 కోట్ల విలువైన షేర్ల తాజా జారీ, ఆఫర్-ఫర్-సేల్ ఉన్నాయి. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమ కేటాయించిన కోటాలో 4.47 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్లు రిజర్వ్ చేసిన భాగాన్ని 2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఎంక్యూర్ ఫార్మా స్యూటికల్స్ ఉద్యోగులు తమ కేటాయించిన కోటా కంటే 3.2 రెట్లు బిడ్లు వేసి, గణనీయమైన ఆసక్తిని కనబరిచారు. అయితే అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల కోసం రిజర్వ్ చేయబడిన భాగం 0.08 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది.

## టీమ్ ఇండియా కోసం ఎయిరిండియా !

**న్యూఢిల్లీ, జులై 4:** టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమ్‌ఇండియా గురువారం ఉదయం భారత్‌కు చేరుకుంది. భీకర హరికేన్ కారణంగా వారు బార్బడోస్‌లో చిక్కుకున్న విషయంవిదితమే. దీంతో ఎయిరిండియాకు చెందిన ప్రత్యేక విమానాన్ని పంపి బిసిసిఐ వారిని స్వదేశానికి తీసుకొచ్చింది. ఇప్పుడు ఈ విమానానికి సంబంధించిన అంశం కాస్త వివాదంగా మారింది. అది ముందుగా ప్రయాణికుల కోసం కేటాయించిందని, దాన్ని రద్దు చేసి బార్బడోస్‌కు పంపారని బుధవారం వార్తలు వచ్చాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిసింది. దీన్ని విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఎ పరిగణనలోకి తీసుకుంది. దీనిపై నివేదిక ఇవ్వాలని ఎయిరిండియాను ఆదేశించింది. అమెరికాలోని 'నెవార్క్‌నుంచి ఢిల్లీ రావాల్సిన విమానాన్ని టీమ్ ఇండియా కోసం పంపారా?' అని ఆరాతీసింది. దీనిపై ఎయిరిండియాకు చెందిన ఓ అధికారి స్పందించారు. బార్బడోస్‌కు విమానం పంపడం వల్ల ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి ముందస్తుగానే వారికి తెలియ చేసినట్లువివరించారు. అయినప్పటికీ,కొంతమంది నెవార్క్‌కు రాగా, వారిని న్యూయార్క్‌కు బస్సులో తీసుకెళ్లినట్లు చెప్పారు. అక్కడి నుంచి మరో విమానంలో ఢిల్లీకి చేరేలా ఏర్పాట్లు చేశామని వివరించారు.



## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఆరంభంలోనే రికార్డు లాభాలతో ప్రారంభమైన సూచీలు గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో గురువారం స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. అయినప్పటికీ జీవనకాల గరిష్టాల వద్ద వరుసగా నాలుగో రోజూ సూచీలు లాభాల్లో ముగియడం విశేషం. ఇంట్రాడేలో 80,392.64 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టాలను నమోదు చేసింది. చివరికి సెన్సెక్స్ 62.87 పాయింట్ల లాభంతో 80,049.67 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 15.65 పాయింట్లు పెరిగి 24,302.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటామోటార్స్, సన్‌ఫార్మా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 86.79 డాలర్లు, బంగారం ఔన్సు 2,365 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

## యుఎఇలోనూ యుపిఐ చెల్లింపులు!

**న్యూఢిల్లీ, జులై 4:** దేశంలో డిజిటల్ చెల్లింపులకు కీలకంగా ఉన్న యుపిఐ సేవలను యుఎఇకి విస్తరిస్తున్నట్లు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) తెలిపింది. యుఎఇలో నివసిస్తున్న భారతీయులు, ప్రయాణికులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడుతాయని ఎన్‌పిసిఐ పేర్కొంది. ఈ సందర్భంగా ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ సిఇఒ రితేష్ శుక్లా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాలోని డిజిటల్ కామర్స్‌లో సేవలందిస్తున్న 'నెట్‌వర్క్ ఇంటర్నేషనల్'తో భాగస్వామ్యం కలిగి ఉంది. కాబట్టి యూఏఈలో యూపీఐ సేవలందించే ప్రక్రియ సులువైంది. యూఏఈలోని భారతీయులు, ప్రయాణికులు, టూరిస్టులు పాయింట్-ఆఫ్-సేల్ (పిఒఎస్) టెర్మినల్స్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. 2024లో గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ దేశాలకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య 98 లక్షలుగా ఉంటుందని అంచనా. అందులో యూఏఈ ద్వారానే 52.9 లక్షల మంది రాకపోకలు జరిపే అవకాశం ఉంది. కాబట్టి వినియోగదారులకు ఈ సేవలు ప్రారంభించాం' అని తెలిపారు. ఎన్‌పిసిఐ ఇప్పటికే నేపాల్, శ్రీలంక, మారిషస్, సింగపూర్, ఫ్రాన్స్, భూటాన్‌లలో ఈ యుపిఐ సేవలను ఆమోదించింది.




## మలబార్ గోల్డ్ నుంచి ఫ్లిప్‌కార్ట్‌కు చిక్కులు

**ముంబై, జులై 4:** ప్రముఖ దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ చిక్కుల్లో పడింది. ఓ పక్కన సర్వీసు గురించి కస్టమర్లు ఫిర్యాదులు చేస్తున్న తరుణంలో కేసులు కూడా ఎదుర్కొంటోంది. ఇప్పటికే విచారణ జరుగుతున్న కేసులో కీలక తీర్పు వెలువడింది. అందరికీ సురపరితమైన మలబార్ గోల్డ్ ఫ్లిప్‌కార్ట్‌కు గట్టి షాక్ ఇచ్చింది. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్‌పై మలబార్ గోల్డ్ దివాలా చర్యలను ప్రారంభించింది. ఇందులో భాగంగా బెంగళూరులోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఈ యేడాది ఏప్రిల్‌లో నమోదైన కేసుకు సంబంధించి మే నెలలో మొదటి విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌సిఎల్‌టి బెంగళూరు బెంచ్ ప్రతివాదికి ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్‌కు నోటీసు జారీ చేసింది. 'నోటీసును సిద్ధం చేయమని రిజిస్ట్రీని ఆదేశించాం. సదరు నోటీసును ప్రతివాది కంపెనీకి, ఎండికి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించమని సూచించాం. పిటిషన్‌తో పాటు ఇతర అనుబంధాల కాపీలను కలెక్ట్ చేసుకుని వారికి అందించేందుకు పిటిషనర్‌కు న్యాయవాదిని అనుమతించాం. అదే కాపీలను ఇ-మెయిల్ ద్వారా కూడా అందచేయమని తెలిపాం. వారంలోగా ఇందుకు సంబంధించిన ట్రాకింగ్ రిపోర్టులతో పాటు సర్వీస్ అఫిడవిట్‌ను రిజిస్ట్రీ వద్ద దాఖలు చేయాలని ఆదేశించాం' అని బెంచ్ తెలిపింది. ఈ విషయంలో అభ్యంతరాలు దాఖలు చేయడానికి ప్రతివాదికి 2 వారాల సమయం ఇస్తున్నట్లు బెంచ్ పేర్కొంది. కాపీని సక్రమంగా అందించిన తర్వాత ఏవైనా సమస్యలు ఉంటే రీజాయిండర్ దాఖలు చేయడానికి ఒక వారం గడువు మంజూరు చేసినట్లు చెప్పింది. కాగా మలబార్ గోల్డ్ కేసుపై అభ్యంతరాలను సమర్పించడానికి మరికొంత సమయం కావాలని ఫ్లిప్‌కార్ట్‌తరపు న్యాయవాదికోరారు. దీంతో తదుపరి విచారణ ఆగస్టు 19కి వాయిదా పడింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.